



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



నేడు కడప గడపకు లోకేశ్

5

# నవ్యాలోచనలే నా సక్సెస్



## సుదీర్ఘ రాజకీయ పయనమంతా ప్రజల కోసమే

- సంస్కరణలకు భయపడితే సంక్షేమాన్ని అందించలేం
- గతాన్ని విస్మరించొద్దు... భవిష్యత్తుపై నిర్లక్ష్యం వద్దు
- అనుక్షణం కొత్త ప్రణాళికలు వేసుకుంటూనే ఉంటా..
- అప్పుడు.. ఇప్పుడు.. ఎప్పుడూ.. లా అండ్ ఆర్డరే ప్రయారిటీ
- జాతీయస్థాయిలో పాలసీల్లో ఆలోచనలు పంచుకోవడం గర్వకారణం
- అభిమానులతో చిట్‌చాట్‌లో సీఎం చంద్రబాబు మనసు మాటలు
- 30 ఏళ్ల అనుభవాలను పంచుకున్న చంద్రబాబు నాయుడు
- తొలిసారి సీఎం బాధ్యతలు చేపట్టి 30 ఏళ్లు పూర్తి
- చంద్రబాబుకు మంత్రులు, నేతలు, అధికారుల అభినందనలు

నవ్యాలోచనలే నా ఎదుగుదలకు నాంది. ఇదే సక్సెస్ ఫార్ములా కూడా. గతాన్నెప్పుడూ విస్మరించొద్దు. ఆ స్ఫూర్తితోనే భవిష్యత్‌కు ప్రణాళికలు రచించాలి. గతంలో సక్సెస్ అయిన పాలసీలను స్టడీ చేయాలి. నేటి అవసరాలకు అనుగుణంగా సంధానించాలి. అధికారులైనా, ప్రజాప్రతినిధులైనా తపనతో పని చేస్తేనే ఫలితాలు అందుతాయి. కొత్తగా ఆలోచిస్తేనే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయి. నా రాజకీయ జీవితంలో అదొక విధానంగా పెట్టుకున్నా. ఇదే నా విజయ రహస్యం. తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పుడు అనేక సవాళ్లు వచ్చాయి. వాటిని ఎదుర్కొని ధృఢ సంకల్పంతో పాలన సాగించాను. అటు తెలంగాణ, ఇటు ఆంధ్ర ప్రాంతంలో అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిచ్చాను. విద్యారంగంలో సంస్కరణలకు చోటిచ్చాను. రంగారెడ్డి జిల్లాలో 10 హైస్కూళ్లు కూడా ఉండేవి కావు. అలాంటిచోట 240 ఇంజనీరింగ్ కాలేజీలు తెచ్చాం. నాడు రంగారెడ్డి అత్యంత వెనుకబడిన జిల్లాగా ఉండేది. అలాంటి జిల్లా అనంతర కాలంలో ధనిక ప్రాంతమైంది. నాడు హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో భూములు ఇస్తామంటే కంపెనీలు ముందుకు వచ్చేవి కావు. తరువాత వారిని ఒప్పించి మౌలిక సదుపాయాలు కల్పించి సంస్థలను నెలకొల్పాం. హైటెక్స్, నాక్‌వంటి సంస్థలు తెచ్చాం. నాడు తెచ్చిన హైటెక్స్ దేశంలోనే పెద్ద కన్వెన్షన్ సెంటర్‌గా నిలిచింది”

2

"30యేళ్ల తరువాత, నా ప్రజలకు సేవ చేయడానికి నేను 30 రెట్లు దృఢ సంకల్పంతో ఉన్నాను. గవర్నర్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు ఈరోజు ఈ మైలురాయికి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ మైలురాయిని నా రాష్ట్ర ప్రజలకు అంకితం చేస్తున్నాను. వారు ఈ ప్రయాణంలో నాతోపాటు నడిచారు. స్వర్ణ ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కలిసి పనిచేస్తున్నప్పుడు.. వారి బలం, పట్టుదల నాకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి."

## అసెంబ్లీకి రండి.. చర్చిద్దాం!



3

- ఏ అంశంపైనానే చర్చకు మేం సిద్ధం
- వైసీపీకి సీఎం చంద్రబాబు సవాల్
- పింఛను పరిచయం చేసింది ఎన్టీఆరే
- 30 ఏళ్లక్రితమే ఉమ్మడి రాష్ట్రానికి సీఎంని..
- పాలనలో ఏనాడూ విశ్రమించ లేదు
- కూటమి గెలిచాకే ప్రజలకు స్వేచ్ఛ దొరికింది..
- తప్పును నిలదీసే ధైర్యం ప్రజల్లో రావాలి
- రాజంపేటలో సీఎం చంద్రబాబు
- పింఛన్లు పంపిణీ చేసిన ముఖ్యమంత్రి
- దోబీ ఘాట్ సందర్శన..
- రజకులతో ముచ్చటించిన చంద్రబాబు

2

## ఇంట్లో నాన్న.. పనిలో బాస్

### అలా పిలుచుకునే అదృష్టవంతుడిని: లోకేశ్



షాంఘై సహకార సదస్సులో భారత్ గెలిచింది. ప్రధాని నరేంద్ర మోదీ వ్యూహాత్మక దౌత్య వైఖరితో.. భారత్ తన పంతం నెగ్గించుకుంది. పహల్గాం ఉగ్రదాడిని ఖండించే విషయంలో భారత్ ఎస్సీవోలో విజయం సాధించింది. శాంతి, ఉగ్రవాదం ఒకే మార్గంలో ఉండటం అసాధ్యమని నిలకడగా తన వాదనను భారత్ లేవనెత్తింది. ఎంత ప్రఖ్యాత వేదిక అయినా.. సూత్రాలు, విలువల విషయంలో రాజీ లేదని పేర్కొంది. ఉగ్రవాదం అంశంలో భారత్ రాజీలేని వైఖరి ఎట్టకేలకు ఎస్సీవోను ఏకతాటిపైకి తెచ్చి పహల్గాం ఉగ్రదాడిని ఖండించేలా తీర్మానం చేయించింది. పాక్ సమక్షంలోనే ఇది జరగడం భారత్‌కు పెద్ద దౌత్య విజయమైంది.

(ఎస్సీవో కథనాలు అంతర్జాతీయం పేజీలో)

5

భవిష్యత్తును ఊహించి దూరదృష్టితో అభివృద్ధిని చేపట్టిన దార్శనికుడు సీఎం చంద్రబాబు. పాలనాదక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయి.

*-డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్*

## దార్శనికుడు.. స్ఫూరద్రూపి

5

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పదిహేనేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నవారు చంద్రన్న తప్ప మరెవ్వరూ లేరు. ఇన్నేళ్ల ప్రజాదరణ.. పార్టీ ఆమోదం పొందటానికి ఆయనలోవున్న ప్రత్యేకతలు ఏమిటి?

## ఇనేళ్ల ప్రజాదరణ... చంద్రబాబు ప్రత్యేకతలు ఏమిటి?

చైతన్యరథం

# నవ్యాలోచనలతే నా సక్సెస్!

- సుదీర్ఘ రాజకీయ పయనంలో ప్రజల కోసమే పనిచేశా
- సంస్కరణలకు భయపడితే సంక్షేమాన్ని అందించలేం
- గతాన్ని విస్మరించొద్దు... భవిష్యత్తుపై నిర్లక్ష్యం వద్దు
- అనుక్షణం కొత్త ప్రణాళికలు వేసుకుంటూనే ఉంటా..
- అప్పుడు.. ఇప్పుడు.. ఎప్పుడూ.. లా అండ్ ఆర్డరే ప్రయారిటీ
- జాతీయస్థాయిలో పాలసీల్లో ఆలోచనలు పంచుకోవడం గర్వకారణం
- అభిమానులతో చిట్‌చాట్‌లో సీఎం చంద్రబాబు మనసు మాటలు
- 30 ఏళ్ల అనుభవాలను పంచుకున్న చంద్రబాబు నాయుడు
- తొలిసారి సీఎం బాధ్యతలు చేపట్టి 30 ఏళ్లు పూర్తి
- చంద్రబాబుకు మంత్రులు, నేతలు, అధికారుల అభినందనలు



అమరావతి(చైతన్యరథం): ప్రతినిత్యం కొత్తగా ఆలోచనలు చేయాలనేది తన విధానం... ఇదే తన సక్సెస్ ఫార్ములా అని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. సోమవారం రాజంపేట పర్యటన ముగించుకుని క్యాంప్ కార్యాలయానికి చేరుకున్న సీఎం చంద్రబాబును మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు కలిశారు. సీఎంగా తొలిసారి బాధ్యతలు చేపట్టి 30 ఏళ్లు పూర్తి కావడంతో చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారితో కాసేపు భేటీ అయ్యారు. 30 ఏళ్ల కాలంలో నాలుగు సార్లు సీఎంగా తాను తీసుకున్న నిర్ణయాలు... పాలనా అంశాలు, అమ లు చేసిన పథకాలు, చేపట్టిన కార్యక్రమాలపై తన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతాన్ని ఎప్పుడూ గుర్తుపెట్టుకోవాలి.. ఆ స్ఫూర్తితో భవిష్యత్‌కు ప్రణాళికలు రచించా లి. గతంలో సక్సెస్ అయిన పాలసీలను స్టడీ చేయాలి.. నేటి అవసరాలకు అనుగుణంగా మార్చుకోవాలి. అధికారులైనా, ప్రజా ప్రతినిధులు అయినా ఒక తపనతో పని చేస్తేనే ఫలితాలు వస్తా యి. కొత్తగా ఆలోచిస్తేనే ఉత్తమ ఫలితాలు వస్తాయి. నా రాజకీయ జీవితంలో అదొక విధానంగా పెట్టుకున్నా. ఇదే నా విజయ రహస్యం. తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పుడు అనేక సవాళ్లు వచ్చాయి. వాటిని ఎదుర్కొని దృఢ నిర్ణయాలతో పాలన సాగించాం. అటు తెలంగాణ, ఇటు ఆంధ్ర ప్రాంతంలో అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇచ్చాం. విద్యా రంగంలో అనేక మార్పులు తెచ్చాం. రంగారెడ్డి జిల్లాలో 10 హైస్కూళ్లు కూడా ఉండేవి కాదు. అలాంటి చోట 240 ఇంజ నీరింగ్ కాలేజీలు తెచ్చాం. నాడు రంగారెడ్డి అత్యంత వెనుకబడిన జిల్లాగా ఉండేది. అలాంటి జిల్లా అనంతర కాలంలో రిచ్చెస్ట్ ప్రాం తంగా మారింది. నాడు హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో భూము లు ఇస్తామంటే కంపెనీలు ముందుకు వచ్చేవి కావు. తరువాత వారిని ఒప్పించి మౌలిక సదుపాయాలు కల్పించి సంస్థలను ఏర్పా టు చేశాం. హైటెక్స్, నాక్ వంటి సంస్థలు తెచ్చాం.. నాడు తెచ్చిన హైటెక్స్ దేశంలోనే పెద్ద కన్వెన్షన్ సెంటర్‌గా నిలిచిందని చెప్పారు.

## మంచి చేయడానికి ఆలోచన ఎందుకు?

కొన్ని నిర్ణయాలను ఉద్యోగ, కార్మిక సంఘాలు వ్యతిరేకించేవి. ప్రజలకు మంచి జరుగుతుందనుకుంటే భయపడేవాడిని కాదు. విమర్శలకు భయపడి సంస్కరణలకు దూరంగా ఉండకూడదు. భయపడితే అక్కడే ఆగిపోతాం.. ప్రజలకూ మంచి చేయలేం. సంస్కరణలు అనుకుంటే అమలు చేసేసేవాళ్లం. ప్రజల మంచి కోసం నిర్ణయాలు తీసుకోవాలనుకుంటే.. దేనికీ ఆలోచించే వాళ్లం కాదు. మొదట్లో విమర్శించిన వాళ్లే.. ఆ తర్వాత కాలంలో ఆ నిర్ణయాలు.. ఆ సంస్కరణల్లో విషయముందని మెచ్చుకున్నారు. శాంతిభద్రతల విషయంలో అత్యంత కఠినంగా ఉండేవాడిని. నాడు సీమలో, హైదరాబాద్ సిటీలో మార్పు తెచ్చాం. తెలంగాణ ప్రాంతంలో నక్సలిజం సమస్య తీవ్రంగా ఉండేది. నాయకులు ఊళ్లలో ఉండలేక హైదరాబాద్ వచ్చేసేవాళ్లు. ఎప్పుడో గాని భద్రతతో గాని గ్రామాలకు వెళ్లే వాళ్లు కాదు. అధికారుల్లో నైతిక స్థైర్యం పెంచడానికి స్వయంగా నకల్స్ ప్రాంతానికి వెళ్లే వాడిని. దీంతో అధికారులు సాకులు చెప్పడం తగ్గించి ధైర్యంగా పని చేశారు. రాయలసీమలో విపరీతమైన ఫ్యాక్షన్ ఉండేది. ఇళ్లలో మహిళలు, పిల్లలపైనా ఆ ఫ్యాక్షన్ ప్రభావం ఉండేది. హత్యకు హత్య అనే విధంగా నాడు కొందరు ఉండేవాళ్లు. దాన్ని కంట్రోల్ లో పెట్టాం. ఫ్యాక్షన్ అంతం చేశాం. హైదరాబాద్ నగరంలో మత కలహాలు కొనసాగితే పెట్టుబడులు రావని ఆలోచించాం. అందుకే మత ఘర్షణలపై ఆ వర్గం ఈ వర్గం అని లేకుండా చాలా కఠినం గా ఉన్నాం. సమర్థులైన అధికారులను చార్మినార్ సహా సున్నిత మైన ప్రాంతాల్లో విధుల్లో వేసేవాడిని.. ఫుల్ పవర్స్ ఇచ్చేవాడిని. దీంతో జంట నగరాల్లో మత కలహాలు తగ్గిపోయాయి. ఆ తర్వాత పెట్టుబడులు వచ్చాయి. ఇప్పుడు కూడా రాష్ట్రంలో శాంతి భద్రతల కే అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు.

## ఓట్ల కోసం ఏనాడూ ఆలోచన చేయలేదు

జాతీయ స్థాయిలో మంచి పేరున్న వాళ్లు, ప్రముఖులను తెచ్చి ప్రజల్లో చైతన్యం తెచ్చేవాళ్లం. వాటర్ మ్యాన్ రాజేంద్రసింగ్ వంటి వాళ్లను తీసుకువచ్చి ప్రచారం చేయించాం. కార్యక్రమాలు చేప ట్టాం. ఇంకుడు గుంతలు వంటి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చేవాళ్లం.. ఇది ఎంతో మంచి ఫలితాన్ని ఇచ్చింది. అనంతపురం జిల్లాలో 10 ఏళ్లలో ఎనిమిదేళ్లు కరవు ఉండేది. రైతులు నష్టపోయే వాళ్లు. దీంతో నాడు రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ పెట్టాం.. తొలిసారి ఈ విధానం తెచ్చింది మనమే. మహిళా శక్తిని సమర్థంగా వినియోగించుకోవాలని గొప్ప సంకల్పంతో పనిచేశాం. నాడు విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో ఆడబిడ్డలకు అధిక ప్రాధాన్యం ఇచ్చాం. అందుకే మహిళా సాధికారతలో అనేక మార్పులు వచ్చా యి. డ్వాక్రా సంఘాలు తెచ్చిన సమయంలో కూడా విమర్శలు చేశారు.. వ్యతిరేకించారు. కానీ వాటి ఫలితాలు చూస్తున్నాం. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల శ్రేయస్సు కోసమే పనిచేశాం కాబట్టే.. ఇన్నేళ్లు రాజకీయాల్లో ఉన్నాం. విపత్తులు వచ్చి నప్పుడు నేను తీవ్రంగా స్పందిస్తా.. అన్నీ కోల్పోయి తీవ్ర నిస్పృహ లో ఉండే వారికి సాయంగా నిలవాలి.. అదే నిజమైన ప్రజాసేవ. ఉత్తరాఖండ్ వరదల సమయంలో ప్రతిపక్షంలో ఉండి కూడా పని చేశాం. ప్రత్యేక విమానాలు, ప్రత్యేక కార్లు పెట్టి వారిని ఇళ్లకు పంపాను. రాజకీయంగా ఓట్లు రావచ్చు.. రాకపోవచ్చు.. కానీ అలాంటి సమయంలో సేవ చేశా అనే తృప్తి మిగులు తుంది. అంత పెద్ద విపత్తు నుంచి మనం వారిని బయటకు తెచ్చాం.. ఇలాంటివి సంతృప్తినిస్తాయని వివరించారు.

## సంకల్ప బలం పుట్టపర్తి సత్యసాయి దగ్గర చూశా

ఒకరోజు పుట్టపర్తి సత్యసాయి బాబా నన్ను పిలిచారు. ఆయన అందరినీ బంగారు అని పిలుస్తాడు.. నన్ను అలాగే పిలిచేవాడు. పుట్టపర్తి, చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న తాగునీటి సమస్య గురించి మాట్లాడారు. తాగునీటి సమస్య పరిష్కారానికి నేను ప్రాజెక్టులు చేపడతాను.. ప్రభుత్వం వాటిని నిర్వహణ బాధ్యత చూడాలి అని కోరారు. నేను సరే అన్నాను. వాస్తవంగా అప్పుడు ఆయన దగ్గర అంత మొత్తంలో డబ్బు లేదు. కానీ సంకల్పం ఉంది. భక్తులను స్పందించమని కోరారు.. లేదంటే నా ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టి అయినా తాగునీటి ప్రాజెక్టులు చేపడతానని చెప్పారు. దీంతో పెద్దఎత్తున నిధులు రావడంతో పనులు చేశారు.. ఇదీ సంకల్పానికి ఉన్న గొప్ప తనం. ఆయన తరువాత కాలంలో మెదక్, మహబూబ్‌నగర్‌లో కూడా తాగునీటి పథకాలు చేపట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్పుడు కుల వృత్తులకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవాళ్లం. ఆదరణ వంటి పథకంతో వారికి ఎంతో చేయూతను ఇచ్చాం. అయితే నేడు కులవృత్తుల్లో మార్పులు వచ్చాయి. వాటికి అనుగుణంగా మనం ఆయా వర్గాల వారికి చేయూతను ఇవ్వాలి. మార్పునకు అనుగుణంగా కుల వృత్తుల్లో, సేవల్లో మార్పులు తేవాలి.. అప్పు డే వారి ఆదాయం పెరుగుతుంది. ఏ విషయమైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు తపనతో పనిచేయండి. అప్పుడు మార్పు తేవడం సాధ్యమే. అధికారులు వినూత్నంగా ఆలోచన చేయాలి.. రోటీన్‌కు భిన్నంగా పనిచేస్తేనే ఫలితాలు వస్తాయి. జాతీయ స్థాయి పాలసీలో ఆలోచనలు పంచుకోవడం గర్వకారణమని చెప్పారు.


# సీబీఎన్.. సజీవ వారసత్వం

- ఇంట్లో నాన్న, పనిలో బాస్ అని పిలుచుకునే అదృష్టవంతుడిని
- ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి లోకేష్ అభినందనలు



అమరావతి(చైతన్య రథం): చంద్రబాబు ముఖ్యమంత్రిగా 30 ఏళ్ల క్రితం చేపట్టిన బాధ్యతలు ఒకమైలురాయికంటే ఎక్కువని మంత్రి నారా లోకేశ్ అన్నారు. హైటెక్ సిటీనుంచి క్వాంటం వరకూ సీఎంగా ఆయనప్రయాణం ఒకసజీవ వారసత్వమని కొనియాడారు. బయోటెక్ ఆకాంక్షల నుంచి డేటా ఆధారిత ఆర్థిక వ్యవస్థల వరకు ఈ పురోగతే ప్రత్యక్ష సాక్ష్యమన్నారు. ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి మూడు దశాబ్దాలు పూర్తి చేసుకున్న నాన్నకు హృదయపూర్వక శుభాకాంక్ష లంటూ లోకేశ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.. "ఇంట్లో 'నాన్న', పనిలో 'బాస్' అని పిలుచుకునే అదృష్టం నాకు లభించింది. పాలనకు సాంకేతికతను జోడించి పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన వరకూ ప్రయాణం సాగింది. సంక్షోభాలను సైతం అవకాశాలుగా మలుచుకుంటూ ముందుకు సాగారు. హైటెక్ సిటీ, జినోమ్ వ్యాలీ కొత్త సాంకేతిక గుర్తింపును శక్తి మంతంచేశారు.అమరావతి నిర్మాణం వరకు ఆయన నాయకత్వం ఎన్నో ఆవిష్కరణలకు మైలురాయి, వేగం, జవాబుదారీతనం, మౌలిక సదుపాయాల నిర్మాణం, డేటా ఆధారిత సేవలు, పౌరులు, సంస్థల ను శక్తిమంతం చేసే వేదికలతో సరికొత్త ఒరవడి సృష్టించారు. చంద్రబాబు పదవీకాలం సామాజిక న్యాయం, బలహీనుల సాధికారతలో గణనీయమైన పెరుగుదలకు నాంది పలికింది. నదీజలాల సద్వి నియోగం కరవు ప్రాంతాల్లోని ప్రజల జీవితాలను మార్చేసింది. హంద్రీ-నీవాలాంటి కీలకమైన లిఫ్ట్ లింకేజీల ద్వారా కృష్ణా జలాలను రాయలసీమ ప్రాంతానికి తీసుకెళ్లి కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు అంతటా లక్షలాది ఎకరాలను సస్యశ్యామ లం చేశారు. గ్రామ చెరువులను స్థిరీకరించి వ్యవ సాయాన్ని బలోపేతం చేశారు" అని నారా లోకేశ్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# అసెంబ్లీకి రండి.. చర్చిద్దాం!



- ఏ అంశంపైనానే చర్చకు మేం సిద్ధం
- వైసీపీకి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సవాల్
- తెలుగువారికి పింఛను పరిచయం చేసిందే ఎన్టీఆరే
- 30 ఏళ్లక్రితమే ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని..
- పాలనా వ్యవహారాల్లో ఏనాడూ విశ్రమించ లేదు
- కూటమి గెలిచాకే ప్రజలకు స్వేచ్ఛ దొరికింది..
- తప్పును నిలదీసే ధైర్యం ప్రజల్లో మరింత రావాలి
- రాజంపేట ప్రజావేదిక నుంచి సీఎం చంద్రబాబు పిలుపు
- 'పేదల సేవలో' భాగంగా పింఛన్లు పంపిణీ చేసిన సీఎం
- దోబీ ఘాట్ సందర్శించి రజకులతో ముచ్చటించిన వైనం

రాజంపేట (చైతన్య రథం): ఫేక్ ప్రచారం చేయడం కాదు... అసెంబ్లీకి వచ్చి వివిధ అంశాలపై చర్చించాలని రాజంపేట ప్రజావేదిక నుంచి సీఎం చంద్రబాబు నాయుడు వైసీపీకి సవాల్ విసిరారు. పేదలకు సేవలో కార్యక్రమంలో భాగంగా సోమవారం రాజంపేట మండలం బోయినపల్లిలో సీఎం పర్యటించారు. కిడ్నీ పనిచేయక మంచానికే పరిమితమైన యడవల్లి సుమిత్రమ్మ ఇంటికి వెళ్లిన ముఖ్యమంత్రి.. ఆమెకు స్వయంగా పింఛను అందించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే వివిధ పథకాల లబ్దిదారులతో మాట్లడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.అసెంబ్లీకి రాకుండా... సోషల్ మీడియాలో, పత్రికా సమావేశాల్లో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్న వైసీపీపై సీఎం విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... "మొన్నటి వరకూ సిద్ధం, సిద్ధం అంటూ ఎగిరిపడిన 11మంది వైసీపీ నేతలు అసెంబ్లీలో చర్చకు రావాలి. ఎవరు సంక్షేమం చేశారో, ఎవరు అభివృద్ధి చేశారో తేల్చు కుందాం. ఫేక్ ప్రచారాలతో ఎల్లకాలం ప్రజలను మోసం చేయలేరు. క్లెమోర్ మైన్లతో పేల్చినా చలించని నేను ఎవరికీ భయపడను. సూపర్ సిక్స్ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు, పెట్టుబడులు మొదలు.. బాబాయ్ హత్య, డోర్ డెలివరీ రాజకీయాలు, కోడి కత్తి డ్రామాలు, గులకరాయి ఎపిసోడ్లు, పులివెందుల-ఒంటిమిట్ట ఎన్నికలు.. ఇలా దేనిపైనైనా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. వాళ్లు రక్తం పారించిన సీమలో మేం నీరు పారించాం. సీమలో ఫ్యాక్షన్ మాట వినపడకుండా చేశాం. రాష్ట్రంలో రౌడీ అన్న వాడు లేకుండా చేశాం. సొంత కార్యకర్తను కారుతో తొక్కించి.. నెపాన్ని మా మీద వేశారు. మామిడి కాయలు రోడ్డుపై తొక్కించి డ్రామాలాడిన వ్యక్తులు మమ్మల్ని విమర్శిస్తున్నారు. మహిళలపై సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించి ఆడబిడ్డలకు భద్రత కల్పిస్తాం" అని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పింఛన్ల పంపిణీ దానం కాదు... బాధ్యత

"పింఛన్ల పంపిణీ దానమో, ధర్మమో కాదు. అది ప్రభుత్వాల బాధ్యత. ప్రతి నెలా పింఛన్ల పంపిణీ పండుగగా జరుగుతోంది. గత ప్రభుత్వంలో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి చూశాం. ఇప్పుడు లక్షా 65 వేలమంది అధికారులు కేవలం 3 గంటల్లో పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఎన్డీఏ ప్రభుత్వం పేదలకు పింఛన్లు అందిస్తోంది. ఇప్పటి వరకూ దాదాపు రూ.42 వేల కోట్లు కేవలం పెన్షన్ల కోసం ఖర్చు చేశాం. ఈ సెప్టెంబర్ నెలలోనే పింఛన్ల కింద 63,61,380 మందికి రూ.2,747 కోట్లు వెచ్చించాం. 1983లో ఎన్టీఆర్ రూ.30తో పేదలకు పింఛనుకు శ్రీకారం చుట్టారు. నేను 1995లో ముఖ్యమంత్రి అయ్యాక పెన్షన్‌ను రూ.75కు పెంచాను. 2014నాటికి రూ.200 ఉన్న పింఛన్‌ను మళ్లీ ఒకేసారి రూ.1,000కి పెంచాం. దివ్యాంగులకు రూ.1500 చేశాం. మళ్లీ 2018లో వృధ్యాప్య, వితంతు పెన్షన్‌ను రూ.2,000లకు, దివ్యాంగులకు రూ.3,000 చేశాం. ఐదేళ్లలో పింఛన్లు 10 రెట్లు, దివ్యాంగులకు 12 రెట్లు పెంచిన పార్టీ తెలుగుదేశం" అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

## ఫేక్ పార్టీ - ఫేక్ పింఛన్లు

"గత ప్రభుత్వంలో అవయవాలు సక్రమంగా ఉన్నవారికి కూడా పింఛన్లు మంజూరు చేశారు. వారి పార్టీ కార్యకర్తలకు ప్రజల సంపదను దోచిపెట్టారు. ప్రభుత్వ ధనం దోపిడీ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలో వద్దో ప్రజలే చెప్పాలి. భర్త చనిపోతే భార్యకు పింఛను ఇవ్వని గత పాలకులు విమర్శలు చేస్తున్నారు. అర్హులకు మాత్రమే చెందాల్సిన సంక్షేమం.. అనర్హులకు ఇవ్వొచ్చా? వైసీపీ తీరును ప్రజలు గమనించాలి. తప్పును తప్పు అనే చెప్పే ధైర్యం ప్రజలకు రావాలి. మంచికి అండగా నిలబడాలి. అప్పుడే మాకు మరింత బలం చేకూరుతుంది. ప్రజలే నా బలం... బలగం. వారి కోసం మరింత సంక్షేమాన్ని అందిస్తాం. కూటమి ప్రభుత్వం రాగానే భర్త చనిపోయిన నెలలోనే పింఛన్లు అందిస్తున్నాం. ఈ నెలలో రూ.3.14 కోట్లతో కొత్తగా 7,872 మందికి వితంతు పింఛన్లు ఇస్తున్నాం. రాష్ట్రంలో మొత్తం 8,10,182 మంది దివ్యాంగ పింఛన్లు, మెడికల్ పింఛన్లు ఇస్తున్నాం. దివ్యాంగులకు ఇస్తున్న రూ.6 వేలల్లో రూ.5,550 పెంచింది తెలుగుదేశం ప్రభుత్వాలే. 2 నెలలుగా పింఛను తీసుకోని 1,20,187 మందికి రూ.101 కోట్లు, 3 నెలలుగా పింఛను తీసుకోని 11,986 మందికి రూ.15 కోట్లు అందించడం ప్రజా సంక్షేమంపై ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## ప్రజలకు నిలదీసే స్వేచ్ఛను ఇచ్చాం

రాష్ట్ర పునర్నిర్మాణం కోసం బీజేపీ, జనసేనతో కలిసి పోటీ చేస్తే ప్రజలు చారిత్రాత్మక విజయం కట్టబెట్టారు. రాష్ట్ర విభజన తర్వాత కొన్ని ఇబ్బందులు వచ్చాయి. 2014-19లో దేశంలో ఎక్కడాలేని అభివృద్ధి మన రాష్ట్రంలో చేశాం. 2019 నుంచి గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. ఐదేళ్లూ ప్రజల మొహాల్లో నవ్వులు లేవు. ఏం మాట్లాడలేని పరిస్థితి. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాకే ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. ఎమ్మెల్యేలు అయినా సరే... తప్పు చేశారని భావిస్తే నిలదీయొచ్చు. ఇదే తరహాలో ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి. మంచి ప్రభుత్వానికి అండగా నిలవాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు మించే సంక్షేమం అందిస్తున్నాం. 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు మెగా డీఎస్సీ నిర్వహించాం. ఎంతమంది పిల్లలున్నా.. తల్లికి వందనం ఇచ్చాం. అన్న క్యాంటీన్, అన్నదాత సుఖీభవ అమలు చేశాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. చేనేతలకు ఉచిత విద్యుత్, మత్స్యకారుల సేవలో భాగంగా వేట విరామ సమయంలో రూ.20 వేలు, నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేలకు వేతనాలు పెంపు, 40వేలకు పైగా సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. సన్న బియ్యంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, రోడ్లపై గుంతలు పూడ్చుతున్నాం. రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇస్తున్నాం" అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

## ప్రజా సేవే నా లక్ష్యం

"సరిగ్గా 30 ఏళ్ల క్రితం ఇదే రోజున నేను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాను. ఈ కాలంలో నేను ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. అయినా వెనకడుగు వేయలేదు. సమైక్యాంధ్రలో ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా, విపక్షనేతగా పని చేశాను. సంపద సృష్టించి, ప్రజలకు సంక్షేమం అందించాననే తృప్తి నాకుంది. రాజంపేటలో నేను కట్టిన దోబీ ఘాట్లు చూసి ఆనందించాను.

- (మిగతా వివరాలు 4లో)






# ఎరువుల అక్రమార్కులపై ఉక్కుపాదం

- రాష్ట్రమంతటా విజిలెన్స్ బృందాల దాడులు
- 2,845 మెట్రిక్ టన్నుల ఎరువుల స్వాధీనం...
- 191 కేసులు నమోదు
- ఎవరినీ ఉపేక్షించొద్దని సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల అక్రమ విక్రయాలు జరగకూడదన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల విజిలెన్స్ బృందాలు దాడులు చేశాయి. గతవారం రోజులుగా నిర్వహించిన సోదాల్లో పెద్దఎత్తున ఎరువుల అక్రమ నిల్వలు బయటపడ్డాయి. అలాగే బహిరంగ మార్కెట్లో కృత్రిమ కొరత సృష్టించి కొందరు డీలర్లు అక్రమ విక్రయాలకు పాల్పడుతున్నట్లు దాడుల్లో వెల్లడైంది. ఆగస్ట్ 23నుంచి ఆగస్ట్ 31వరకు మొత్తం 286 విజిలెన్స్ బృందాలు 598 దుకాణాల్లో తనిఖీలు చేపట్టాయి. ఈ సందర్భంగా అక్రమంగా విక్రయిస్తున్న రూ.1.83 కోట్ల విలువైన 934 మెట్రిక్ టన్నుల ఎరువులు సీజ్ చేశారు. వారిపై 67 కేసులు నమోదు చేశారు. అలాగే అక్రమంగా నిల్వ ఉంచిన రూ.4.30 కోట్ల 1,911 మె.ట. ఎరువుల అమ్మకాలు తాత్కాలికంగా నిలిపివేస్తూ స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి 124 కేసులు నమోదు చేశారు. నిబంధనలు అతిక్రమించిన మరో 8 దుకాణ యజమానులపై క్రిమినల్ కేసులు కూడా పెట్టారు. దీనిపై సోమవారం క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి.. రైతులను ఇబ్బంది పెట్టేలా ఫెర్టిలైజర్ దుకాణదారులు, డీలర్లు నడుచుకుంటే వారిని ఉపేక్షించవద్దని అధికారులకు సూచించారు. అన్నదాతలకు ఎక్కడా ఎరువులు, పురుగుమందుల కొరత రానీయొద్దని నిర్దేశించారు.



## రేపు విశాఖలో ఈస్ట్ కోస్ట్ మారి టైమ్ లాజిస్టిక్స్ సదస్సు

### హాజరు కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): విశాఖలో జరిగే ఈస్ట్‌కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్‌సదస్సుకు సీఎం చంద్రబాబు హాజరు కానున్నారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే సదస్సులో కీలకమైనఅంశాలపై చర్చించనున్నారు. నేడు మధ్యాహ్నం 2.30 గంటలకు విశాఖలోని నోవోటెల్ హోటల్‌లో సదస్సుకు హాజరవుతారు. మారిటైమ్ లాజిస్టిక్స్‌పై దృష్టి సారించేలా 20 కంపెనీలకు చెందిన సీఈఓలతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అలాగే మారిటైమ్ రంగంలోని ఆరు స్టార్టప్‌లతోనూ సీఎం చంద్రబాబు మాట్లాడనున్నారు. బ్లర్క్స్ ఏఐ, డాకర్ విజన్, ఓల్టియో మారిటైమ్, ఆటోమాక్సిస్, ఈజీలేన్, ఎయిమ్ లోకేట్ తదితర స్టార్టప్ సంస్థల ప్రతినిధులతో సీఎం సంభాషించనున్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై ముఖ్యమంత్రి పారిశ్రామిక ప్రతినిధులతో చర్చించనున్నారు. వారినుంచి సూచనలు సలహాలు తీసుకోనున్నారు. ఈ అంశంపై నిర్వహించనున్న ప్లీనరీ సెషన్‌లో పాల్గొనున్న సీఎం.. ఏపీ మారిటైమ్ బోర్డు, జీఎఫ్ఎస్టీ సంయుక్తంగా రూపొందించిన వ్యూహాత్మక పత్రాలను విడుదల చేయనున్నారు. అలాగే ఎయిర్ కార్గో ఫోరమ్ ఆఫ్ ఇండియా ఏపీ చాప్టర్‌ను కూడా ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. సమావేశానికి జీఎఫ్ఎస్టీ ఉపాధ్యక్షుడు ఎస్‌పి టక్కర్, ఏపీ మారిటైమ్ బోర్డు అధికారులు, లాజిస్టిక్స్ రంగానికి చెందిన వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరు కానున్నారు.

# అసెంబ్లీకి రండి.. చర్చిద్దాం!






(3వ పేజీ తరువాయి)

25 ఏళ్ల క్రితం ఈ ఘాట్లు నేను కట్టినవేనని వారు చెబితే సంతోషం వేసింది. ఈ 30 ఏళ్లలో ఏనాడూ నేను విశ్రమించ లేదు. నిద్ర లేచింది మొదలు మిషన్ తరహాలో పనిచేస్తాను. తెలుగు జాతి అగ్రస్థానంలో ఉందంటే అందుకు టీడీపీనే కారణం. నాడు హైదరాబాద్ అభివృద్ధిలో భాగస్వాములయ్యాం. నేడు అమరావతి నిర్మాణం చేసే అవకాశం ప్రజలు ఇచ్చారు.

ఆవిర్భావం నుంచి పార్టీ వెన్నంటే ఉన్న బీసీల రుణం తీర్చు కోలేనిది. అనునిత్యం ప్రజా సేవలోనే ఉన్నాను. పేదల జీవితాల్లో వెలుగులు నింపి, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నా" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## రాళ్లసీమను రతనాల సీమ చేస్తున్నాం

"రాళ్ల సీమగా మారుతుందనుకున్న రాయల సీమను రతనాలసీమ చేస్తున్నాం. సీమలో సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చాం. కరెంటు లేని పరిస్థితి నుంచి ఇంటిపైనే సౌర విద్యుత్ తయారు చేసే పరిస్థితి తెచ్చాం. పేదరికం నిర్మూలన కోసం వెలుగు తీసుకొచ్చాను. డ్వాక్రా, సాగునీటి, సహకార సంఘాలు ఏర్పాటు చేశాం. చెప్పినట్టే సీమకు కృష్ణా జలాలు తెచ్చాం. సీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్ అమలు చేస్తున్నాం. కియాతో అనంతపురం జిల్లా రూపురేఖలు మార్చేశాం. రాబోయే రోజుల్లో ఆటోమొబైల్, ఎలక్ట్రికల్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్స్ రంగాలకు సీమను హబ్ చేశాం. గోదావరి నుంచి నీరువృథాగా సముద్రంలోకి పోతుంటే సీమలో నీటి కోసం ఇబ్బందులు వస్తున్నాయి.వంశధార నుంచి గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానం చేస్తాం" అని చంద్రబాబు వెల్లడించారు.

## జిల్లాల విభజన సమస్యను పరిష్కరిస్తాం

"రాజంపేటను అభివృద్ధిలో ముందుకు తీసుకెళతాం. జిల్లాల విభజనలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. వాటిని సరి చేస్తాం. రాజంపేట నియోజక వర్గం ప్రజలు ఎన్నికల్లో మాకు ఓటేయలేదు. కొన్ని కారణాల వల్ల రాజంపేట ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు రాలేదు. అయినప్పటికీ రాజకీయాలు వేరు, అభివృద్ధి వేరు. కూటమిని ఓడించారు. గెలిచిన వారిని చూసు కోవాలి... వారి సమస్యలు తీర్చాలి. అయినా రాజకీయాన్ని అభివృద్ధితో ముడిపెట్టను... అభివృద్ధి చేస్తాను. 2014లో టీడీపీ ప్రభుత్వమే ఒంటిమిట్ట శ్రీరాముడి ఆలయాన్ని అభివృద్ధిచేసింది. రాజంపేటకు మెడికల్ కాలేజీ కావాలని అడిగారు. ఆదిశగా చర్యలు తీసుకుంటాం. ప్రజలు అందరికీ సంక్షేమం అందించా లన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పాలన చేస్తోంది. పీ4తో పేదరిక నిర్మూలన సాధ్యం చేసి చూపిస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## దోబీ ఘాట్ సందర్శన... షెడ్లు నిర్మించాలని ఆదేశం

బోయనపల్లిలో దోబీ ఘాట్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై రజకులను అడిగి తెలుసుకున్నారు. దోబీ ఘాట్లలో షెడ్లు నిర్మించాలని రజకులు కోరగా వెంటనే తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే దోబీ ఘాట్‌కు సంబంధించి ఎలాంటి ఇబ్బందులున్నా... అధికారులకు తెలియచేయాలని సూచించారు. కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సహా జిల్లా ప్రజా ప్రతినిధులు, స్థానిక టీడీపీ నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.











# నేడు లోకేశ్ కడప పర్యటన



- ◆ కమలాపురంలో వివిధ కార్యక్రమాలకు హాజరు
- ◆ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

అమరావతి (చైతన్య రథం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు కడప జిల్లాలో పర్యటించనున్నారు. వివిధ అభివృద్ధి కార్యకమాలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. కపడ పర్యటన నేపథ్యంలో సోమవారం రాత్రికే కడకు చేరుకున్న మంత్రి లోకేశ్‌కు స్థానిక విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు, టీడీపీ కార్యకర్తలు కడప విమానాశ్రయానికి భారీగా చేరుకుని మంత్రి లోకేశ్‌కు స్వాగతం పలికారు. మంత్రి ఎస్ సవిత, పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసులురెడ్డి, కడప ఎమ్మెల్యే ఆర్ మాధవిరెడ్డి, ఎమ్మెల్యేలు ఎన్ వరదరాజులురెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, పుత్తా చైతన్యరెడ్డి, ఆదినారాయణరెడ్డి, పులివెందుల టీడీపీ ఇంఛార్జ్ బీటెక్ రవి తదితరులు మంత్రి లోకేశ్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అక్కడే ప్రజలను కలుసుకున్న మంత్రి లోకేశ్, ప్రజా సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. కడప జిల్లా కమలాపురం నియోజక వర్గంలో నేడు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి లోకేశ్ పాల్గొంటారు.

ఉదయం 10.05కు సికె దిన్నె ఎంపిపి హైస్కూలులో అడ్వాన్స్‌డ్ మోడరన్ కిచెన్ సిస్టమ్ ప్రారంభిస్తారు. 10.20కి తరగతి గదులను సందర్శిస్తారు. 11.05కు పెండ్లిమర్రిలో ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రారంభిస్తారు. 11.45కు కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్‌లో ఎగ్జిక్యూటివ్ సెంటర్‌ను ప్రారంభిస్తారు. 12 గంటలకు టెక్నోడోమ్ టీవీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ను ప్రారంభిస్తారు. 12.20కి టెక్సానా మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు బుగ్గలేటిపల్లె భారత్ కాలేజి సమీప ప్రాంగణంలో కమలాపురం ఉత్తమ కార్యకర్తల సమావేశానికి హాజరవుతారు. 3 గంటలకు కమలాపురం నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో మంత్రి లోకేశ్ పాల్గొంటారు.



### నాలుగు కార్పొరేషన్లకు
## బోర్డు డైరెక్టర్ల నియామకం

**1. ఏపీ స్టేట్ ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (APSIDC)**

| పేరు | నియోజకవర్గం | పార్టీ |
|---|---|---|
| 1.గజేంద్ర వి | పలమనేరు | టీడీపీ |
| 2.ఇందిరా ప్రియదర్శిని అంకెం | మైలవరం | టీడీపీ |
| 3.కృష్ణకుమారి పైడిపాముల | అవనిగడ్డ | టీడీపీ |
| 4.లోకేష్ గోళ్ల | కల్యాణదుర్గం | టీడీపీ |
| 5.ముద్దవరం సంజమ్మ | బనగానపల్లె | టీడీపీ |
| 6.నారాయణ రావు కోటగిరి | రాజాం | బీజేపీ |
| 7.పార్వతి మడక | పెందుర్తి | టీడీపీ |
| 8.పత్తి చంద్రశేఖర్(డైరెక్టర్) | పుట్టపర్తి | జనసేన |
| 9.రామమోహన్ అంగర | పాలకొల్లు | టీడీపీ |
| 10.సత్యగౌరి కర్రి | అనపర్తి | టీడీపీ |
| 11.షమిఉల్లాఖాన్ చెరుకుపాలెం | వినుకొండ | టీడీపీ |
| 12.సిరిగినీడి వెంకటేశ్వరరావు | పి.గన్నవరం | జనసేన (డైరెక్టర్) |
| 13.వెంకట్ సుధాకర్‌రెడ్డి పల్లావల్ | మైదుకూరు | టీడీపీ |

**2. ఏపీ హ్యాండ్ క్రాఫ్ట్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్**

| పేరు | నియోజకవర్గం | పార్టీ |
|---|---|---|
| 1.జీవిత గంగళ్ల | విశాఖపట్నం ఈస్ట్ | టీడీపీ |
| 2.పొగాకుల సోమశేఖర్ | పెనుకొండ | టీడీపీ |
| 3.పుట్టం శ్రీనివాసులు రెడ్డి | ఆత్మకూరు | టీడీపీ |
| 4.ఆర్డీఎస్ ప్రసాద్ | అమలాపురం | జనసేన |

**3. ఏపీ స్టేట్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్**

| పేరు | నియోజకవర్గం | పార్టీ |
|---|---|---|
| 1.గోర్లె సునీత | రంపచోడవర(ఎస్టీ) | టీడీపీ |
| 2.కద్రక మల్లేశ్వరరావు | కురుపాం | జనసేన |
| 3.కాకి లక్ష్మి | పోలవరం | టీడీపీ |
| 4.సాయిరాం కిల్లో | అరకు వ్యాలీ | టీడీపీ |
| 5.సాకే అనిల్ కుమార్ | శింగనమల | టీడీపీ |

**4. మీట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్**

| పేరు | నియోజకవర్గం | పార్టీ |
|---|---|---|
| 1.ఎమ్.అజిమొద్దీన్ | ఆళ్లగడ్డ | టీడీపీ |
| 2.ప్రవీణ ఇంతిమల | నందిగామ | టీడీపీ |
| 3.ఆర్.మీరా రామదాసు | నగరి | టీడీపీ |

## దార్శనికుడు.. స్ఫూర్తిరూపి


### పాలనాదక్షణ చంద్రబాబు ప్రత్యేకత
### కొనియాడిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

అమరావతి(చైతన్యరథం): భవిష్యత్తును ఊహించి ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దార్శనికుడు ఏపీ సీఎం చంద్రబాబు అని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి నేటికి 30ఏళ్లు పూర్తయిన సందర్భంగా చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పాలనాదక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులుపెట్టించాయని ప్రశంసించారు.రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు ముద్ర చిరస్మరణీయమన్నారు. పాలనలో ఎన్ని



ప్రతికూలతలు ఎదురైనా వాటిని సవాళ్లుగా స్వీకరించి ముందడుగు వేశారన్నారు. "హైదరాబాద్‌ను ఐటీరంగానికి కేరాఫ్ అడ్రస్‌చేసిన ఘనత చంద్రబాబుదే.ఆయన ఐటీకి పెద్దపీట వేయడంతోనే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాలనుంచి ఐటీ ఉద్యోగులు వచ్చారు. రైతుబజార్ల ఏర్పాటు, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదలకు వెలుగు ప్రాజెక్ట్, మీసేవా కేంద్రాలు ఏర్పాటువంటి నూతన ఆవిష్కరణలు ఆయన ముందుచూపును తెలియచేస్తాయి. రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలుచేపట్టి.. రాజధానిలేని రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా సాగారు. 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలన పగ్గాలు తీసుకున్నారు. కఠినసవాళ్లు ముందున్నా దృఢచిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకువెళ్తున్నారు. రాష్ట్రానికి సీఎంగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టులకు నిధులు సాధించడం చంద్రబాబు నాయకత్వలక్షణాలు తెలియచేస్తాయి. పాలన వ్యవహారాల్లో సాంకేతికతను వినియోగిస్తూ, ప్రజలకు సత్వం సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన చంద్రబాబు నిర్దేశకత్వంలో మేం ఏపీ అభివృద్ధికి నిబద్ధతతో పనిచేస్తున్నాం"అని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు.

## ఇనేళ్ల ప్రజాదరణ... చంద్రబాబు ప్రత్యేకతలు ఏమిటి?



ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పదిహేనేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నవారు చంద్రన్న తప్ప మరెవ్వరూ లేరు. ఇన్నేళ్ల ప్రజాదరణ.. పార్టీ ఆమోదం పొందటానికి ఆయనలోవున్న ప్రత్యేకతలు ఏమిటి?

1. తెలుగువారిని ప్రపచంలో ఉన్నత స్థానంలో నిలపాలన్న ఉక్కు సంకల్పంతో కూడిన ఆయన విజన్ మొదటి ప్రత్యేకత.
2. పెద్దపెద్ద కలలు కనండి..వాటి సాకారానికి దీక్షతో పనిచేయండన్న అబ్దుల్ కలాం అభిలాషకు నిలువెత్తు రూపం చంద్రన్న. ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం అన్న ఎన్టీఆర్ ఆశయానికి ఆచరణ రూపం చంద్రన్న. చేపలు పట్టేది నేర్పించాలన్న చైనా సామెతను తెలుగు నేలపై చేసి చూపుతున్న నేత మన చంద్రన్న.
3. పూలే, అంబేద్కర్ సామాజిక న్యాయ ఆకాంక్షకు ప్రతిరూపం మన చంద్రన్న.
4. అభివృద్ధి ప్రదాత, పేదల పెన్నిధి మన చంద్రన్న.
5. సవాళ్లకు తలవంచక ఎదురొడ్డి పోరాడి.. సంక్షోభంలో అవకాశాలను ఒడిసిపట్టిన సృజనశీలి మన చంద్రన్న.
6. స్మార్ట్ అండ్ హార్డ్‌వర్క్ ఆయన మరో ప్రత్యేకత.
7. నిందలకు, ఓటములకు, క్లైమోర్ దాడులకు, అక్రమ జైలు నిర్బంధాలకు కృంగిపోకుండా ఎదురొడ్డి పోరాడే ధీరోదాత్తుడు మన చంద్రన్న.
8. ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలిసిన నాయకుడు ఆయన.
9. పార్టీలో, ప్రభుత్వంలో ప్రజాస్వామిక వ్యవహారతీరువల్లనే ఇన్నేళ్లూ ప్రజాదరణ, పార్టీ ఆమోదం పొందగలిగారు. ఇన్‌స్పైరింగ్ లీడర్ చంద్రన్న.
10. నిగర్వి, నైతికత, పట్టువిడుపులు ఆయన సొంతం.
11. కార్యకర్తలను కుటుంబంగా చూసే తీరు, ఆపదలోవున్న ప్రజలను క్షేత్రస్థాయిలో నిలబడి ఆదుకునే తీరులో ఆయనకు ఆయనే సాటి.
12. యువతను వెన్నుతట్టి ప్రోత్సహించటం, సుశిక్షితులను చేయడం, క్రమశిక్షణ నేర్పించటంలో మేటి మన చంద్రన్న.
13. కుల, మత, ప్రాంతీయ సంకుచిత ధోరణులకు అతీతం ఆయన. ప్రాపంచిక దృక్పథం, దేశభక్తి, రాష్ట్ర సమగ్రాభివృద్ధిపైనే శ్వాస, ధ్యాస.
14. ఇన్ని ఉత్తమోత్తమ ఉన్నత ఆశయాలు, లక్షణాలు కలిగి వున్నందునే ఎవరికీ దక్కని ప్రజాదరణ, పార్టీ ఆమోదం ఆయనకు లభించాయి.
15. 2004లో చంద్రన్న తిరిగి సీఎం అయివుంటే.. ఉమ్మడి రాష్ట్రంలోని 294 నియోజకవర్గ కేంద్రాలు 294 మినీ సైబరాబాద్‌లు అయ్యేవి. 2019లో జగన్ ముఠా అబద్ధాలను సకాలంలో తిప్పికొట్టి మన చంద్రన్న చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని క్షేత్రస్థాయిలో బ్రాండింగ్ చేసి ఆయనను తిరిగి సీఎం చేసివుంటే.. పోలవరం, నదుల అనుసంధానం ఈపాటికే పూర్తై.. కరవురహిత ఏపీ ఏర్పడి ఉండేది. ప్రజా రాజధాని అమరావతి మరో సైబరాబాద్‌గా మారి.. 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించి ఉండేది. కోడికత్తి, గులకరాయిలాంటి కుట్రలపట్ల, కుల మత ప్రాంతీయ విద్వేషాల పట్ల ప్రజా చైతన్యం పెంచుదాం. స్వర్ణాంధ్రప్రదేశ్-2047 సాధించాలంటే 2029లో తిరిగి కూటమిని అధికారంలోకి తేవడమే మనం చంద్రన్నకు ఇచ్చే గౌరవం.



- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

చైతన్యరథం

# ప్రతి హామీ నెరవేరుస్తాం

- సంపద సృష్టించి సంక్షేమాన్ని అమలు చేస్తున్నాం
- అర్హులైన దివ్యాంగుల పింఛన్లను తొలగించేది లేదు
- పార్టీలకతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు
- జగన్ అసమర్థ పాలనతో రాష్ట్రానికి లక్షల కోట్ల నష్టం
- స్త్రీశక్తి విజయోత్సవ సభలో మంత్రి గొట్టిపాటి రవికుమార్



పిడుగురాళ్ల (చైతన్య రథం): ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చుతున్నదని ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన స్త్రీశక్తి విజయోత్సవ సభలో సహచర మంత్రి వంగలపూడి అనితతో కలిసి మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన భారీ ర్యాలీ అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోను సమర్థంగా అమలు చేస్తోందన్నారు. మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రూ.9,500 కోట్లతో తల్లికి వందనం పథకాన్ని విజయవంతంగా అమలు చేశామన్నారు. అదేవిధంగా స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించామని అన్నారు. రూ.2 వేల కోట్లతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సుమారు 63 లక్షల పింఛన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లుకు పైగా ఖర్చు చేస్తున్నామన్నారు. భర్త చనిపోయిన వారికి కొత్తగా 1.11 లక్షల స్పౌజ్ పింఛన్లను మంజూరు చేశామని మంత్రి తెలిపారు. అర్హులైన దివ్యాంగుల పింఛన్లను ఎప్పటికీ తొలగించబోమని చెప్పారు. దివ్యాంగుల పింఛన్ల విషయంలో జగన్ అండ్ కో చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని ఖండించారు.

చంద్రబాబు నాయుడుపై నమ్మకంతో రాజధాని రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అబద్దాలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి మూడు రాజధానుల పేరుతో వ్యవస్థలను నాశనం చేసిన చరిత్రహీనుడని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రానికి రాజధాని లేని పరిస్థితిని జగన్ సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పనిచేస్తుంటే.. ప్రజా దోపిడీనే లక్ష్యంగా జగన్‌రెడ్డి పాలన సాగిందని వ్యాఖ్యానించారు. వైసీపీ ఐదేళ్ల కాలంలో కనీసం ఒక్క సాగునీటి ప్రాజెక్టును కూడా పట్టించుకున్న పాపాన పోలేదని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. టీడీపీ హయాంలో 70 శాతం పూర్తి చేసిన పోలవరంను కూడా జగన్ పూర్తి చేయలేకపోయాడని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో తీసుకున్న తప్పుడు నిర్ణయాలతో రాష్ట్రానికి లక్షల కోట్ల నష్టం వాటిల్లిందని వివరించారు.

జగన్ పాలనలో విద్యుత్ శాఖ పూర్తిగా నిర్వీర్యమైందని మంత్రి గొట్టిపాటి వ్యాఖ్యానించారు. తొమ్మిదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారని ఆరోపించారు. అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేసి భారీ అవినీతికి పాల్పడ్డారని, జగన్మోహన్‌రెడ్డి విధ్వంస పాలన కారణంగా విద్యుత్ శాఖ రూ.1.10 లక్షల కోట్ల నష్టపోయిందని మంత్రి వివరించారు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన చంద్రబాబు నాయుడు... అబ్దుల్ కలాంలాంటి రాష్ట్రపతిని, వాజపేయిలాంటి ప్రధానిని దేశానికి అందించారని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. దేశ విదేశాల్లో తెలుగు యువతకు ఉద్యోగావకాశాలు లభించడం కూడా చంద్రబాబు సంస్కరణల వలనేనన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా నదుల అనుసంధానంతో సీఎం చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధిలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గల్లా మాధవి, టీడీపీ సీనియర్ నాయకురాలు నన్నపనేని రాజకుమారితోపాటు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## అట్రాసిటీ కేసులు ఉపేక్షించొద్దు



- సత్వర పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి
- బాధితులకు న్యాయం చేయడంలో రాజీ పడొద్దు
- వేగంగా పరిహారం, కారుణ్య నియామకాల ప్రక్రియ
- ఎస్సీ, ఎస్టీల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- సాంఘిక సంక్షేమ మంత్రి డోలా స్పష్టీకరణ

ప్రకాశం/ ఒంగోలు (చైతన్య రథం): ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు సత్వరం పరిష్కారమయ్యేలా దృష్టి సారించడంతో పాటు, బాధితులకు తక్షణమే పరిహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్‌లో జరిగిన డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో మంత్రి డోలా, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధనరావు, కందుల నారాయణ రెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి, బిఎన్ విజయకుమార్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఎఆర్ దామోదర్, డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి బాధితులకు మంజూరు చేయాల్సిన పరిహారం, భూ పరిహారం, ఉద్యోగనియామకాలు తదితర అంశాలపై క్షుణ్ణంగా మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, సంక్షేమంతోపాటు వారి సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు సత్వరం పరిష్కారమయ్యేలా దృష్టి సారించడంతోపాటు, బాధితులకు తక్షణమే పరిహారం ఇచ్చేందుకు రెవెన్యూ, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి బాధిత కుటుంబాలకు భూపరిహారం, కారుణ్య నియామకాల ప్రక్రియ పూర్తి చేయాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. 2023 నుండి నమోదైన కేసుల వారీగా మంత్రి సమీక్షిస్తూ, బాధితులకు న్యాయం చేయడంలో ఎక్కడా రాజీ పడరాదన్నారు. విచారణ, పోలీసుల దర్యాప్తులో వేగం పెంచాలని.. న్యాయబద్ధంగా పరిష్కార మార్గం చూపాలన్నారు. ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా క్షేత్రస్థాయిలో పౌరహక్కుల దినోత్సవాన్ని విస్తృతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో స్మశాన వాటిక ఏర్పాటు, ఆధునీకరణకు అవసరమైన మేరకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి కేసుల ఫైలింగ్ ఏ దశలో ఉన్నాయి, నష్టపరిహారం చెల్లింపు తదితర వివరాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పోలీసు అధికారులను ఆదేశించారు.

## ప్రతి విద్యార్థికీ ఫ్రీ సైకిల్

- 'కార్పొరేట్'తో సర్కారీ విద్యార్థులు పోటీపడాలి
- అద్దంకిలో నేటికి 3వేలకు పైగా పంపిణీ
- ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపు



అద్దంకి (చైతన్య రథం): అద్దంకి నియోజకవర్గంలోని ప్రతీ హైస్కూల్ విద్యార్థికీ ఉచితంగా సైకిల్ అందజేస్తామని ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. ఇప్పటివరకు నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 3 వేలకుపైగా సైకిళ్లు పంపిణీ చేసినట్టు పేర్కొన్నారు. సోమవారం జే.పంగలూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 316 మంది విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉచితంగా సైకిళ్లను అందజేశారు. అధికారంలోకి వచ్చిన నాటినుంచి ఇప్పటి వరకు విద్యార్థులకు సైకిళ్ల పంపిణీని అసిస్ట్, మేఘాలాంటి వివిధ సంస్థల సీఎస్ఆర్ నిధులతో నిర్విరామంగా కొనసాగిస్తున్నట్టు స్పష్టం చేశారు. సైకిళ్ల పంపిణీ కార్యక్రమం కోసం ముందుకొచ్చి సాయం అందిస్తున్న ప్రతీ సంస్థనూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభినందించారు. విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా కార్పొరేట్ విద్యార్థులకు ధీటుగా రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగా కాకుండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎలాంటి రాజకీయ రంగులు, గుర్తులు లేకుండా యూనిఫారంలు అందజేశామని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. అనంతరం విద్యోన్నతి ఫౌండేషన్ ఒంగోలు వారి సహకారంతో రూ.3 లక్షల ఉపకార వేతనాలను 30మందికి పంపిణీ చేశారు.


### పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి

జే.పంగులూరు గ్రామంలో సోమవారం విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు ఫించన్లను మంత్రి అందజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్లను పెంచినట్లు మంత్రి గొట్టిపాటి చెప్పారు. తొలి సంతకం పింఛన్ల పెంపు మీద పెట్టినట్లు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గ్రామస్తులకు మంత్రి వివరించారు. అనంతరం జే.పంగలూరు మండలాలకు చెందిన 41మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఇప్పటి వరకు 1027 మందికి సీఎంఆర్ఎఫ్, 132 మందికి ఎల్‌ఓసీలను పంపిణీ చేసినట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.



# అభివృద్ధి ప్రదాత చంద్రబాబు

## తొలిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టి 30 ఏళ్లు - అభినందనలు తెలిపిన మంత్రులు



*సీఎంగా చంద్రబాబు తొలిసారి బాధ్యతలు చేపట్టి సెప్టెంబరు 1 నాటికి 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రులు అభినందనలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో, నవ్యాంధ్రలో ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. తెలుగు ప్రజలపై చెరగని ముద్ర వేశారని ప్రశంసించారు. రేపటి తరానికి ఆయన రాజకీయ జీవి తం ఓ స్ఫూర్తి పాఠమని కొనియాడారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకుసాగుతుందని పేర్కొన్నారు.*

### దార్శినికుడు..అలుపెరుగని శ్రామికుడు
### మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



చంద్రబాబు రాజకీయ జీవితంలో సెప్టెంబరు 1 కీలక ఘట్టం. ఆయన తొలిసారిగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 30 ఏళ్లు. నాటి నుంచి నేటి వరకూ దార్శనికుడిగా అలుపెరుగని శ్రామికుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రలోనూ చెరగని ముద్ర వేశారు. ముఖ్యంగా ఆయన దార్శినికత, పాలనలో నిబద్ధత నేటి నాయకులకు స్ఫూర్తి. నా రాజకీయ జీవితానికి స్ఫూర్తి ఆయనే. సాంకేతికతను అందుకుని పరుగులు తీయడంలో ఆయన కు ఆయనే సాటి. ఉమ్మడి రాష్ట్రంలో సంస్కరణలు అమలు చేసి గొప్ప విజన్ ఉన్న నేతగా ఆయన పేరు చరిత్రలో నిలిచి పోయా రు. ఆయనంటే పడని వారు కూడా మెచ్చుకోకుండా ఉండలేరు. ఆ రోజు ఆయన తీసుకునివచ్చిన పాలన పరం అయిన సంస్కర ణలే అందుకు గొప్ప ఉదాహరణలు. సైబరాబాద్ నిర్మాణం, ఐటీ రంగం అభివృద్ధి, ముఖ్యంగా భాగ్య నగరి అభివృద్ధి తదితర పనులపై ఆయన చిర స్థాయిలో చెరగని ముద్ర వేశారు. ప్రభుత్వ కార్యాలయాలలో వేగవంతంగా పనులు అయ్యేందుకు ఈ గవర్నెన్స్‌ను తీసుకుని వచ్చి అమలు చేసిన వైనం మరువలేం. ఇప్పటికీ ఆయన నవ యువకుడిగానే ఉంటారు. ఆయనతో పరుగులు తీయడం అంటే నిరంతరం ఏదో ఒక కొత్త విషయం నేర్చుకునే తీరాలి. టెక్నాలజీ విషయమై ఆయన ఎప్పటికప్పుడు ముందుంటారు. ఓ సాధారణ కుటుంబం నుంచి వచ్చి దేశం గర్వించదగ్గ నేతగా ఎదగడం అన్నది ఆయనకే సాధ్యం. రేపటి తరానికి ఆయన రాజకీయ జీవితం ఓ స్ఫూర్తి పాఠం.

### రాష్ట్ర ప్రజల తలరాతలు మార్చిన ఘట్టం
### ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



30 ఏళ్ల క్రితం సీఎంగా చంద్రబాబు తొలిసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న ఫొటో ఇది. దీన్ని కేవలం ఫొటోగానే చూడకూ డదు ..ఇదొక చరిత్ర. తెలుగు ప్రజల తలరాతలను మార్చిన అద్భుత ఘట్టం. 30 ఏళ్ల ప్రస్థానంలో చంద్రబాబు తెలుగు రాష్ట్రా ల ప్రజలపై చెరగని ముద్ర వేశారు. ఐటీ విప్లవం తెచ్చినా, విద్యుత్ సంస్కరణలు చేసినా ప్రజల కోసమే.డ్రిప్ ఇరిగేషన్ తెచ్చినా, హంద్రీ-నీవా వంటి ప్రాజెక్టులు చేపట్టినా..ప్రజల కోస మే. ఉమ్మడి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ రూపురేఖలు మార్చారు. రాజధాని ప్రాంతాన్ని కేవలం నగరంగా చూడకుండా.. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి గ్రోత్ ఇంజన్‌లా మార్చారు. ఇప్పుడు అదే తరహాలో విభజిత రాష్ట్రానికి సారథ్యం వహిస్తున్నారు. పాలన అంటే పెత్తనం కాదు... పోషణ అని చెప్పిన దార్శనికుడు. కుటుంబ పోషణ కోసం ఇంటి పెద్ద ఎలా కష్టపడతాడో... రాష్ట్రం కోసం చంద్రబాబు అదే విధంగా కష్టపడ్డారు..పడుతున్నారు. 30 ఏళ్లుగా ఆయన అడుగులో అడుగు వేస్తూ ఆయన మార్గాన్ని ఆచరిస్తున్నా. 70 ఏళ్లు దాటినా చంద్రబాబు ఆలోచనలు నిత్య నూతనం..సదా ఆచరణీయం.

### అభివృద్ధి ప్రదాత చంద్రబాబు
### మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



సీఎంగా తొలిసారి పదవి చేపట్టి నేటికీ 30 ఏళ్లు పూర్తి చేసుకో వడం అభినందనీయం. మూడు దశాబ్దాల రాజకీయ ప్రయాణంలో అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్‌ను నడిపిన నేత చంద్రబాబు. సీఎంగా తొలిసారి బాధ్యతలు చేపట్టి 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు అన్నమయ్య జిల్లా రాజంపేటలో పింఛన్ పంపిణీ కార్యక్రమం ద్వారా మా మధ్య ఉండటం చెప్పలేని అను భూతి. రాష్ట్రానికి తిరిగి పునరుజ్జీవం పోస్తున్న అభివృద్ధి ప్రదాత. రాష్ట్ర అభివృద్ధి, సాంకేతిక విప్లవం, పారదర్శ క పాలనకు ప్రతీకగా నిలిచి పేదల సంక్షేమం, వృద్ధుల భరోసా కోసం సంక్షేమ పథకాల అమలు చేసిన నాయకుడు. 30 ఏళ్ల విశిష్ట నాయకత్వా నికి రాష్ట్ర ప్రజల తరపున శుభాకాంక్షలు.

### ఆధునిక యుగ వైతాళికుడు
### మంత్రి సత్యకుమార్ యాదవ్



సుదీర్ఘమైన ఆంధ్రుల చరిత్రలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధునిక యుగ వైతాళికుడు. మొదటిసారి ముఖ్యమంత్రిగా పదవిని చేపట్టి 30 ఏళ్లు అయిన సందర్భంగా అభినందనలు. గత 30 ఏళ్లల్లో 15 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా, మరో 15 ఏళ్ల పాటు ఉమ్మడి, విభజనాంతర రాష్ట్రాల్లో ప్రతిపక్ష నాయకుడిగా తెలుగు జాతి వికాసానికి ఎనలేని సేవలు చేశారు. ఎన్టీఆర్ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని నిలబెడితే..చంద్రబాబు తెలుగుజాతి ప్రతిభా పాటవాలను విశ్వవ్యాప్తం చేశారు. తెలుగు యువతను ఆధునిక సాంకేతిక విజ్ఞాన దిశగా నడిపించి ప్రపంచవ్యాప్తంగా వారు ముందంజలో ఉండటానికి కారణమయ్యారు. పాలనలో సాంకేతిక తో ప్రజలకు మెరుగైన సేవలకు శ్రీకారం చుట్టారు. పలు రంగాల్లో సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రజోపయోగం కోసం పెను మార్పులకు బాటలు వేశారు. తెలుగు యువతకు కలల సాకారానికి చంద్రబా బు మార్గం చూపారు. జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూ తెలుగు రాష్ట్రాల ప్రయోజనాల కోసం చంద్రబాబు ఇతోధికంగా కృషి చేశారని గుర్తు చేశారు.

### ప్రతి అడుగూ అభివృద్ధి కోసమే
### మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



సీఎంగా చంద్రబాబు 30 ఏళ్లలో ఎన్నో పాలనా సంస్కరణ లు తెచ్చి పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేశారు. ఈ 30 ఏళ్లలో చంద్రబాబు వేసిన ప్రతి అడుగు, తీసుకున్న ప్రతి నిర్ణయం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసమే. రాష్ట్రంలో ఐటీ విప్లవానికి నాంది పలికి పేద రైతు బిడ్డలను విదేశాలకు పంపిన ఘనత చంద్రబాబుదే. నాటి జన్మభూమి కార్యక్రమం నుంచి నేటి పీ4 వరకు ఏ కార్యక్రమం తెచ్చినా పేద ప్రజల అభ్యున్నతికి కోసమే. చంద్రబాబు వంటి విజనరీ నాయకుడు దొరకడం తెలుగు ప్రజల అదృష్టం.

### అభివృద్ధి కాంక్షకుడు
### మంత్రి గుమ్మడి సంధ్యారాణి



సీఎం చంద్రబాబు తొలిసారి ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 30 ఏళ్లు పూర్తి చేసుకోవడం అభినందనీయం. హైటెక్ సిటీ, సైబరాబాద్, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణంతో హైదరాబాద్ రూపురేఖలు మార్చిన నాయకు డు. నాడు హైటెక్ సిటీ-నేడు అమరావతిలో క్వాంటం వ్యాలీ రూపకల్పన చేశారు. కేంద్ర రాజకీయాల్లో కింగ్ మేకర్‌గా కీలక పాత్ర పోషించారు. 2024లో మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్య తలు చేపట్టి సంక్షేమం-అభివృద్ధికి సమ ప్రాధాన్యంతో ముందుకు వెళుతున్నారు. అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, విశాఖను ఆర్థిక-ఐటీ రాజధానిగా, రాయలసీమను పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దుతున్న ప్రయత్నం అభినందనీయం. చంద్రబాబు పరిపాలన దక్షత, క్రమశిక్షణ, నిబద్ధత, కృషి అన్ని తరాలకు ఆదర్శం. మీ నాయకత్వంలో మంత్రిగా పనిచేయడం గర్వకారణం.

### తెలుగు ప్రజల ఆత్మ విశ్వాసం చంద్రబాబు
### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

చంద్రబాబు తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుభాకాంక్షలు. హైటెక్ సిటీ, సైబరాబాద్, శంషాబాద్



విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టుల ద్వారా హైదరాబాద్ రూపురేఖలను పూర్తిగా మార్చిన ఘనత చంద్రబాబు సొంతం. నేడు అమరావ తి రాజధాని రూపకల్పన, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, విశా ఖను ఆర్థిక, ఐటీ రాజధానిగా అభివృద్ధి, రాయలసీమలో పారిశ్రామిక పెట్టుబడులు ఆకర్షించడం వంటి పనులతో ముందుకు వెళు తున్నారు. దేశ రాజకీయాల్లో కింగ్‌మేకర్‌గా కీలక పాత్ర పోషించి జాతీయ స్థాయిలోనూ తెలుగు ప్రజల గౌరవాన్ని పెంచిన అరుదైన నాయకుడు. ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మ గౌరవం అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుగువారి ఆత్మవిశ్వాసం. 15 ఏళ్లకు పైగా సీఎంగా పనిచేయడం ఒక విశిష్టమైన రికార్డు. సుదీర్ఘకాలం రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని నిలబె ట్టుకోవడం నాయకత్వ సామర్థ్యానికి నిదర్శనం.

### తెలుగు నేల గర్వించే నాయకుడు
### మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్



తెలుగు నేల గర్వించే నాయకుడు..తెలుగు రాష్ట్రాల ప్రగతి కారకుడు..దేశం స్మరించే దార్శనికుడు.. యువతకు భవిష్యత్తు చూపిన మార్గదర్శి చంద్రబాబు. ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లి న ఆద్యుడు. పేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు.. విజనరీ నాయ కుడు చంద్రబాబు. ఆయన నాయకత్వంలో మంత్రిగా పనిచేస్తూ భాగస్వామ్యం అవ్వడం నా పూర్వ జన్మ సుకృతం. రానున్న కాలంలో చంద్రబాబు నాయకత్వం లో రాష్ట్రం అన్ని రంగాల్లో శరవేగంగా పురోగమిస్తూ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలవడం ఖాయం. మూడు దశాబ్దాల కాలంలో నాలుగు సార్లు సీఎంగా చంద్రబాబు 30 అతి కీలకమైన పథకాలు, కార్యక్రమాలు, సంస్కరణలు అమలు చేశారు.

### రాష్ట్ర అభివృద్ధిలో చెరగని ముద్ర
### మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



విజనరీ లీడర్, నవ్యాంధ్ర నిర్మాత, ముఖ్యమంత్రి చంద్రబా బు తొలిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టి నేటికీ 30ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు. సామాన్య కుటుంబం నుంచి వచ్చి అసామాన్య రాజకీయ నాయకుడిగా ఎదిగిన తీర అనితర సాధ్యం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి నవ్యాంధ్ర పయనం వరకు అభివృద్ధి దిశలో వేసిన ప్రతి అడుగులోనూ చెరగని ముద్ర చంద్రబాబు సొంతం. నాడు హైటెక్ సిటీ నిర్మాణం చేపట్టినా, నేడు అమరావతి నిర్మాణానికి నడుం కట్టిన అది విజనరీ లీడర్ చంద్రబాబుకు మాత్రమే సాధ్యం..నాడు ఐటీ విప్లవం తీసుకొచ్చినా, నేడు పేద-ధనిక వర్గాల మధ్య వ్యత్యాసం తగ్గించేందుకు పీ4 పథకాన్ని అమలు చేస్తున్నా అది చంద్రబాబు లాంటి విజనరీకి మాత్రం సాధ్యం. ఆయన జీవితం స్ఫూర్తిదాయకం.

# కర్నూలు ట్రిపుల్ ఐటీకి అంతర్జాతీయ గుర్తింపు

- వరల్డ్ ఆర్కిటెక్చర్‌లో 9వ స్థానం
- రాష్ట్రానికి అరుదైన గౌరవం గర్వకారణం
- ఆర్‌అండ్‌బి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

అమరావతి(చైతన్యరథం): ఉమ్మడి కర్నూలు జిల్లాలో ట్రిపుల్ ఐటీ కళాశాల ప్రాంగణానికి అంతర్జాతీయ గుర్తింపు లభించడంపై రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

సింగపూర్‌లో "వరల్డ్ ఆర్కిటెక్చర్ ఫెస్టివల్-2024లో ప్రపంచవ్యాప్తంగా 760 సంస్థలతో పోటీపడి కర్నూల్ ట్రిపుల్ ఐటీ ప్రాంగణం 9వ స్థానంలో నిలవడం ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఉమ్మడి కర్నూలు జిల్లా వాసులుగా మనందరికీ అందరికీ గర్వకారణమన్నారు.

కనపపంచ వ్యాప్తంగా అత్యుత్తమ ఆర్కిటెక్చర్ నైపుణ్యాలతో నిర్మించిన ప్రాంగణాల్లో 'ఇనిస్టిట్యూషన్స్' కేటగిరీలో గ్లోబల్ స్థాయిలో పోటీని తట్టుకుని మన దేశం నుంచి కర్నూలు ట్రిపుల్ ఐటీ ప్రాంగణం చోటు దక్కించుకోవడం సంతోషకరం. నూతన ఆవిష్కరణలు, అధునాతన హంగులతో, పర్యావరణ అనుకూలంగా, సాంకేతిక టెక్నాలజీకి సృజనాత్మకత జోడించి కర్నూలు ట్రిపుల్ ఐటీ ప్రాంగణాన్ని తీర్చిదిద్దిన విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

రాబోయే రోజుల్లో కర్నూలు ట్రిపుల్ ఐటీ ప్రాంగణం గ్లోబల్ స్థాయిలో మరింత గుర్తింపు, పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆకాంక్షించారు. అందుకోసం విద్యార్థులు, అధ్యాపకులు మరింత కష్టపడాలని సూచించారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం విద్యారంగంలో అత్యున్నత ప్రమాణాలు, విప్లవాత్మక సంస్కరణలతో ముందుకు సాగుతున్న క్రమంలో ఇటువంటి అరుదైన గుర్తింపు దక్కటం స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు.



## పెన్షన్లపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదు

- తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటు
- లబ్ధిదారులను మోసగించింది జగన్‌రెడ్డే
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



కొండపి (చైతన్యరథం): మర్రిపూడి మండలం పన్నూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పింఛన్లపై మాట్లాడే కనీస అర్హత కూడా వైసీపీకి లేదన్నారు. అర్హులందరికీ ప్రభుత్వం పెన్షన్లు ఇస్తోంది. అర్హత కలిగిన ఏ ఒక్కరి పింఛను తొలగించేది లేదని స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా అత్యధిక పెన్షన్లు ఇస్తున్నాం. దేశంలోనే తొలిసారి పెన్షన్లు ప్రవేశపెట్టిన ఘనత టీడీపీదేనని తెలిపారు. రూ.1000 పింఛన్ పెంచడానికి జగన్‌కు ఐదేళ్లు పట్టింది. కూటమి ప్రభుత్వం వచ్చాక వృద్ధాప్య, వితంతు పెన్షన్ రూ.4 వేలకు పెంచాం. పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.5 వేల నుంచి రూ.15 వేలకు ఒకేసారి పెంచిన ఘనత సీఎం చంద్రబాబుదే. ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ ఒక్క వితంతు మహిళకు పింఛన్ ఇవ్వలేదు. పింఛన్లపై వైసీపీ తప్పుడు ప్రచారం నమ్మొద్దని సూచించారు.

## చంద్రన్న పాలనే రాష్ట్రానికి శ్రీరామరక్ష

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- సీఎంగా తొలిసారి బాధ్యతలు చేపట్టి 30 ఏళ్లు సందర్భంగా సంబరాలు
- బ్రాహ్మణపల్లిలో పెన్షన్ల పంపిణీ
- వైసీపీ ఫేక్ ప్రచారంపై మండిపాటు



పెనుకొండ/శ్రీసత్యసాయి(చైతన్యరథం): సీఎం చంద్రబాబు నేతృత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందని, ఆయన పాలనే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. సీఎం చంద్రబాబు పాలనతోనే తెలుగోడి తల రాత మారిందన్నారు. సోమందేపల్లి మండలం బ్రాహ్మణపల్లిలో ముఖ్యమంత్రిగా సీఎం చంద్రబాబు 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్త లతో కలిసి సోమవారం సంబరాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. 1995 సెప్టెంబరు 1న ముఖ్యమంత్రిగా సీఎం చంద్రబాబు తొలిసారిగా బాధ్యతలు చేపట్టారు. 45 ఏళ్ల వయస్సులోనే అభివృద్ధి పథంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాన్ని నడిపించారు. ఏడాది కాలంలోనే రూ.10.50 లక్షల కోట్లు పెట్టుబడులను ఏపీకి తీసుకొచ్చారు. కియా లాంటి అంతర్జాతీయ పరిశ్రమలను రాష్ట్రంలో ఏర్పాటు చేశారు. రాయ లసీమను రతనాల సీమగా.. సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతున్నారు. సాగునీటి ప్రాజెక్టులను నిర్మిస్తున్నారు.. హంద్రీ-నీవా ప్రాజెక్టు ద్వారా కుప్పంలోని చివరి ఎకరాకు సాగు నీరందించారని ప్రశం సించారు. ప్రతి నెలా ఒకటో తారీఖొస్తే రాష్ట్రంలో పెన్షన్ల పండగే నని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేక వైసీపీ నాయకులు ఫేక్ ప్రచారాలకు తెరతీశారని మండిపడ్డారు. కుప్పంతో పాటు పులివెందులకు కూడా నీరిచ్చిన ఘనత సీఎం చంద్రబా బుదేనని పేర్కొన్నారు. అనంతరం సోమందేపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో మంత్రి సవిత ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. గత నెలలో నోటీసులు అం దజేసిన దివ్యాంగులకూ పెన్షన్లు అందజేస్తున్నట్లు తెలిపారు.



## స్పోర్ట్స్ స్కూల్‌లో శాప్ చైర్మన్ తనిఖీలు

- క్రీడా శాఖ అధికారులకు సూచనలు

కడప(చైతన్యరథం): కడపలోని స్పోర్ట్స్ స్కూల్‌ను శాప్ చైర్మన్ రవినాయుడు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి విద్యపై, స్పోర్ట్స్ శిక్షణపై ఆరా తీశారు. అనంతరం వంటశాలను తనిఖీ చేసి వంట సామగ్రి, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థుల వసతిగృహాలను తనిఖీ చేశారు. వసతిగృహాలు మరమ్మతులు చేస్తున్న కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రీడా శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ గతంలో కంటే భోజనం నాణ్యత బాగా మెరుగుపడిందని, వసతి సౌకర్యాలు మెరుగుపడ్డాయని తెలిపారు.

# దొంగ పత్రాలతో భూమి రిజిస్ట్రేషన్

- ప్రజావినతుల్లో బాధితురాలి ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన నాయకులు

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై అర్జీదా రులు తరలివచ్చారు. తమ గ్రామంలో సర్వే నెం.34లో 0.95 సెంట్లు భూమి ఉందని కడప జిల్లా పోరుమామిళ్ల గ్రామానికి చెందిన యక్కంటి లక్ష్మమ్మ తెలిపింది. తన భర్త కొంత కాలం క్రితం ఇంటి నుంచి వెళ్లిపోగా ఇద్దరు ఆడపిల్లలను పోషించుకు నేందుకు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తు న్నానని చెప్పారు. ఈ పరిస్థితిని ఆసరాగా తీసుకుని ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం వేముల పాడు గ్రామానికి చెందిన కర్నాటి బలరా మిరెడ్డి, కర్నాటి రంగమ్మ అనే వ్య క్తులు మోసం చేసి దొంగ పత్రాలతో భూమిని రిజిస్టర్ చేయించుకుని మరో వ్యక్తికి రూ.24 లక్షలకు అమ్మేందుకు ప్రయత్నించారు. ఈ విషయంపై కోర్టును ఆశ్రయించగా తనకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని అయినప్పటి కీ ఆ వ్యక్తులు తనను చంపుతామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.

**పాస్‌బుక్ రాకుండా అడ్డుకుంటున్నారు**

తమ గ్రామంలో తమకు సంక్రమించిన భూమికి గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు పాసుబుక్‌కు దరఖాస్తు చేసినా వైసీపీ నాయకుల మాటలు విని తమకు పాస్‌బుక్ ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని అన్నమయ్య జిల్లా పీలేరు మండలం తలపుల గ్రామానికి చెందిన జలగం నాగేశ్వరనాయుడు ఫిర్యాదు చేశారు. వైసీపీ నాయకులు జి.వెంకటరమణ, అమరనాథరెడ్డి, రాజా నాయుడు తదితరులు వీఆర్వోకు తమ పలుకుబడిని ఉపయోగించి భూమికి ఆన్‌లైన్‌లో పట్టాదారు పాస్‌బుక్ నమోదు చేయడం లేదని తెలిపారు.

**పొలంలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారు**

తమ గ్రామ పరిధిలో ఖాతా నెం.228 సర్వే నెం. 18-బీ య.3.70 సెంట్లు వ్యవసాయ భూమి ఉండగా దామశెట్టి సత్యనారాయణ, సి.ఆర్.రావు, కొడాలి రామశేషగిరిరావు అనే వ్యక్తులు పొలంలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఏలూరు జిల్లా టి.నర్సాపురం మండలం కొల్లివారిగూడెం గ్రామానికి చెందిన బలుసు సత్యవతి ఫిర్యాదు చేసింది. తమ గ్రామంలోని వైసీపీ నాయకులు వారికి మద్దతు పలుకుతూ తమ భూమిలోకి దారి లేకుండా చేశారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని..తమ సమస్యను పరిష్కరిం చాలని కోరారు.



# దేశ చరిత్రలో అరుదైన నేత చంద్రబాబు

- **పాలనాధక్షుడిగా ఆయన ప్రస్థానం ఓ చరిత్ర**
- **మహిళల ఆర్థిక ప్రగతికి బాటలు వేశారు**
- **టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**

గాజువాక(చైతన్యరథం): పట్టణంలోని జగ్గు జంక్షన్‌లో సోమ వారం స్త్రీ శక్తి-సూపర్‌సిక్స్ సూపర్‌హిట్" కార్యక్రమం ఘనంగా జరిగింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు 30 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఆయన చూపిన దూరదృష్టి, అంకితభావం, అభివృద్ధిపై ఉన్న పట్టుదల దేశ రాజకీయ చరిత్రలో ప్రత్యేకమైన స్థానం సంపాదించాయని కొనియాడారు. 30 ఏళ్లలో చంద్రబాబు మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత




ఇచ్చారు. అందులో భాగంగా డ్వాక్రా సంఘాల ను తీసుకొచ్చి మహిళల ఆర్థిక ప్రగతికి బాటలు వేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లోనే, మహిళలకు పురుషుల తో సమానంగా ఆస్తుల హక్కులు కల్పించడం ద్వారా మహిళా సాధికారతకు పునాది వేశారు. ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యంతో పేదల జీవితాల్లో వెలుగు నింపారు. అదే దారిలో నేడు చంద్రబా బు 'స్త్రీ శక్తి" పథకం ద్వారా ఉచిత బస్సు సదుపాయం కల్పించా రు. దీపం" పథకం ద్వారా పది లక్షల ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చి చరిత్ర సృష్టించారు. నేడు దీపం-2 రూపంలో ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ చూపిన మార్గంలో నే.. చంద్రబాబు మహిళా సాధికారత కోసం, కుటుంబ ఆర్థిక స్థిరత్వం కోసం, సామాజిక న్యాయం కోసం, అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారు. మహిళలు ఎక్కడైనా భద్రంగా, గౌరవంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు తీసుకుంటున్న చర్యలు చరిత్రలో నిలిచిపోతాయి. వితంతువులకు పెన్షన్లు, 'తల్లికి వందనం'పథకం ద్వారా ప్రతి తల్లిని గౌరవించే కార్యక్రమాలు, ఆడబిడ్డల భవిష్యత్తు కోసం ప్రత్యేకమైన సంక్షేమ చర్యలు చేపడుతున్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేయబడిన అంగన్‌వాడీలకు ఇప్పుడు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారు. వారి జీతాలు రూ.4,200 నుంచి రూ.10,500కు పెంచారని, హెల్పర్ల జీతాలు కూడా పెంచారని చెప్పారు. అంతేకాకుండా గ్రాట్యుటీని అమలు చేయడం, ఫోన్లలో పనిభారాన్ని తగ్గించి కొత్త ఫోన్‌లు ఇవ్వడం వంటి చర్యలు కూడా చేపడుతున్నారని వివరిం చారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఇంజనీరింగ్ కళాశాలలు స్థాపించి విద్యలో సమాన అవకాశాలు కల్పించడం ఇవన్నీ టీడీపీ మహిళల సంక్షేమంపై చూపుతున్న అంకితభావానికి నిదర్శనం. తెలుగుదేశం పార్టీకి మహిళల పట్ల ఉన్న గౌరవం, కట్టుబాటు ఎప్పటికీ నిలిచి ఉంటుందని స్పష్టం చేశారు.

# చంద్రబాబు పాలనలో తగ్గిన నిరుద్యోగం

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో నిరుద్యోగ రేటు 24శాతం నుంచి 21శాతానికి తగ్గిందని పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నివేదిక స్పష్టం చేసింది. అంటే, కేవలం 15 నెలల్లోనే 3శాతం నిరుద్యోగం తగ్గడం గమనార్హం. అయితే సాక్షి పత్రిక ఈ సర్వే ఫలితాలను తప్పుదారి పట్టించేలా వక్రీకరిస్తోంది. వైసీపీ హయాంలో నిరుద్యోగ రేటు 24శాతం, జాతీయ సగటుకంటే 11శాతం అధికంగా ఉండి, దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచిన విషయాన్ని దాచిపెట్టింది. ఎన్‌సీఆర్‌బీ నివేదిక ప్రకారం జగన్ రెడ్డి పాలనలో 2,100మంది నిరుద్యోగ యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ విషయాన్ని దాచి యువతను మోసం చేసే ప్రయత్నం సాక్షి, జగన్ చేస్తున్నారు. వైసీపీ హామీ ఇచ్చిన 2.3 లక్షల ఉద్యోగాల కల్పన జరగకపోగా, రాష్ట్రంలో పరిశ్రమలను తరిమేసి, 34 లక్షలమంది యువత భవిష్యత్తును నాశనం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ కల్పనకు చర్యలు చేపట్టింది. ఎన్నికల హామీ మేరకు 20లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా 15 నెలల్లోనే రూ.10.5 లక్షల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలను ఆహ్వానించి.. 8.5 లక్షల ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు కుదుర్చుకుంది. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులు, పోలీస్ శాఖలో 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేస్తోంది. ఇన్ఫోసిస్‌తో ఒప్పందం ద్వారా రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ 2 లక్షలమంది యువతకు విదేశీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది.

### వైసీపీ హయాంలో యువత భవిష్యత్తు నాశనం

వైసీపీ అధినేత జగన్‌రెడ్డి హయాంలో 2.3 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ హామీలతో యువతను మోసం చేశారు. రోజుకో నిరుద్యోగి ఆత్మహత్య చేసుకునే స్థితికి రాష్ట్రాన్ని తీసుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ ఆత్మహత్యలలో దేశంలో 12వ స్థానంలో నిలిచింది. లక్షకు పైగా ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీ చేయకుండా ఆ వర్గాల యువతకు అన్యాయం చేశారు. వైసీపీ పాలనలో కమీషన్ల కోసం పరిశ్రమలను తరిమేశారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగించి, వారి కుటుంబాలను రోడ్డున పడేశారు. ఏపీపీఎస్సీని అవినీతి కేంద్రంగా మార్చి, అనర్హులకు ఉద్యోగాలు కట్టబెట్టారు. టీడీపీ ప్రవేశపెట్టిన నెలకు 6 లక్షల మందికి నిరుద్యోగ భృతిని, ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను జగన్‌రెడ్డి రద్దు చేశారు. రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్, నకిలీ మద్యం కేంద్రంగా మార్చి యువతను నాశనం చేశారు. వైసీపీ పాలనలో విశాఖలోని హెచ్‌ఎస్‌బీసీ, ఐబీఎం వంటి ఐటీ కంపెనీలు, 100కు పైగా స్టార్టప్‌లు మూతపడ్డాయి. కియా, జాకీవంటి పరిశ్రమలు రాష్ట్రం నుంచి తరలిపోయాయి, దీనివల్ల రాష్ట్ర యవత వేలాది ఉద్యోగాలు నష్టపోవాల్సి వచ్చింది.

**జగన్ పాలనలో పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే : 12.12.2023**

**2014-19 టీడీపీ హయాంలో యువతకు అండగా..**

టీడీపీ పాలనలో రెండుసార్లు డీఎస్సీ నిర్వహించి 17,591 ఉద్యోగాలు కల్పించారు. రూ.15 లక్షల కోట్ల పెట్టుబడులతో 34 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించే ప్రణాళికలు రూపొందించారు. యువనేస్తం ద్వారా 6 లక్షల మంది నిరుద్యోగులకు నెలకు రూ.2,000 భృతి అందించారు. చంద్రబాబు యువతకు, విద్యార్థులకు అన్ని విధాల అండగా నిలిస్తే, జగన్ రెడ్డి అవినీతి, అరాచక పాలనతో యువత భవిష్యత్తును ధ్వంసం చేశారు. కూటమి ప్రభుత్వం యువత ఉపాధి కల్పనను ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ, యువతకు ఉజ్వల భవిష్యత్తు అందించే దిశగా కృషి చేస్తోంది.

**- మంగినపల్లి ఎలీషాబాబు, అనలిస్ట్**

# కేరళలో బ్రెయిన్ వ్యాధి కలకలం

**- ఇప్పటికే ముగ్గురు మృతి**

**- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు**

కేరళలో ఇటీవల అమీబిక్ మెనింగో ఎన్సెఫాలిటిస్ అనే అరుదైన వ్యాధి వెలుగులోకి వచ్చింది. ఈ మెదడు ఇన్ఫెక్షన్ కారణంగా ఇప్పటివరకు మూడు మరణాలు సంభవించడం కలకలం రేపుతోంది. ఇదే సమయంలో కేరళలో ఇప్పటివరకు 42 కేసులు నమోదయ్యాయి. అయితే ఈ వ్యాధి ఎలా సోకింది, దీని లక్షణాలు ఏంటి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలను ఇప్పుడు చూద్దాం.

### అమీబిక్ మెనింగోఎన్సెఫాలిటిస్ అంటే ఏంటి?

అమీబిక్ మెనింగో ఎన్సెఫాలిటిస్ అనేది నేగ్లీరియా ఫౌలెరి అనే అమీబా వల్ల వచ్చే అరుదైన మెదడు ఇన్ఫెక్షన్. ఈ అమీబా సాధారణంగా కలుషితమైన నీరు, సరస్సులు, నదులు లేదా బాగా శుభ్రం చేయని కొలనులలో కనిపిస్తుంది. ఈ అమీబా ముక్కు ద్వారా శరీరంలోకి ప్రవేశించి, మెదడును ఇన్ఫెక్ట్ చేస్తుంది. ఈ ఇన్ఫెక్షన్ చాలా వేగంగా వ్యాపిస్తుంది. చాలా సందర్భాలలో ఇది ప్రాణాంతకంగా మారుతుంది.

### కేరళలో ఇటీవలి పరిస్థితి

కేరళలో ఈ ఇన్ఫెక్షన్ వల్ల మూడు మరణాలు నమోదయ్యాయి. అందులో ఒకటి కోజికోడ్ జిల్లాలోని ఓమస్సేరి నుంచి అబుబకర్ సిద్దీక్ అనే వ్యక్తి మూడు నెలల శిశువు, రెండోది మలప్పురం జిల్లాలోని కప్పిల్లో 52 ఏళ్ల రమ్లా అనే మహిళకు వచ్చింది. ఈ ఇద్దరూ కోజికోడ్ మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించారు. ఇంతకు ముందు, ఆగస్టు 14న, తమరశ్శేరి నుంచి ఒక తొమ్మిదేళ్ల బాలిక కూడా ఈ ఇన్ఫెక్షన్‌తో మరణించింది. ప్రస్తు తం కోజికోడ్, మలప్పురం, వయనాడ్ జిల్లాల నుంచి ఎనిమిది మంది రోగులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

### ఈ వ్యాధి ఎలా వస్తుంది?

ఆరోగ్య అధికారుల ప్రకారం అమీబిక్ మెనింగో ఎన్సెఫాలిటిస్ సాధారణంగా కలుషితమైన నీటిలో ఈత కొట్టడం లేదా స్నానం చేయడం ద్వారా వస్తుంది. వెచ్చని నీటిలో ఈ అమీబా సులభంగా బతుకుతుంది. ముక్కు ద్వారా ఈ అమీబా శరీరంలోకి చేరితే, అది మెదడుకు చేరి తీవ్రమైన ఇన్ఫెక్షన్‌ను కలిగిస్తుంది. కేరళలో ఈ ఏడాది 42 కేసులు నమోదవడంతో ఈ వ్యాధి గురించి అవగా హన కలిగి ఉండటం చాలా ముఖ్యమని అధికారులు చెబుతు న్నారు.

### లక్షణాలు ఏంటి?

- ఈ వ్యాధి ఇన్ఫెక్షన్ లక్షణాలు సాధారణంగా ఒకటి నుంచి ఏడు రోజులలో కనిపిస్తాయి
- తీవ్రమైన తలనొప్పి, జ్వరం, వాంతులు లేదా వికారం
- మెడ బిగుసుకుపోవడం, మానసిక గందరగోళం, కంటి దృష్టిలో మార్పులు
- ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం చాలా అవసరం. ఎందుకంటే ఈ వ్యాధి చాలా వేగంగా ముదిరిపోతుంది

### జాగ్రత్తలు ఏంటి?

- కేరళలో ఈ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఆరోగ్య శాఖ కొన్ని నివారణ చర్యలు తీసుకుంటోంది. కోజికోడ్, వయనాడ్, మలప్పురం జిల్లాలలో బావులు, నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేస్తున్నారు.
- కలుషిత నీటిని నివారించండి. సరస్సులు, నదులు లేదా శుభ్రం చేయని కొలనులలో ఈత కొట్టడం మానేయండి
- ఈత కొడుతున్నప్పుడు ముక్కు క్లిప్‌లు ఉపయోగించండి లేదా ముక్కును గట్టిగా మూసుకోండి
- స్నానం లేదా ముఖం కడుక్కోవడానికి శుభ్రమైన, క్లోరినేటెడ్ నీటిని మాత్రమే ఉపయోగించండి
- ఈ వ్యాధి గురించి మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు తెలియజేయండి

# భావితరాలకు మార్గదర్శి చంద్రబాబు

- ఆయన నాయకత్వంలోనే అభివృద్ధి పథం
- పాలనాధక్షుడిగా ఉండటం ప్రజల అదృష్టం
- రాష్ట్ర చరిత్రలో ఆయన ప్రస్థానం మైలురాయి
- పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య
- సీఎంగా తొలిసారి బాధ్యతలకు 30 ఏళ్లు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో సంబరాలు



మంగళగిరి (చైతన్యరథం): పాలనాధక్షుడిగా తొలిసారి ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టి సెప్టెంబరు 1కి 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ కార్యకర్తలకు నేటి రోజు ఒక శుభ దినం, సంతోషకరమైన సందర్భం. 1995 సెప్టెంబరు 1న తొలిసారి సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశారు. 45 ఏళ్ల పిన్న వయసులోనే బాధ్యతలు స్వీకరించడం రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. ఇప్పటి వరకు నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఘనత దేశంలో అరుదుగా దక్కిన గౌరవం. రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తుగా ప్రపంచస్థాయి శంషాబాద్ విమా నాశ్రయ నిర్మాణం, అమరావతి రాజధాని నిర్మాణం, పేదల సంక్షే మానికి చేపట్టిన పథకాలే నిదర్శనం. స్వర్గీయ ఎన్టీఆర్ రూ.2 కే కిలో బియ్యంతో పేదవాడికి న్యాయం చేసినట్లే.. నేడు చంద్రబాబు పేదరిక నిర్మూలన, ఆర్థిక పరిపుష్టి లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నారు. 30 ఏళ్ల క్రితం ప్రమాణ స్వీకారం చేసిన ఆ రోజును గుర్తుచేసుకుంటూ ఈరోజు మనందరం గర్వపడాలని కొనియాడారు.

### తెలుగుజాతికి గుర్తింపు తెచ్చారు

మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు జాతి గొప్పతనాన్ని నేడు దేశ విదేశాల్లో గుర్తింపుపొందేలా నిలిపిన నాయకుడు చంద్రబాబు. అమెరికా నుంచి ఆస్ట్రేలియా వరకు, యూరప్ నుంచి మధ్యప్రాచ్యం వరకు ఐటీ రంగంలో, సాఫ్ట్‌వేర్ పరిశ్రమలో ఉన్నతమైన స్థానాల్లో తెలుగు యువత నిలి చింది అంటే దానికి మూలకారణం చంద్రబాబు దూరదృష్టితో తీసుకున్న నిర్ణయాలే. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణం, జీనోమ్ వ్యాలీ వంటి ప్రపంచ స్థాయి ప్రాజెక్టుల రూపకల్పన, విశాఖపట్నంలో ఐటీ వృద్ధి కేంద్రాలు, అన్న క్యాంటీన్ ఇతర సంక్షేమ పథకాలు, జన్మభూమి వంటి కార్యక్రమాలతో ప్రజలు పాలనలో భాగస్వామ్యం కల్పించే వినూత్న నిర్ణయాలు ఆయన కాలంలోనే ఆవిర్భవించాయని గుర్తు చేశారు. ఆకస్మిక తనిఖీలు, ప్రజల వద్దకే పరిపాలనతో కొత్త శైలిని ఆయన ఆచరణలో పెట్టారని చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా అభివృద్ధి అజెం డాను ముందుకు నడిపిన చంద్రబాబు..పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం, అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దే ప్రయత్నాలు, క్వాంటం వ్యాలీ రూపకల్పన, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి కొత్త రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపా రు. నదుల అనుసంధానంలో పట్టిసీమ ప్రాజెక్టు మైలురాయిగా నిలిచిందని, కేవలం రూ.1600 కోట్లతో నిర్మించిన ఆ ప్రాజెక్టు రాష్ట్రానికి 50 వేల కోట్ల ఆర్థిక లాభం చేకూర్చిందని పేర్కొన్నారు. గోదావరి నీళ్లు వందల టీఎంసీలుగా తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలకు చేరడం చంద్రబాబు దూరదృష్టి ఫలితమని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు కూడా రాబోయే రెండు మూడేళ్లలో పూర్తయ్యే దిశగా అడుగులు వేస్తోందని వివరించారు. ఆరు సార్లు ఎన్నికలను ఎదుర్కొని, దాదాపు 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్రాన్ని దేశంలోనే కాక ప్రపంచంలో గర్వపడే స్థాయికి తీసుకెళ్లారని ప్రశం సించారు. దేవుడు ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించి ఎన్నో విజయాలను సాధించేలా ఆశీర్వదించాలని ఆకాంక్షించారు.

### ఆర్థిక సంస్కరణల శిల్పి

విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ పోరాట యోధుడు, ఆర్థిక సంస్కరణల శిల్పి చంద్రబాబు అని కొనియా డారు. 30 ఏళ్ల క్రితం తొలిసారి ముఖ్యమంత్రి పదవి చేపట్టి దేశ ఆర్థిక దిశనే మార్చేశారు అనడం అతిశయోక్తి కాదు. కంప్యూటర్ యుగానికి శ్రీకారం చుట్టి.. ఐటీ విప్లవానికి నాంది పలికారు. ఒకప్పుడు 'కంప్యూటర్ అన్నం పెడుతుందా?' అని ఎగతాళి చేసిన వారు, నేడు అదే కంప్యూటర్ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిందని అంగీకరిస్తున్నారని వివరించారు. ఆనాడు అటల్ బిహారీ వాజ్పేయితో కలిసి కూర్చుని "గోల్డెన్ క్వాడ్రిలేటరల్" రహదారి ప్రాజెక్టుకు రూపకల్పన చేసిన ఘనత చంద్రబాబుదేనని గుర్తుచేశారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ మోడల్‌లో రోడ్లు నిర్మించడం ఆయన ఆలోచన ఫలితం. నేడు దేశంలో ఉన్న ఇన్ ఫ్రాస్ట్రక్చర్ వెనుక ఆయన దూరదృష్టి ఉంది. నదుల అనుసంధా నం విషయంలో దేశంలోని ఏ ముఖ్యమంత్రి చేయలేని పనిని చంద్రబాబు చేసి చూపారు. 2014లో రాష్ట్ర విభజన, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కృష్ణ–గోదావరి నదులను కలిపి రైతులకు వరం చేకూర్చారు. 1600 కోట్లతో నిర్మించిన పట్టిసీమ ప్రాజెక్టు నేడు 50 వేల కోట్ల ఆర్థిక సంపద సృష్టిస్తోంది. ఇది తెలుగు జాతి గర్వించదగిన ఘనకార్యంగా అభివర్ణించారు.

### రాష్ట్ర ప్రజల అదృష్టం

మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ కార్యద ర్శి పర్చూరి అశోక్‌బాబు మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమం త్రిగా ఉండటం రాష్ట్ర ప్రజల అదృష్టం. 2019 ఎన్నికల్లో ఓటమి అనంతరం తెలుగు ప్రజలే ఆయన లేని లోటు ఏమిటో తెలిసింది. ఓడిపోయిన ఐదో రోజు బాంబేలో పని మీద ఉన్నప్పుడు అక్కడ తెలుగు వారు చంద్రబాబు లాంటి వ్యక్తిని మీరు పోగొట్టుకున్నా రు..మీ కర్మ మీరు అనుభవించాల్సిందే అన్నారు..ఆ మాట విన్నప్పుడు బాధ వేసింది. నేడు మళ్లీ ఆయన్నే తీసుకువచ్చాం. చంద్రబాబు విజన్ సాధారణ మానవుడి ఆలోచనలకు దశాబ్దాల ముందే ఉంటుందని వివరించారు. మనం నాయకులుగా, కార్యక ర్తలుగా ప్రజలకు చెప్పాల్సింది ఏమిటంటే..ఆయన నిర్ణయాలు ఇవాళ వెంటనే లాభం ఇవ్వకపోవచ్చు కానీ రేపు భవిష్యత్తు బంగా రంగా మార్చే శక్తి ఆయన ఆలోచనల్లో ఉంది.. దాన్ని ప్రజలకు చేరవేయాలని స్పష్టం చేశారు. "ఒక మహిళ మా దగ్గరికి వచ్చి, 'సార్ నాకు పీ4 ఎప్పుడు వస్తుంది? అని అడిగింది. బిల్ గేట్స్, వారెన్ బఫెట్, మార్క్ జుకర్‌బర్గ్ లాంటి మహానుభావులు తమ సంపదలో భాగాన్ని ట్రస్ట్‌లకు ఇచ్చారు. 'సమాజం లేకపోతే మేము సంపాదించలేం, కాబట్టి మళ్లీ సమాజానికి ఇవ్వాలి' అన్న ఆలోచనతోనే ఇది ప్రారంభమైంది. అదే 'రిటర్న్ టు సొసైటీ'. దాన్నే చంద్రబాబు పీ4 రూపంలో ముందుకు తెచ్చారు" అని వివరించారు. దానిపై కార్యకర్తలు, నాయకులు ప్రజల్లో అవగా హన కల్పించాలి. దీని ద్వారా సమాజంలో అసమానతలు తగ్గు తాయని పిలుపునిచ్చారు. చంద్రబాబు ఉంటేనే అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో సాధ్యం. ఆయన చిరకాలం నిండు నూరే ళ్లు ముఖ్యమంత్రిగా ఉండాలని మేమందరం కోరుకుంటున్నామని ఆకాంక్షించారు.

### అరుదైన నేత చంద్రబాబు

కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టం రఘురామ్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల రాజకీయాలకు దారి దీపం పట్టిన చంద్రబాబు ముఖ్యమంత్రి పదవీ ప్రమాణం జరిగి నేటికి 30 ఏళ్లు పూర్తయ్యాయి. మూడు దశాబ్దాల రాజకీయ ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలను ఎదుర్కొన్నప్పటికీ ప్రతిసారి పడి లేచి తిరిగి ముందుకు సాగిన అరుదైన నేతగా ఆయన నిలిచారు. ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకున్నారు. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా నిలబెట్టడం, ప్రపంచం తెలుగు యువత ప్రతిభను గుర్తించేలా చేయడం, హైటెక్ సిటీ, రోడ్ల విస్తరణ, ఎలక్ట్రానిక్ సిటీ కలల్ని సాకారం చేయడం ఆయన పాలనలోనే సాధ్యమైం ది. విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం అమరా వతి రాజధాని, పోలవరం, నదుల అనుసంధానం వంటి ప్రాజెక్టులకు పునాదులు వేశారు. జన్మభూమి – శ్రమదానం, క్లీన్ అండ్ గ్రీన్ వంటి పథకాల ద్వారా గ్రామస్థాయిలోనూ అభివృద్ధికి బాటలు వేశారు. సాంకేతికతను పాలనలోకి తీసుకు రావడం ద్వారా పారదర్శకతకు పునాది వేశారు. ఉద్యోగా వకాశాలు కల్పించడం, పెట్టుబడులు రప్పించడం, రాబోయే తరాల కోసం ఆర్థిక వనరులు నిర్మించడం ఆయన పాలనలో సుస్పష్టంగా కనిపించింది. 2029 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామి రాష్ట్రంగా, 2047 నాటికి స్వర్ణాంధ్రను వికసిత భారతంలో మణిపూసగా తీర్చిదిద్దాలన్నదే చంద్రబాబు లక్ష్యం. నిండు నూరేళ్లు ఆయనే ప్రజలను నడిపించాలి. అభివృద్ధి కోసం, భవిష్యత్తు కోసం ఆయన అవసరం. అందుకే ఆయనను పడి లేచిన కెరటమని పేర్కొన్నారు.

### చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారు

ఏపీ బ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ మాట్లా డుతూ 2015లో అధికారంలోకి వచ్చిన తరువాత ఆయన తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాల్లో బ్రాహ్మణ కార్పొరేషన్ స్థాపన ఒక చారిత్రాత్మక ఘట్టమని గుర్తు చేశారు. దేశంలో తొలిసారిగా బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌గానే నిలిచిందని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రారంభించిన ఈ కార్యక్రమం చూసి దేశంలోని తొమ్మిది రాష్ట్రాలు తమ తమ ప్రాంతాల్లో బ్రాహ్మణ కార్పొరేషన్లు ఏర్పాటు చేయాల్సి వచ్చింది. అదేవిధంగా 2020లో తెలుగు దేశం పార్టీలో బ్రాహ్మణ సాధికార కమిటీని ఏర్పాటు చేసి మరో మైలురాయి సాధించారు. జాతీయ స్థాయి పార్టీల్లో గాని ఇతర రాష్ట్ర పార్టీల్లో లేనటువంటి ఈ వినూత్న నిర్ణయం చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనం. బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రత్యేకం గా కృషి చేసిన నాయకుడిగా, సమాజంలోని ప్రతి వర్గాన్ని సమానంగా ప్రోత్సహించిన వ్యక్తిగా చంద్రబాబు చరిత్రలో చిర స్థాయిగా నిలిచిపోతారు. 30 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలు ఎదురైనా ఆయన తీసుకున్న ప్రతి అడుగు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుంది. చంద్రబాబు చిరకాలం ఆరోగ్యంగా ఉండాలని, ఆయన నాయకత్వం రాష్ట్ర ప్రజలకు ఎల్లప్పుడూ ఆశాకిరణంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

### విజనరీ లీడర్

ఏపీ లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు ఆ రోజు ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన తర్వాత రాష్ట్రానికి గొప్ప ఫలితాలు వచ్చాయి అని అందరూ భావిస్తున్నారు. అభివృద్ధి అంటే కేవలం ప్రాజెక్టులు మాత్రమే కాదు, సుపరిపాలనతోనే శాశ్వతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని చంద్రబాబు తన పాలనలో నిరూపించారు. అలాంటి దూరదృష్టి గల నాయకుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూమ బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్లు నాగుల్‌మీరా, నీలాయపాలెం విజయ్‌కుమార్, బుచ్చి రాంప్రసాద్, పినిపే ఈశ్వర్, గొట్టుముక్క ల రఘురామరాజు, దూంది రాకేష్, గోనుగుండ్ల కోటేశ్వరరావు, నీలాయపాలెం విజయ్‌కుమార్, పార్టీ నాయకులు బొద్దులూరి వెంకటేశ్వరరావు, ఏవి రమణ, ఎంఎస్.బేగ్, చిట్టిబాబు, సుఖ వాసి శ్రీనివాసరావు, సప్పిడి రాజశేఖర్, బందారు వంశీకృష్ణ, హనుమంతరావు, వల్లూరి కిరణ్, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే లక్ష్యం

- చంద్రబాబు అండగా ఉన్నారు
- వైపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు
- స్త్రీ శక్తి విజయోత్సవంలో భారీ ర్యాలీ



యర్రగొండపాలెం (చైతన్యరథం): మహిళా సంక్షేమం, సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. సోమవారం యర్రగొండపాలెం పట్టణంలో స్త్రీ శక్తి విజయోత్సవం నిర్వహించారు. ఆర్‌అండ్‌బీ బంగ్లా నుంచి పంచాయతీ కార్యాలయం వరకు మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. మహిళలకు ఉచిత బస్సు, గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుతానిదేనని పేర్కొన్నారు. అనంతరం బస్సు ఎక్కి మహిళలతో మాట్లాడారు. మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, భారీగా మహిళలు పాల్గొన్నారు.

## 'విద్యుత్'పై నేడు, రేపు మంత్రి గొట్టిపాటి సమీక్షలు

అమరావతి (చైతన్య రథం): విద్యుత్ శాఖాధికారులతో వరుసగా రెండు రోజులపాటు ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్షలు నిర్వహించనున్నారు. సమీక్షల్లో ఏపీ జెన్కో, ఏపీ ట్రాన్స్‌కో, ఏపీసీఈఐజీకి చెందిన ఉన్నతాధికారులు పాల్గొంటారు. వీరితోపాటు యాక్సెస్ ఎనర్జీ, రిలయన్స్ ప్రతినిధులతో సైతం సమావేశం కానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల చోటుచేసుకుంటున్న విద్యుత్ ప్రమాదాలపై దృష్టి సారించిన మంత్రి, వాటి నివారణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ క్రమంలోనే మంగళవారం సచివాలయంలో ఎలక్ట్రికల్ సేఫ్టీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, ప్రమాదాల నివారణ చర్యలపై సమీక్షించనున్నారు. అనంతరం ఏపీ జెన్కో ఉన్నతాధికారులతో జరిగే సమావేశంలో విద్యుత్ వినియోగం, డిమాండ్‌కు సరిపడా విద్యుత్ ఉత్పత్తి పరిస్థితులపై సమీక్ష జరపనున్నారు. తరువాత యాక్సెస్ ఎనర్జీ ప్రతినిధులతో సమావేశం కానున్నారు.

## బుడమేరును ప్రక్షాళన చేసి...

# విజయవాడకు అండగా నిలిచిన చంద్రన్న

- బుడమేరు వాగు వరదలకు చెక్‌పెట్టిన కూటమి ప్రభుత్వం
- రూ.23 కోట్లు వెచ్చించి.. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి
- గత వైసీపీ నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించుకున్న విజయవాడ
- రూ.వందల కోట్లు నష్టపోయేలా చేసిన జగన్‌రెడ్డి చర్యలు
- కూటమి ప్రభుత్వం రాకతో బుడమేరు ప్రక్షాళనకు చర్యలు





నవ్యాంధ్రకు రాజధానిగా అమరావతిని ప్రకటించి, దగ్గరగా ఉన్న వాణిజ్య నగరమైన విజయవాడను అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి చేస్తూనే వరదలు వంటివి రాకుండా నగర ప్రజలకు అండగా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 2014 –2019 మధ్య కాలంలో బుడమేరు వాగు విస్తీర్ణం, ఆధునికీకరణకు నిధులు కేటాయించి ప్రభుత్వం పనులు మొదలుపెట్టింది. బుడమేరు డైవర్షన్ చానల్ సామర్థ్యాన్ని 35 వేల క్యూసెక్కులకు పెంచేలా 2014–19లో రూ.464 కోట్లతో పనులు ప్రారంభించి 80 శాతం పూర్తిచేశారు. మిగిలిన 20 శాతం పనులు పూర్తయివుంటే 2024లో బుడమేరు వాగుకు వచ్చిన వరదలకు విజయవాడవాసులకు ఎటువంటి నష్టం జరిగి ఉండేది కాదు. కానీ ఆ పనిని ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్‌రెడ్డి పూర్తి చేయలేదు. రాష్ట్రంలో అన్ని సాగునీటి ప్రాజెక్టులను గాలికి వదిలేసినట్టే బుడమేరు వాగు ప్రక్షాళనను పక్కన పెట్టేశాడు. అక్రమణలకు గురవుతున్నా పట్టించుకో లేదు. ఫలితంగా బుడమేరు వరదలకు విజయవాడ అతలాకుతలమయ్యే పరిస్థితికి జగన్‌రెడ్డి తీసుకొచ్చాడు. బుడమేరు వరదల పాపం జగన్‌రెడ్డి చేసిన ఘోరమైన తప్పు. 20 శాతం పనులు పూర్తి చేయలేని అసమర్థ పాలన ఐదేళ్లపాటు సాగించి రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను సర్వనాశనం చేశాడు.

### బుడమేరు వరద పాపం జగన్‌రెడ్డిదే

2019లో తెలుగు దేశం ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే బుడమేరు వాగు ప్రక్షాళన పూర్తయి ఉండేది. 2024లో వచ్చిన బుడమేరు వరదలకు విజయవాడ సేఫ్‌గా ఉండేది. కానీ జగన్‌రెడ్డి రాక్షస పాలన రాకతో విజయవాడ నగరమే కాకుండా ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రమే మారిపోయింది. అలాగే విజయవాడ వరదల కట్టడికి చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న చర్యలు అర్థాంతరంగా నిలిపివేశాడు జగన్‌రెడ్డి. అక్కడితో ఆగకుండా బుడమేరు ఆక్రమణలకు వైసీపీ నాయకులు తెరతీశారు. సుమారు 70 ఎకరాల మేర ఆక్రమించారు. వెలగలేరు హెడ్ రెగ్యులేటర్‌నుంచి పాత ఛానల్ విజయవాడలోని గొల్లపూడి మీదుగా విద్యాధరపురం, గుణదల, రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికెపాడు వరకు ప్రవహిస్తోంది. విజయవాడ నగర పరిధిలోనే 8, 9 కిలోమీటర్ల మేర బుడమేరు ఉంది. అదేవిధంగా విజయవాడ నగర గ్రామీణాన్ని అనుకుని 10.2 కిలోమీటర్ల మేర ప్రవహిస్తోంది. నగర పరిధిలో 202 ఎకరాల్లో ఉండగా 70 ఎకరాల్లో 3051 అక్రమ నిర్మాణాలు కట్టినట్లు అధికారులు గుర్తించారు. ఇవన్నీ వైసీపీ హాయంలో జరిగిన అక్రమణలే అని అధికారులు తేల్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో బాపులపాడులో 50 ఎకరాల మేర కొందరు వైసీపీ సానుభూతిపరులు ఆక్రమించుకున్నారు. దాదాపు 30 ఎకరాల్లో వెదురు బొంగులతోట వేశారు. బాపులపాడు మండల పరిధిలో బుడమేరు పరీవాహక ప్రాంతంలో గట్టువెంబడి 10 ఎకరాల్లో పామాయిల్ తోట సాగు చేస్తున్నారు. బుడమేరును 25 మీటర్ల మేర పూడ్చేసి ఆరు అడుగుల మేర మెరక చేశారు. దీంతో ఆ ప్రాంతంలో బుడమేరు పిల్లకాలువను తలపించేలా చేశారు. అదే విధంగా గన్నవరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమణలతో బుడమేరు వాగు మరింతగా కుచించుకుపోయింది. ఫలితంగా వచ్చిన వరదంతా విజయవాడ నగరాన్ని అతలాకుతలం చేసింది. జగన్‌రెడ్డి నిర్వాకం కారణంగా విజయవాడ నగరం మునుపెన్నడు చూడని ఘోరమైన విపత్తును చూడాల్సి వచ్చింది. బుడమేరు వాగు ప్రక్షాళనను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేయడంతో గతేడాది వచ్చిన వరదలకు విజయవాడ ప్రజలు సర్వం కోల్పోయి నిర్వాసితులు అయ్యారు. వరదలకు మొత్తం విజయవాడ, చుట్టుముట్టు గ్రామాల ప్రజలు తీవ్ర ధన, ప్రాణ నష్టాన్ని చవిచూశారు. 24మంది ప్రాణాలు కోల్పోయారు. రూ.1000 కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. ఈ పాపం జగన్‌రెడ్డిది కాదా?

### జగన్ కారణంగా విజయవాడకు వందల కోట్లు నష్టం

2024 ఆగస్టు –సెప్టెంబర్‌లో వచ్చిన బుడమేరు వరదలకు విజయవాడ నగరం రూ.1,000 కోట్ల నష్టాన్ని చవిచూసింది. ప్రభుత్వరంగ సంస్థలకు రూ.532.5 కోట్లు నష్టం వాటిల్లింది. రవాణా రంగానికి రూ.34.50 కోట్లు, పర్యాటక రంగానికి రూ.20 కోట్లు నష్టం వాటిల్లింది. ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ రోడ్లు 950 కిలోమీటర్ల మేర ధ్వంసమయ్యాయి. వ్యవసాయ, ఉద్యాన పంటలకు సంబంధించి రూ.200 కోట్ల నష్టం సంభవించింది. విజయవాడ రైల్వే డివిజన్ రూ.30కోట్ల మేర ఆదాయాన్ని నష్టపోయింది. డివిజన్ పరిధిలో 75శాతం రైళ్లను ఐదు రోజులపాటు రద్దు చేయాల్సి వచ్చింది. వరదలవల్ల 24మంది ప్రాణాలు కోల్పోయారు. ఇవన్నీ కేవలం జగన్‌రెడ్డి అక్కసుతో తెదేపా ప్రభుత్వం చేపట్టిన పనులను నిలిపివేయడం వల్లనే. 20 శాతం పనులు 2019 –2024 మధ్య కాలంలో జగన్‌రెడ్డి పూర్తి చేయలేక పోవడం మూలంగానే విజయవాడ వాసులకు ఇంతటి అపారమైన నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది.

### వరద బాధితులను తండ్రిలా పర్యవేక్షించిన చంద్రబాబు

విజయవాడకు వరదలు సంభవించిన అర్ధరాత్రి నుంచే సీఎం చంద్రబాబు రంగంలోకి దిగి సహాయక చర్యలను ముమ్మరం చేశారు. విజయవాడ వరద బాధితులకు నేను అండగా ఉన్నానంటూ రాత్రివేళల్లో కూడా కనిపెట్టుకుని ఉండి బాధితులకు భరోసానిచ్చారు. ఆహారం, పునరావాసం వంటివి ఏర్పాటు చేసి తండ్రిలా ప్రజల బాగోగులు చూసుకున్నారు. విజయవాడ నగరంలో సాధారణ పరిస్థితులు తీసుకొచ్చేంత వరకు జిల్లా కలెక్టరేట్‌లోనే ఉంటూ వరదలు పూర్తిగా నివారించారు. హైదరాబాద్ పర్యటన కూడా రద్దు చేసుకొని విజయవాడ కలెక్టరేట్ నుంచే పాలన సాగించారు. దాదాపు 7 వేలమంది పారిశుద్ధ్య కార్మికులతో పనులు చేయించారు. వరద ప్రాంతాల్లో మంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు ఇతర మంత్రులు, యంత్రాంగం 122 బోట్లు, 37 డ్రోన్లతో పనులు చేయించి వరద బాధితులకు పునరావాసం కల్పించారు. దాదాపు కోటి మందికిపైగా సరిపడా ఆహారాన్ని సిద్ధం చేసి వరద సమయంలో విజయవాడ నగరంలోని బాధితులందరికీ అందజేశారు. భవిష్యత్‌లో బుడమేరుకు వరదలు రాకుండా నివారణ చర్యలు తీసుకుంటానని... విజయవాడకు అండగా ఉంటానని ప్రజలు అభయం కల్పించారు.

### వరద ప్రక్షాళనతోపాటు పరిహారం అందించిన కూటమి ప్రభుత్వం

విజయవాడ వరదల కారణంగా నష్టపోయిన 4,21,698 మందికి రూ.625 కోట్ల ఆర్థిక సాయం ప్రభుత్వం అందజేసింది. కుటుంబానికి రూ.25 వేలు చొప్పున కూటమి ప్రభుత్వం పరిహారం పంపిణీ చేసింది. నీట మునిగిన ఇళ్లు, వాహనాలు, వ్యాపార సముదాయాలు, పరిశ్రమలకు ప్రభుత్వం అదనంగా రూ.10,000ల నుంచి రూ.2 లక్షల వరకు పరిహారం అందించింది. ఆపరేషన్ బుడమేరు పేరుతో పరివాహక ప్రాంతవారికి ఇతర చోట్లకు తరలించి శాశ్వత పునరావాసం కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలకు శ్రీకారం చుట్టింది. బుడమేరుకు శాశ్వత పరిష్కారం దిశగా బుడమేరు వాగుపై డీపీఆర్ సిద్ధం చేశారు. కరకట్టలకు గండ్లు పూడ్చడం, కాలువ కట్టలు, మళ్లీ గండ్లు పడకుండా చేయడం, దెబ్బతిన్న రోడ్ల మరమ్మతుకు సంబంధించి కేంద్రంనుంచి గ్రాంటు రూపంలో నిధులు తెచ్చి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకున్నారు.

### 14 నెలల పాలనలో ప్రక్షాళన పూర్తి

జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో 20 శాతం పనులను కూడా పూర్తిచేయకుండా వదిలేశాడు. కనీసం రూపాయి కూడా బుడమేరు వాగు ప్రక్షాళన కోసం ఖర్చు చేయలేదు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల పాలనలోనే బుడమేరు పక్షాళనకు శ్రీకారం చుట్టింది. యుద్ధప్రాతిపదికన బుడమేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పూర్తిచేసింది. బుడమేరు వరద మళ్లింపు కాల్వ (బీడీసీ) ఎడమ కాల్వకట్టపై వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ నుంచి 3.85 కిలోమీటర్ల నుంచి 4.2 కిలోమీటర్ల వరకు సుమారు 365 మీటర్ల మేర ఈ వాల్ నిర్మాణాన్ని ప్రారంభించింది. రెండు నెలల్లో పూర్తిచేసి రికార్డు సృష్టించింది. 15 వేల క్యూసెక్కుల నీరు వచ్చినా తట్టుకునేలా ఈ వాల్ నిర్మించారు. బుడమేరు మరమ్మతులకు రూ.39.05 కోట్లు విడుదల చేసి పనులు... శాశ్వతంగా గోడ నిర్మాణానికి రూ.23 కోట్లు ఖర్చు చేసి పనులు పూర్తి చేసింది. ఈ నిధులతో 550 మీటర్ల మేర రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని మే 5న ప్రారంభించారు. తొలిదశగా 365 మీటర్ల రిటైనింగ్ వాల్‌ను పూర్తిచేశారు. 8.65 మీటర్ల ఎత్తు, 1.8 మీటర్ల వెడల్పుతో ఈ గోడ నిర్మించారు. అలాగే, శాంతినగర్ వంతెన నుంచి ఈలప్రోలు వంతెన వరకు లెఫ్ బండ్‌ను గ్రావెల్ రహదారిగా అభివృద్ధి చేయనున్నారు. శాంతినగర్–కవులూరు మధ్య శిథిలావస్థలో ఉన్న పాత వంతెనను తొలగించే పనులు ప్రారంభించారు. ఇప్పటికే రూ.1.8 కోట్లతో వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ ఆధునికీకరణ పనులు చేయించారు. రెగ్యులేటర్‌కు ఉన్న 12 గేట్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు. వరదల సమయంలో సులువుగా గేట్లు తెరుచుకునేలా ఈ పనులు జరిగాయి. బుడమేరు రిటైనింగ్ వాల్ ఫలితంగానే నేడు బుడమేరుకు వరద వచ్చినా ఎటువంటి భయం లేకుండా విజయవాడ నగర వాసులు దీమాగా ఉంటున్నారు. సీఎం చంద్రబాబు గారి పాలనలో విజయవాడ వాసులకు అభయం కల్పించారు.

### 40 వేల క్యూసెక్కులు వచ్చినా తట్టుకునేలా బుడమేరు గట్ల పటిష్టత

బుడమేరు డైవర్షన్ కెనాల్ సామర్థ్యం 17,500 క్యూసెక్కులుగా ఉంది. ఈ కారణంతో పాటు కట్టలు బలహీనంగా ఉండటం వల్ల సెప్టెంబరు వరదలకు బుడమేరుకు గండ్లు పడి విజయవాడను ముంచేసింది. కూటమి ప్రభుత్వం ఈ కాల్వ సామర్థ్యాన్ని 37,500 క్యూసెక్కులకు పెంచేలా అధాకారులు నివేదిక సిద్ధం చేశారు. బుడమేరు నుంచి వెళ్లే ప్రవాహ వేగాన్ని పెంచడంతో పాటు 40 వేల క్యూసెక్కులు వచ్చినా తట్టుకునేలా కట్టలను పటిష్ఠపరచాలని నిర్ణయించారు. బుడమేరుకు శాశ్వత వరద నివారణకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. బుడమేరు వరద పూర్తిస్థాయి నివారణకు రూ.3,250 కోట్లతో ప్రణాళికలు సిద్ధమయింది. ఎనికేపాడు నుంచి కొల్లేరు వరకు సాఫీగా వరద మళ్లింపునకు రూ.912 కోట్లతో అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు.

గత ఐదేళ్ల పాలనలో ఒక్క రూపాయి కూడా బుడమేరు వాగు ప్రక్షాళనకు ఖర్చు చేయకుండా... బుడమేరు వరదలకు కారణం టీడీపీ అంటూ వైసీపీ నాయకులు బురద జల్లుతున్నారు. 80 శాతం పూర్తయిన పనులలో మిగిలిన 20 శాతం పూర్తి చేసేందుకు వైసీపీకి చేతకాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన 14 నెలల్లోనే రూ.23 కోట్లు ఖర్చు చేసిన రిటైనింగ్ వాల్ నిర్మించి పూర్తి చేసింది. ఆ ఫలితమే నేడు వరదల నుంచి విజయవాడను కాపాడగలిగింది. నేడు బుడమేరుకు వరద వచ్చినా ఏలాంటి భయం లేకుండా విజయవాడ వాసులు ఉన్నారంటే అది ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, మంత్రి నిమ్మల రామానాయుడు గారు ప్రజలకు కల్పించిన భరోసానే. ఒక్క బుడమేరునే కాకుండా రాష్ట్రంలో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులకు, డ్రైయిన్ల మరమ్మతులకు నిధులు కేటాయించి మరమ్మతులు చేయించారు. నేడు లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా ఏ ప్రాంతం వరద ముంపునకు గురికాలేదు. ఏ ఒక్క కుటుంబం వరద వల్ల నష్టపోలేదు. ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి పాలనకు నిదర్శనం.

– ప్రవీణ్ బోయ,
టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# ఎవర్ గ్రీన్ సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు



సాలూరు, (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా సాలూరు మున్సిపాలిటీ 21వ వార్డులో కేక్ కటింగ్ చేసి, సీఎంకు శుభాకాంక్షలు తెలియజేశారు. 1995 సెప్టెంబర్ 1న తొలిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి, నేటి వరకు నాలుగుసార్లు సీఎం పదవిలో కొనసాగుతూ 14 ఏళ్లు 11 నెలలు (5,442 రోజులు) ప్రజాసేవలో అపారమైన కృషి చేసిన నాయకుడిగా నిలిచారని మంత్రి అన్నారు. హైదరాబాద్ రూపురేఖలు మార్చిన హైటెక్ సిటీ, సైబరాబాద్, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టులు ఆయన దూరదృష్టికి నిదర్శనమని గుర్తుచేశారు. నాడు హైదరాబాద్‌లో హైటెక్ సిటీ, నేడు అమరావతిలో క్వాంటం వ్యాలీ రూపకల్పన చేసిన నాయకుడు చంద్రబాబేనని అన్నారు. అలాగే 2024లో మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ అమరావతి, పోలవరం, విశాఖ, రాయలసీమ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. "మీ పరిపాలన దక్షత, క్రమశిక్షణ, నిబద్ధత, కృషి, అంకితభావం, పట్టుదల అన్ని తరాలకు ఆదర్శం. మీ నాయకత్వంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేయడం నాకు గర్వకారణం. మీకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను సార్" అని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. గుమడం గ్రామం (3వ వార్డ్)లో సంధ్యారాణి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రాధాన్యతగా తీసుకుని ప్రతి నెలా పెన్షన్లు ఇంటి ముంగిటనే అందించే విధంగా చర్యలు చేపట్టిందని తెలిపారు. గ్రామాల్లో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ చేరేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. పెన్షన్ల రూపంలో ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం వృద్ధులు, వికలాంగులు, విధవలు, ఇతర లబ్ధిదారులకు గొప్ప భరోసానిస్తోందని మంత్రి పేర్కొన్నారు.

# యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

## విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సంధ్యారాణి

సాలూరు, (చైతన్యరథం): మున్సిపాలిటీ 3వ వార్డ్‌లో స్వామి వివేకానంద విగ్రహాన్ని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత. ఆయన బోధనలు, ఆలోచనలు నేటి సమాజానికి దారిదీపంలాంటివని అన్నారు. యువత ఆయన ఆచరణలో పెట్టిన విలువలను అనుసరించి దేశ నిర్మాణంలో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.



# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు వరం



## పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్‌చంద్ర వెల్లడి

పార్వతీపురం, (చైతన్యరథం): చంద్రబాబు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు వరంని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. పార్వతీపురం పట్టణంలోని 19 వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర లబ్దిదారులకు సోమవారం పంపిణీ చేసారు. అధికారులు, టీడీపీ నాయకులతో కలిసి లబ్దిదారుల ఇళ్లకు వెల్లిన ఎమ్మెల్యే, పెన్షన్ దార్లను కలిసి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ మొత్తాన్ని వారికి అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలోను లేని విధ్ధగా పెద్దమొత్తంలో పెన్షన్లు అందచేస్తోందని తెలిపారు. ప్రతీ నెలా ఒకటో తేదీన అధికారులు ఇంటివద్దకే వచ్చి పెన్షన్లు అందించడం దేశంలో మొదటిసారి అని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్దులు, వికలాంగులు, వితంతువులకు కొండంత భరోసానిస్తున్నాయని వెల్లడించారు. ప్రజల కష్టాలు తెలిసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనని, సమాజంలో ప్రతీఒక్కరు ఎదగాలని నిరంతరం తపన పడుతుంటారని తెలిపారు. కాగా కొందరు పనిగట్టుకొని పెన్షన్లు తొలగిస్తున్నారంటూ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో పేదలకు ఆర్థిక ధీమా

## శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల, (చైతన్యరథం): మండలంలోని గుమ్మేపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్ డబ్బులు పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పింఛన్ల డబ్బులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ దేశంలోనే పింఛన్ల సంక్షేమ పథకానికి ఆద్యులు టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. దశాబ్దాల క్రితమే పేదలకు ఆర్థికంగా ఆదుకోవడమైనది. ఎన్టీఆర్ గారి తర్వాత పింఛన్ల ను రూ.200 నుండి రూ.2000 కు,రూ.3000 నుండి రూ.4000 కు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కిందన్నారు. అర్హులైన దివ్యాంగులందరికీ పింఛనుఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో నకిలీ సర్టిఫికెట్లతో దివ్యాంగ పెన్షన్లు పొందారని, అటువంటి పింఛన్ల తొలగింపుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అయితే కొన్ని కారణాలతో వెరిఫికేషన్లో అర్హులకు కూడా నోటీసులు రావడం బాధాకరమన్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అర్హులైన ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని, అర్హులైన అందరికీ దివ్యాంగ పింఛన్ ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు అర్హులైన వారందరికీ పింఛన్ల డబ్బులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద అనంతపురం జిల్లాలోనే మొట్టమొదటి ఆదర్శ గ్రామంగా ఎంపిక చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు మాట్లాడుతూ విద్యుత్ సరఫరా లో అంతరాయం, అధిక వ్యయం లేకుండా ప్రధానమంత్రి సోలార్ ఘర్ యోజన పథకం అమలును కేంద్రలోని కూటమి ప్రభుత్వం చేయడం చాలా ఉపయోగకరమైనదని పేర్కొన్నారు. దాదాపు కోటి రూపాయల వ్యయంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు గా గ్రామ పంచాయితీ లోని అన్ని ఇళ్లకు, విద్యుత్ వీధి దీపాలు, ప్రభుత్వ కార్యాలయాలు, అలాగే రాబోయే రోజుల్లో రైతులు వ్యవసాయం కోసం ఉపయోగించే విద్యుత్ మోటార్లుకు తదితర విద్యుత్ వినియోగం స్థానంలో సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసి 30 సంవత్సరాలు కావడంతో ఇదే రోజు ఈ చిన్న గ్రామంలో సోలార్ ప్రాజెక్టు ప్రారంభించడం కూడా చాలా సంతోషదాయకమని అన్నారు. నియోజకవర్గ పరిధిలో గుమ్మేపల్లి పంచాయితీ ని పైలట్ ప్రాజెక్టు గా ఎన్నిక చేసిన సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారికి, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, అలాగే ఎంపీ లక్ష్మీ నారాయణి, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీకి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.



# వ్యవసాయానికి సబ్సిడీపై డ్రోన్ల సరఫరా

## వైసీపీ నాయకులవి అవగాహన లేని మాటలు, సానివాడలో మ్యాజిక్ డ్రైన్ ప్రారంభించిన ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయానికి అన్ని విధాలుగా సాయమందిస్తూ రైతులకు అండగా ఉన్నామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. రూరల్ మండలంలోని సానివాడలో మ్యాజిక్ డ్రైన్ ట్రైన్ రన్ కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఇంకుడు గుయ్యలు మాదిరిగా మ్యాజిక్ ట్రైన్‌ను ప్రారంభించారు. రైతులకు కావలసిన వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై అందజేయడం జరుగుతుందని వివరించారు. అందులో భాగంగానే 10 లక్షల రూపాయలు విలువ చేసే డ్రోన్ లను సబ్సిడీపై 2 లక్షల అందిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రూరల్ మండలంలోని కిష్టప్పేట, తండెంవలస, సానివాడ ప్రాంతాల్లో మూడు డ్రోన్లను అందజేయడం జరిగిందని వివరించారు. డ్వాక్రా సంఘాల మహిళలకు డ్రోన్లను అందిస్తున్నామని, ఆసక్తి ఉన్న యువత కూడా డ్రోన్లను సబ్సిడీపై పొందవచ్చునని చెప్పారు. అలాగే మినీ ట్రాక్టర్లను, ఇతర వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై అందిస్తున్నట్లు చెప్పారు. యూరియా పై వైసీపీ నాయకులు అర్థరహితమైన వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. పంటల్లో ఎక్కువగా యూరియా వినియోగించడం వలన దీర్ఘకాలిక రోగాల బారిన పడుతున్నారని, కేంద్ర ప్రభుత్వం కూడా యూరియా వినియోగాన్ని తగ్గించిందన్నారు. యూరియా మన రాష్ట్రంలో తయారు కాదని విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తుందని చెప్పారు. వైసిపి నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, గత ఐదేళ్లలో రైతులను పూర్తిగా నమ్మించి మోసం చేసిందని చెప్పారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధికారులు,టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థను సక్రమంగా నడిపిందుకే స్మార్ట్ రేషన్‌కార్డులు

## జగ్గంపేట ఎమ్మెల్యే టీటీడీ బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట,( చైతన్యరథం): ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ప్రజల కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చే ప్రజా సంక్షేమ కోసం కృషి చేస్తున్నారని మెగా డీఎస్సీ, అన్నా క్యాంటీన్, దీపం పథకం, తల్లికి వందనం , అన్నదాత సుఖీభవ , స్త్రీ శక్తి ఇలా ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన రామవరం సచివాలయం1 వద్ద స్మార్ట్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చేతుల మీదుగా స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో పగడ్బందీగా స్మార్ట్ రేషన్ రూపకల్పన జరిగిందన్నారు.ఇప్పుడు వరకు ఉన్న రేషన్ కార్డులో ఆ కుటుంబానికి చెందిన సభ్యులందరితో ఫోటో ఉండేదని, ఇప్పుడు ఆ స్థానంలో కుటుంబ యజమాని ఫోటో ఉంటుందని తెలియజేశారు.స్మార్ట్ కార్డులు బ్యాంక్ డెబిట్ కార్డు ,ఏటీఎం తరహా ఉంటుందన్నారు .స్మార్ట్ ఈబిపాస్ మిషన్లను కూడా ప్రభుత్వం అందుబాటులోకి తేనున్నదిని ,ఇప్పుడున్న స్మార్ట్ కార్డులను ఈ యంత్రం ద్వారా స్వైప్ చేస్తే వివరాలు వస్తాయన్నారు.దీనివల్ల గతంలో యంత్రాలతో వచ్చిన సర్వర్ సమస్యలు ఉండవని తెలియజేశారు.సరుకులు తీసుకున్న వెంటనే రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి సమాచారం అందుతుందన్నారు.లబ్ధిదారుడు క్యూఆర్ కోడ్ స్కానింగ్ తో సరుకులు తీసుకున్న సమాచారం మొత్తం తెలుసుకోవచ్చాన్నారు. సందేహాల నివృత్తికి టోల్ ఫ్రీ నెంబర్ 1967లో సంప్రదించవచ్చని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు.తాజా పరిణామాలతో రేషన్ పంపిణీ వ్యవస్థ నూతన సాంకేతిక మార్పులతో అత్యంత పకడ్బందీగా అమలు జరుగుతుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీనుమణి బాబు, పోతుల మోహనరావు, బుర్రి సత్తిబాబు, పాండ్రంగి రాంబాబు, బసవ చిన్నబాబు, మండపాక అప్పన్న దొర, అధిక సంఖ్యలో కూటమి నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులతో అక్రమాలకు అడ్డుకట్ట



పెద్దాపురం, (చైతన్యరథం): ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు చెక్కు పెట్టేందుకే కూటమి ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. పెద్దాపురం నియోజకవర్గస్థాయి స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం పెద్దాపురం అంబేద్కర్ భవనంలో ఆర్డీఓ కె. శ్రీ రమణి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ ప్రభుత్వం దూరలోచన చేసి ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎక్కడ కూడా అవినీతి అక్రమాలు జరగకుండా సులభమైన పద్ధతిలో ఈ స్మార్ట్ కార్డులను తీసుకురావడం జరిగిందన్నారు. స్టేట్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ తుమ్మల పద్మజ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు మేలు చేసేందుకు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నాంన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, ఆర్డీఓ శ్రీ రమణి కూటమి నాయకులు ప్రసంగించారు. కార్యక్రమంలో తాహసిల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి, శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, అడబాల కుమార స్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, పాలకుర్తి శ్రీనివాసచార్యులు, తోటకూర శ్రీనివాసరావు, నూనె రామారావు ,మెయిళ్ళ కృష్ణమూర్తి, కొట్టెం శ్రీనివాసరావు, కందుల విశ్వేశ్వరరావు, నాని, రేలంగి వెంకట్రావు, జలధాని సుబ్రహ్మణ్యం, రండి సత్యనారాయణ, బేదంపూడి సత్తిబాబు, బేదంపూడి రాజు, మార్నింగ్ చిన్న, వీరబాబు, కురుపు రాజు తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# స్మార్ట్ గవర్నమెంట్... అద్భుతమైన ఆలోచన

## కాకినాడ శాసనసభ్యుడు వనమాడి కొండబాబు



కాకినాడ, (చైతన్యరథం): రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెడుతూ రేషన్ వ్యవస్థను ప్రక్షాళన చేసేలా లబ్ధిదారులకు స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. జగన్నాధపురం రజకల కమ్యూనిటీ హాల్ నందు సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ రైజ్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ ఇది తమ కూటమి ప్రభుత్వానికి వచ్చిన స్మార్ట్ ఆలోచన అని, గతంలో మాదిరిగా పెద్ద పుస్తకాల వలే కాకుండా ఏటిఎం, ఆధార్ కార్డుల తరహాలో రాజముద్రతో పాటు లబ్ధిదారుడు చిత్రం ఉండే విధంగా స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తున్నామని అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఈ స్మార్ట్ రైస్ కార్డులను రూపొందించడం జరుగుతుందని, సదరు కార్డుపై ముద్రించిన క్యూఆర్ కోడ్ను స్కాన్ చేస్తే కుటుంబ సభ్యుల వివరాలు, ఈకేవైసీ స్థితి, రేషన్ సరుకుల వివరాలు, కేటాయించిన పరిమాణం, రేషన్ పొందిన స్థితి, డిపో వివరాలు తెలుస్తాయని, అంతే కాకుండా రాష్ట్రంలో ఎక్కడి వారైనా ఎక్కడి నుంచైనా రేషన్ తీసుకునే సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కూడా త్వరలో అర్హులందరికీ కొత్త కార్డులు అందజేయడం జరుగుతుందని, గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని, వైకాపా జారీ చేసిన రేషన్ కార్డుల్లో వారు ఫొటోలు ముద్రించుకున్నారని, కూటమి ప్రభుత్వం ప్రభుత్వ రాజముద్ర, లబ్ధిదారుల ఫొటోలను మాత్రమే ముద్రించిందని అన్నారు. మండల రెవెన్యూ అధికారి జితేంద్ర, సూపర్నెంటెండెంట్ కృష్ణకుమారి, శ్రీనివాస్, అనిల్ కుమార్, కూటమి నాయకులు మల్లిపూడి వీరు, పసగడుగుల శేషగిరిరావు, కొక్కలగడ్డ గంగరాజు, మండపాక దుర్గాప్రసాద్, గొరుసు వెంకట దుర్గారావు, బూడి ప్రకాష్, తెప్పల రామలింగేశ్వరరావు, ఇమామ్ సాహెబ్, సంఘాని సత్యం, షేక్ అన్వర్, తాడిచర్ల వెంకటేశ్వరరావు, ఆయేషా బేగం, మనోహర్ గుప్త, దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త తరాన్ని రాజకీయాలకు పరిచయం చేసిన సీఎం చంద్రబాబు

## హైదరాబాద్ కు మైక్రోసాఫ్ట్ లా విశాఖకు గూగుల్ గేమ్ చేంజర్

## నేనూ ఆయన ప్రొడక్టే, భీమిలి ఎమ్మెల్యే గంటా



విశాఖపట్నం, (చైతన్యరథం): కొత్త తరాన్ని రాజకీయాల్లోకి తీసుకువచ్చి నాయకులుగా తీర్చి దిద్దిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి దక్కుతుందని, తాను కూడా ఆయన ప్రొడక్టేనని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు.ఎంవీపీ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంస్కరణలకు కొత్త భాష్యం చెప్పి పాలనను ప్రజలకు చేరువ చేసిన చంద్రబాబు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. తిరుపతి సమీపంలోని చిన్న గ్రామంలో జన్మించిన చంద్రబాబు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకపోయినప్పటికీ విద్యార్థి సంఘం నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా అంచెలంచెలుగా ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నారని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు రెండు సార్లు.. విభజిత ఆంధ్రప్రదేశ్ కు రెండు సార్లు.. మొత్తం 5,442 రోజుల పాటు బాధ్యతలు నిర్వర్తించిన ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించారన్నారు. 1978 మార్చి 15 వ తేదీన ఎమ్మెల్యేగా ప్రస్థానం ప్రారంభించి 1980 అక్టోబర్ 11 న మంత్రిగా ప్రమాణం చేశారని పేర్కొన్నారు. నాదెండ్ల భాస్కరరావు సంక్షోభంలో ట్రబుల్ షూటర్ గా పార్టీలోని ఎమ్మెల్యేలను నడిపించిన తీరు చంద్రబాబు నాయకత్వ పటిమకు నిదర్శనమన్నారు. 1999 నుంచి 2004 మధ్యలో కీలక అంశాలపై నిర్ణయం కోసం ప్రధానులుగా పని చేసిన దేవెగౌడ, ఐ.కె.గుజ్రాల్ సహా ఢిల్లీ పెద్దలు చంద్రబాబు కోసం ఎదురు చూడడం ఆ సమయంలో ఎంపీగా ఉన్న తనకు తెలుసునని చెప్పారు. హైటెక్ సిటీకి శ్రీకారం చుట్టిన చంద్రబాబు మైక్రోసాఫ్ట్ తీసుకురావడం హైదరాబాద్ ఐటీకి గేమ్ చేంజర్ అని.. ఇప్పుడు విశాఖలో 6 బిలియన్ డాలర్లతో ఏర్పాటు కానున్న గూగుల్ డేటా సెంటర్ కూడా అలాంటి గేమ్ చేంజర్ కానుందన్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు, 5 వేల ఎకరాల్లో శంషాబాద్ ఎయిర్ పోర్టు, కరోనా వ్యాక్సిన్ ఉత్పత్తి చేసిన జీనోమ్ వ్యాలీ చంద్రబాబు దూరదృష్టికి ఉదాహరణలుగా అభివర్ణించారు. అయిదేళ్ల పాలనలో వైసీపీ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చగా.. ఏడాది కాలంలో ఆంధ్రప్రదేశ్ ను అత్యున్నత స్థాయికి తీసుకు వెళ్లాలన్నారు.

### దివ్యాంగుల పెన్షన్ రూ.6 వేలు చేసింది బాబే

రూ.500 ఉన్న దివ్యాంగుల పెన్షన్ ను రూ.3 వేలు చేసింది.. ఇప్పుడు రూ.6 వేలకు పెంచింది చంద్రబాబేనని గంటా గుర్తు చేశారు. ఆర్థికంగా పటిష్టమైన మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు వంటి రాష్ట్రాలను మించి రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకూ పెన్షన్లు అందిస్తున్నామని వెల్లడించారు. సంక్షేమంతోనే ప్రభుత్వ పాత్ర పూర్తవదని.. పెట్టుబడుల ఆకర్షణతో సంపద సృష్టించే దిశగా ఆంధ్రప్రదేశ్ ను తీసుకువెళ్తున్నారని ప్రశంసించారు. విశాఖకు టీసీఎస్, అదానీ డేటా సెంటర్, కాగ్నిజెంట్, సత్వా, సిఫీ వంటి అంతర్జాతీయ కంపెనీలు రావడం వెనుక చంద్రబాబు కృషి ఎంతో ఉందన్నారు. విశాఖలో అయిదు నక్షత్రాల హోటల్స్ 6 ఏర్పాటు కానున్నాయని, భోగాపురం ఎయిర్ పోర్టు అందుబాటులోకి



వచ్చాక విశాఖ పరిసరాల అభివృద్ధి శరవేగాన్ని అందుకుంటుందని అంచనా వేశారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ కూటమి ప్రభుత్వం విజయవంతంగా ముందుకు వెళ్తుండటంతో జగన్మోహన్ రెడ్డి ఫ్రస్టేషన్ పీక్స్ కు వెళ్లిపోయి.. మతి లేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. మునిగిపోయిన వైసీపీ పార్టీ నాయకులు జనసేన, బీజేపీల వైపు వెళ్ళిపోతున్నారని వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి సభలకు జనం రాకపోవడంతో గ్రాఫిక్స్ తో జిమ్మిక్కులు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

### కేక్ కట్ చేసిన గంటా

“ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 30 ఏళ్లు” ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, పీవీ నరసింహం, పిల్లా మంగమ్మ, మొల్లి హేమలత, టీడీపీ నాయకులు గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, గాడు అప్పలనాయుడు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డీ నీ వైఖరి మార్చుకో : యార్లగడ్డ హితవు

## ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం, అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా క్రమం తప్పకుండా అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతూ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్న చంద్రబాబు నాయుడుని చూసి జగన్మోహన్ రెడ్డి తన వైఖరి ని మార్చుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హితవు పలికారు. విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలో సోమవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. నెహ్రూ నగర్ లో కోటి రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన సిమెంటు రహదారి, సీసీ డ్రైన్లను మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావుతో కలసి యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ మొదటిసారి ముఖ్యమంత్రి పదవిని స్వీకరించి 30 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాలపాటు పనిచేసిన చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో సైతం 15 ఏళ్ల పాటు క్రమం తప్పకుండా అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారపార్టీ ఎమ్మెల్యేల అవమానాలను సైతం భరిస్తూ ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రజల పక్షాన నిలబడ్డారని వివరించారు. అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన జగన్మోహన్ రెడ్డి వైనాట్ 175 అంటూ మితిమీరిన ఆత్మవిశ్వాసంతో ప్రగల్బాలు పలకగా ఆయన పాలనతో విసుగెత్తిపోయిన ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. వైసీపీ నుంచి 11 మంది ఎమ్మెల్యేలను ప్రజలు గెలిపిస్తే వారంతా అసెంబ్లీకి రాకుండా ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈనెల 18వ తేదీ నుంచి జరుగనున్న అసెంబ్లీ సమావేశాలకు జగన్ మోహన్ రెడ్డి తో పాటు వైసీపీ ఎమ్మెల్యేలు అందరు హాజరు కావాలని యార్లగడ్డ కోరారు. అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలను ప్రస్తావించాలని ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు సూచించారు. అసెంబ్లీకి రాని మాజీ ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో మిగిలిపోతారేమోనని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పరిపాలన దక్షతతో రాష్ట్రంలో సంపద సృష్టించడం ద్వారా సంక్షేమ పథకాల అమలు చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర బడ్జెట్ రూ. 35 వేల కోట్లు ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు అంకురార్పణ చేసిన చంద్రబాబు ఇప్పుడు బడ్జెట్ 3.60లక్షలకోట్లుకు చేర్చి రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. గత ఏడాది విజయవాడ సింగ్ నగర్ లో బుడమేరు వరదలు వచ్చినప్పుడు టిడిపి ఎమ్మెల్యేలు అందరూ వరద సహాయ చర్యలు పాల్గొంటే వైసీపీ నుంచి ఎమ్మెల్యే గా పోటీ చేసిన ఒక్కరు కూడా కనీసం ప్రజలను పలకరించిన పాపాన పోలేదని ధ్వజమెత్తారు. పది రోజులు పాటు ఎమ్మెల్యేలు అందరూ వరద సహాయ చర్యలు పాల్గొన్నారని ఆనాటి దినపత్రికలు మీడియా చానల్స్ చూస్తే విషయం అవగతమవుతుందని తెలిపారు. అధికారం పోవడంతో వైసిపి నాయకులు ఆకులు చావాకులు పేలుతున్నారని వారు నోటిని అదుపులో పెట్టుకోకపోతే ఈసారి సింగల్ డిజిట్ కే పరిమితం కాక తప్పదని ఈ సందర్భంగా యార్లగడ్డ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసయ్య, మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, గూడపాటి తులసి మోహన్,దయ్యాల రాజేశ్వరరావు టిడిపి నాయకులు చిరుమామిళ్ల సూర్యం, ఆళ్ల గోపాలకృష్ణ, మూల్పూరి సాయి కళ్యాణి, బండి వెంకట్రావు, మానేపూడి సాంబశివరావు, యోగేంద్ర, మాదల నాని బాబు, గండికోట సీతయ్య తదితరులు పాల్గొన్నారు.





# పండగలా పింఛన్ల పంపిణీ

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

సర్వేపల్లి, (చైతన్యరథం): ప్రతి నెలా 1వ తేదీన పింఛన్ల పంపిణీ పండగ వాతావరణంలో జరగడం సంతోషం గా ఉందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఉదయం 11 గంటల లోపే దాదాపు పింఛన్ల ప్రక్రియ పూర్తవుతోందన్నారు. రూ.4 వేలు, రూ.6 వేలు, రూ.15 వేలు చొప్పున లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేస్తోందన్నారు. భారతదేశంలో ఈ స్థాయిలో సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే అని పేర్కొన్నారు. రూ.4 వేలలో రూ.2870 తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనా కాలంలో పెంచినదే ఎన్టీఆర్ మొదట రూ.30తో సామాజిక పింఛన్ ప్రారంభించారన్నారు. ఆ తర్వాత చంద్రబాబు నాయుడు రూ.70కి, రూ.2 వేలకు, ఇప్పుడు రూ.4 వేలకు పెంచి ఇస్తున్నారన్నారు. రూ.2 వేలు నుంచి రూ3 వేలకు పెంచడానికి జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఐదేళ్లు పట్టిందన్నారు. ఏటా రూ.250 వాయిదాల పద్ధతిలో పెంచుకుంటూ పోయారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే హామీ ఇచ్చిన రోజు నుంచే పింఛన్ పెంపును అమలులోకి తెస్తూ రూ.4 వేలు ఇస్తోందనన్నారు. హైదరాబాద్ లాంటి అత్యధిక రెవెన్యూ ఇచ్చే నగరమున్న తెలంగాణ రాష్ట్రంలోనూ రూ.2500 మాత్రమే ఇస్తున్నారుబీహార్‌లో రూ.1100, ఇతర రాష్ట్రాల్లోనూ రూ.1000, రూ.1500 లోపే పింఛన్ గా అందుతోందన్నారు. వృద్ధులు వితంతువులకు ఏడాదికి రూ.48 వేలు, దివ్యాంగులకు రూ.72 వేలు, మంచానికి పరిమితమై వారికి రూ.1.80 లక్షల చొప్పున పింఛన్ అందుతోందన్నారు. ఏటా రూ.33 వేల కోట్లను కూటమి ప్రభుత్వం పింఛన్ల కోసం ఖర్చు చేస్తోందిదన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అందరికీ లబ్ధి చేకూరుతోందన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారన్నారు. దీపం పథకం ద్వారా ఏడాదికి రూ.2700 విలువైన 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పొందుతున్నారన్నారు. ఇంత చేస్తున్నా వైసీపీ నేతలు.దుష్ప్రచారాలతో తమ నైజాన్ని బయటపెట్టుకుంటున్నారన్నారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా పింఛన్లు అందిస్తున్నా, లబ్ధిదారులు అన్ని పథకాలు పొందుతున్నా బ్లూమీడియాలో ఇష్టమొచ్చినట్టు రాసుకుంటున్నారన్నారు.



# చంద్రబాబు సారథ్యంలోనే రాష్ట్రం సుభిక్షం



కడప, చైతన్యరథం): నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలియజేశారు. 1995లో తొలిసారి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ప్రజాసేవలోకి అడుగుపెట్టిన నారా చంద్రబాబు నాయుడు ఈ రోజు మూడు దశాబ్దాలను పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సరిగ్గా 30 సంవత్సరాల క్రితం ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు నాయుడు దూరదృష్టి కలిగిన నాయకుడన్నారు. రాబోయే 50 సంవత్సరాల అభివృద్ధి అవసరాలను ముందుగానే ఊహించి, బాటలు వేసిన నాయకుడన్నారు. ఆయన వల్లే హైదరాబాద్ అంటే అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్, సైబరాబాద్, హైటెక్ సిటీ గుర్తుకు వస్తాయన్నారు. పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని నిర్మాణం ఆయన సంకల్పానికి నిదర్శనం" అని పేర్కొన్నారు."చంద్రబాబు నాయుడు అంటే దేశానికి, ప్రపంచానికి తెలిసిన పేరన్నారు. రాబోయే రోజుల్లో అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి చేసి, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడం ఆయన సంకల్పం. భవిష్యత్తులో కూడా యువతకు మార్గదర్శకుడిగా నిలిచే చంద్రబాబు ఎల్లప్పుడూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తారన్నారు. ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి, ఇంకా ఎన్నో విజయాలు సాధించేలా దీవించాలి" అని అన్నారు. "ఆ రోజు నుంచి నేటి వరకు సమైక్య ఆంధ్రప్రదేశ్ కాలం నుండి నవ్యాంధ్ర ప్రదేశ్ వరకు అభివృద్ధి నిర్మాణం, సాంకేతిక విప్లవం, మహిళల సాధికారత, రైతు సంక్షేమం, యువత ఉపాధి, ప్రతి రంగంలోనూ చంద్రబాబు ముద్ర ఉందన్నారు. ప్రజాస్వామ్యం, అభివృద్ధి, సంక్షేమం అనే మూడు స్తంభాలపై రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న నాయకుడికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మరింత బలంగా, అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది" అని శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

## పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ

నెల్లూరు, (చైతన్యరథం): ఆర్థిక పరిస్థితి బాగాలేని నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ భరోసాగా నిలుస్తుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. సోమవారం నెల్లూరు సిటీ నియోజక వర్గంలోని 47 మంది పేదలకు 49,37,357 రూపాయల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను క్యాంపు కార్యాలయంలో మంత్రి పంపిణీ చేశారు. ప్రభుత్వం ద్వారా సహాయం అందుకున్న లబ్ధిదారులు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేని వారికి సీఎం సహాయనిధి సంజీవినిలా నిలుస్తోందన్నారు. పరిస్థితి బాగోలేక సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఎవరు దరఖాస్తు చేసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా నెల్లూరు సిటీ నియోజక వర్గంలోనే ఏడాదిన్నర కాలంలో 183 మందికి 2 కోట్ల 15 లక్షల రూపాయల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు మంత్రి చెప్పారు. పేదలకు సీఎం ఆర్ ఎఫ్ ద్వారా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ కొట్టాయని హర్షం వ్యక్తం చేశారు.పరిశ్రమలు నెలకొల్పేందుకు సీఎం చంద్రబాబు, యువనేత లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రజలకు ఏమి కావాలో అది చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి నారాయణ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ,మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, కార్పొరేటర్లు,డివిజన్ ప్రెసిడెంట్లు టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు





# సంపద సృష్టికర్త, అభివృద్ధికి ప్రదాత సీఎం చంద్రబాబు

## కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తొలిసారిగా ముఖ్యమంత్రి పదవి చేపట్టి నేటికీ 30ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా చంద్రబాబునాయుడుకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేశారు.. దేశంలోనే తొలిసారిగా డ్వాక్రా సంఘాలను ప్రవేశపెట్టి లక్షలాది మహిళలకు ఆర్థిక బలం కల్పించారన్నారు. కట్టెల పొయ్యి సమస్యను తొలగించి, "దీపం పథకం" ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందించి వంటింటి మహిళలకు ఊరట కలిగించారన్నారు. బీసీల కోసం ఆదరణ పథకం, ఎస్సీల రక్షణ కోసం పున్నయ్య కమిషన్ సూచనలు అమలు, మైనార్టీల కోసం ప్రత్యేక సంక్షేమ చర్యలు చేపట్టి ప్రతి వర్గానికి అండగా నిలిచారు. ప్రతి ఇంటికి విద్యుత్ చేరేలా విప్లవాత్మక మార్పులు చేశారన్నారు. దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ విమానాశ్రయం నిర్మాణం, టెలికాం రంగంలో కీలక మార్పులు చేసి ఆధునికతకు శ్రీకారం చుట్టారన్నారు. నేషనల్ హైవేలు, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ మోడల్ ద్వారా రోడ్ల విస్తరణ చేసి రవాణా వ్యవస్థను బలోపేతం చేశారన్నారు. హైదరాబాద్‌ను సైబరాబాద్‌గా తీర్చిదిద్దుతూ, హైటెక్ సిటీ ద్వారా ప్రపంచ స్థాయి ఐటీ విప్లవానికి నాంది పలికారని గుర్తు చేశారు. విజన్ 2020 ద్వారా రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించి, విద్య, ఉపాధి రంగాల్లో సంచలన మార్పులు తీసుకొచ్చారన్నారు. ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల పెంపుతో రైతు బిడ్డలకు ప్రపంచవ్యాప్త అవకాశాలు కల్పించారన్నారు. ఈ-గవర్నెన్స్, ఈ-సేవ ద్వారా ప్రభుత్వాన్ని డిజిటల్‌గా ప్రజల గడపకు చేర్చారన్నారు.

పేదల కోసం అన్న క్యాంటీన్ ప్రారంభించి 5 రూపాయలకే భోజనం అందించారన్నారన్నారు. రైతుల కోసం డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ, నదుల అనుసంధానం ద్వారా సాగునీరు, తాగునీటి అవసరాలకు అండగా నిలిచారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసి సామాజిక న్యాయం సాధించారు. రాష్ట్ర విభజన అనంతరం తొలి ముఖ్యమంత్రిగా అమరావతి రాజధాని కలను ఆవిష్కరించారు. పేదరిక నిర్మూలనలో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ మోడల్‌కు శ్రీకారం చుట్టి, ప్రజల జీవన ప్రమాణాలను పెంచే దిశగా కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక పాల్గొన్నారు. విజన్ 2020 ద్వారా రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను నిర్ధేశించి, విద్య, ఉపాధి రంగాల్లో సంచలన మార్పులు తీసుకొచ్చారు. ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల పెంపుతో రైతు బిడ్డలకు ప్రపంచవ్యాప్త అవకాశాలు కల్పించారు. ఈ-గవర్నెన్స్, ఈ-సేవ ద్వారా ప్రభుత్వాన్ని డిజిటల్‌గా ప్రజల గడపకు చేర్చారు.

పేదల కోసం అన్న క్యాంటీన్ ప్రారంభించి 5 రూపాయలకే భోజనం అందించారు. రైతుల కోసం డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ, నదుల అనుసంధానం ద్వారా సాగునీరు, తాగునీటి అవసరాలకు అండగా నిలిచారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసి సామాజిక న్యాయం సాధించారన్నారు. రాష్ట్ర విభజన అనంతరం తొలి ముఖ్యమంత్రిగా అమరావతి రాజధాని కలను ఆవిష్కరించారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక పాల్గొన్నారు.



# తాగునీటి సమస్యను పరిష్కరిస్తా

## ఒకే రోజు 4 నూతన డీప్ బోర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు, (చైతన్యరథం): పట్టణంలో నీటి సమస్య పరిష్కారానికి కూటమి ప్రభుత్వం తొలి అడుగు వేసింది. రూ. 70 లక్షల రూపాయలతో త్రాగునీటి సమస్య పరిష్కారానికి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా పట్టణంలో సోమవారం ఉదయం ఒంగోలు రోడ్డు కరెంట్ ఆఫీస్ సమీపంలో, పీఆర్ కాలనీ, నల్లబండబజారు ప్రాంతాల్లో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి 4 నూతన మంచినీటి బోర్లను ప్రారంభించారు. గిద్దలూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఇచ్చిన హామీలన్నిటినీ ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకు దూసుకుపోతుందన్నారు. గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలో నీటి సమస్య పరిష్కారానికి మొత్తం 16 బోర్లు, రెండు పైప్లైన్లు వేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు పట్టణంలో ప్రతి సమస్యను పరిష్కారం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య కమిషనర్ ఇ.వి రమణబాబు, ఏఈ లు రవీంద్రా, ఫోర్షియా, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, పట్టణ నాయకులు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# సంక్షోభంలోనూ సంక్షేమం సీఎం చంద్రబాబు చలవే

## పెన్షన్లు పంపిణీ చేసిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, (చైతన్యరథం): సంక్షోభంలోనూ ప్రజలకు, సంక్షేమాన్ని అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెలా ఒకటవ తేదీనే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరుగుతోందన్నారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం గిద్దలూరు పట్టణంలోని నల్లబండబజారు, 17, 18 వార్డులలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గారు ఇంటింటికీ తిరిగి, లబ్దిదారులకు పింఛన్లు అందించారు. గత 5 ఏళ్లు జగన్ మోహన్ రెడ్డి పెన్షనర్లను దారుణంగా మోసం చేశారన్నారు. రూ.1000/- పెంచేందుకు జగన్ రెడ్డికి నాలుగేళ్లు పట్టిందని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో రూ.1000/- పెంచిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. ప్రతి నెల 1వ తేదీనే వృద్ధులకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ. 6 వేలు, పూర్తి స్థాయి దివ్యాంగులకు రూ. 15 వేలు పంపిణీ చేస్తూ దేశంలోనే అత్యధికంగా సామాజిక పెన్షన్లు అందిస్తున్న అతి పెద్ద సంక్షేమ రాష్ట్రంగా మన ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. ఇది పేదల ప్రభుత్వం, పేదల జీవితాల్లో వెలుగులు నింపే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, మున్సిపల్ కమిషనర్ ఈ.వి రమణ బాబు, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా స్త్రీ శక్తి విజయోత్సవ సభ

సంతనూతలపాడు, (చైతన్యరథం): నియోజకవర్గ స్థాయి స్త్రీ శక్తీ విజయోత్సవ సభలో సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యుడు విజయ్‌కుమార్ పాల్గొన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళలతో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వెలుగు ద్వారా 91 స్వయం సహాయక సంఘాలకు 15 కోట్ల 85 లక్షల రూపాయల బ్యాంకు రుణాల చెక్కును ఎమ్మెల్యే సంఘాల మహిళలకు అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కొలచనకోట గ్రామ మాజీ సర్పంచ్ శివమ్మ గారికి ఎమ్మెల్యే గారు 50 వేల రూపాయలను ఆర్థిక సహాయం చేసారు. ఈ విజయోత్సవ సభ కార్యక్రమంలో రాష్ట్ర,నియోజకవర్గ ముఖ్య మహిళా నాయకురాల్లు, మండల, గ్రామ మహిళలు, భారీగా పాల్గొన్నారు.



# సకాలంలో పింఛన్ల పంపిణీతో పండగే

## ఇంటింటికీ వెళ్లి అందజేసిన రాష్ట్ర యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన గొల్ల నరసింహయాదవ్



తిరుపతి, (చైతన్యరథం): ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతీ నెలా పింఛన్లు సకాలంలో లబ్ధిదారులకు అందించడం ప్రజలకు సంతోషం కలిగిస్తోందని ఆంధ్ర రాష్ట్ర యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్, నరసింహ యాదవ్ అన్నారు. తిరుపతి నియోజకవర్గంలోని 2, 12, 15, 19 డివిజన్లలో గొల్ల నరసింహ యాదవ్ స్వయంగా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. నరసింహ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ, ప్రతి నెలా 1వ తేదీన పింఛన్ల పంపిణీ పండగలా జరుగుతోందన్నారు. రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకు పింఛన్లు అందజేస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇలాంటి స్థాయిలో పింఛన్లు ఇవ్వడం లేదన్నారు. ఎన్టీఆర్ ప్రారంభించిన రూ.30 నుండి, చంద్రబాబు నాయుడు రూ.4 వేల వరకు పెంచిన ఈ పింఛన్లు కూటమి ప్రభుత్వం హామీ మేరకు ఇప్పటికీ అందజేస్తోందన్నారు. అవసరమైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, మంచానికి పరిమితమైన వారు భారీగా లబ్ధిపొందుతున్నారన్నారు. వైసీపీ నేతలు ఇలాంటి ప్రభుత్వ పనులపై దుష్ప్రచారాలు చేస్తుండటం దురదృష్టకరమన్నారు. నిజాలను ప్రజలకు తెలియజేయడమే ప్రస్తుత ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, ఇతర స్థానిక నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# టీడీపీ యూనిట్ ఇన్చార్జి వలేటి మృతికి సంతాపం

## కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, చైతన్యరథం): గత రాత్రి ముండ్లమూరు మండలం, ఉల్లగళ్లుగ్రామంలో వినాయక నిమజ్జనం సందర్భంగా టీడీపీ యూనిట్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు మృతి చెందిన విషయం తెలుసుకున్న దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ సోమవారం ఉల్లగళ్లు గ్రామానికి వెళ్లి వెంకటేశ్వర్లు భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలియజేసారు. మండల టీడీపీ అధ్యక్షుడు కూరపాటి శ్రీను, మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు, ఉల్లగళ్లు గ్రామ టీడీపీ నాయకులు, కూటమి శ్రేణులు ఉన్నారు.



# 10న సీఎం చంద్రబాబు అనంతకు రాక

**జిల్లా పర్యటనపై జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి టీజీ భరత్, పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం**



అనంతపురం, (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటన సందర్భంగా అనంతపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవిత ,ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ఉమ్మడి అనంతపురం జిల్లాకు టీడీపీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలసి ఎమ్మెల్యేలు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు సహచర ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుబాటి ప్రసాద్, ఎమ్మెస్ రాజు, కందికుంట వెంకటప్రసాద్, గుమ్మనూరు జయరాం, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, టిడిపి ఉమ్మడి జిల్లాల టీడీపీ నాయకులు రవీంద్ర (నాని) ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, మీడియా కోఆర్డినేటర్ బీవీ వెంకటరాముడు, టీడీపీ జిల్లా అధ్యక్షులు అంజనప్ప, వెంకట శివుడు యాదవ్ ,జిల్లా ప్రజా ప్రతినిధులు ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ వెంకటేష్,కూటమి పార్టీల నాయకులు జనసేన నాయకులు అహుడా చైర్మెన్ టి సి వరుణ్, జన సేన నాయకులు పత్తి చంద్రశేఖర్, బిజెపి జిల్లా అధ్యక్షుడు కురుబ రాజేష్ ,బీజేపీ నాయకులు సందిరెడ్డి శ్రీనివాసులు, చిరంజీవి రెడ్డి, చిలకం మధుసూదన రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు రాక సందర్భంగా వేదిక ఏర్పాట్లను, పార్కింగ్ స్థలాలను, సమావేశపు ప్రాంతాన్ని అనంతపురం సమీపంలోని అయ్యప్ప గుడి సమీపంలో మంత్రులతో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు ఎంపీ ప్రజాప్రతినిధులతో కలిసి స్థల పరిశీలన చేశారు.

# "నారా చంద్రబాబు నాయుడు అను నేను"



పుట్టపర్తి, (చైతన్యరథం): విజనరీ లీడర్ నవ్యాంధ్ర సృష్టి కర్త రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలిసారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మొదటిసారి పదవీ బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, పుట్టపర్తిలోని స్రీ శక్తి సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళల సమక్షంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, వెలుగు పీడీ నరసయ్య , ఆర్డీవో సువర్ణ, ఆర్టీసీ డిఎం వినాయకుల్లా, డిపిఎం పద్మావతి, అరుణ, ఏపీఎం పద్మావతి తదితరులు.

# సీఎం చంద్రబాబుతో పని చేయడం అదృష్టం

**గురుతుల్యులుగా ఆయనను చూసి ఎన్నో నేర్చుకున్నాం : ఎమ్మెల్యే పరిటాల సునీత**

**సీఎంగా చంద్రబాబు 30ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు**



రాప్తాడు, (చైతన్యరథం): చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తాను ఐదేళ్ల పాటు మంత్రిగా పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసి మూడు దశాబ్దాలైన సందర్భంగా ఆమె అనంతపురంలో సంబరాలు చేసుకున్నారు. తన క్యాంపు కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు సీఎంగా తొలిసారి బాధ్యతలు చేపట్టి నేటితో 30 ఏళ్లు పూర్తైందని.. తెలుగు నేలపై 4 సార్లు సీఎంగా పనిచేసిన ఏకైక నాయకుడు చంద్రబాబు అన్నారు. ఇది రానున్న రోజుల్లో ఎవరూ సాధించలేని ఘనత అన్నారు. తన జీవితంలో ఎన్నో సంక్షోభాలు, అవరోధాలు ఎదుర్కొని నిలబడ్డారని.. పార్టీ కూడా ఎన్నో సంక్షోభాలు చూసినా ఆయన చాణిక్యతతో మళ్లీ విజయాల్ని అందించారన్నారు. హైదరాబాద్ లాంటి మహానగరానికి అంత కీర్తి ఉందంటే అది చంద్రబాబు ఘనతేనన్నారు. ఆరోజు హైటెక్ సిటి నిర్మించకపోయి ఉంటే.. హైదరాబాద్ పరిస్థితి మరోలా ఉండేదన్నారు. మొదటి నుంచి యువత కొత్త మార్గంలో వెళ్లేలా చూస్తున్న నాయకుడు చంద్రబాబు అన్నారు. చిన్నపిల్లాడి దగ్గర నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ చంద్రబాబే స్ఫూర్తిగా ఉంటారన్నారు. టెక్నాలజీతో ఏమైనా సాధించవచ్చని మొదటి నుంచి నమ్మారని.. ఇప్పుడు వ్యవసాయంలోకి కూడా టెక్నాలజీని తీసుకొచ్చి కొంత పుంతలు తొక్కిస్తున్నారన్నారు. ఆ రోజు డ్రిప్పు, స్ప్రింక్లర్లను రాష్ట్రానికి పరిచయం చేశారని.. ఇప్పుడు డ్రోన్ ల ద్వారా పిచికారి చేసే విధానాన్ని తీసుకొచ్చారన్నారు. ఇలా అనేక నిర్ణయాలు, అంశాలు ఆయన నుంచి స్ఫూర్తి పొందానన్నారు. తనను రాజకీయంగా ప్రోత్సహించిన ఆయన ఏ కష్టం వచ్చినా వెన్నంటే నిలిచారన్నారు. రాజకీయాల్లో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాకు గురువు లాంటి వారని ఎమ్మెల్యే అన్నారు.

### వెలుగోడు బంగ్లా ఆవరణంలో వేడుకలు

శ్రీశైలం, (చైతన్యరథం): ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై భారీ కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లుగా సంపద సృష్టి, సంస్కరణలు, దార్శనికత, అభివృద్ధి, ఆత్మవిశ్వాసం అన్న పదాలకు నిర్వచనంగా చంద్రబాబు నాయుడు నిలిచి తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసారన్నారు. దేశాధినేతలు, ప్రజలందరూ మెచ్చిన నాయకుడు చంద్రబాబు, దేశంలో ఐటీ విప్లవం, సైబరాబాద్ అభివృద్ధితో యువతకు భవిష్యత్తునిచ్చారన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ.. దేశంలోనే సూపర్ హిట్‌గా నిలిచారన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# విజనరీ సీఎం చంద్రబాబుకు జేజేలు

**కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్న టీడీపీ ప్రజాప్రతినిధులు**

అనంతపురం, (చైతన్యరథం): నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మొదటిసారి పదవీ బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, అనంతపురంలోని అతిథి గృహంలో కేక్ కట్ చేసి విజనరీ నేతకు అభినందనలు తెలియజేశారు. అనంతరం సెప్టెంబర్ 10న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటన సందర్భంగా సభా స్థలాన్ని జిల్లా ఇన్చార్జ్ మంత్రి టీజీ భరత్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులతో కలిసి పరిశీలించారు.

# పెన్షన్లు పంచుదాం రండి

**కార్యక్రమంలో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

కొత్త చెరువు, (చైతన్యరథం): ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండలం కొడవగానిపల్లి ఎస్సీ కాలనీలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతులమీదుగా సోమవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ,పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. దేశంలోని అత్యధిక పెన్షన్ అందజేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. కొడవగానిపల్లిలో 10 ఏళ్ల దివ్యాంగుడు మోహన్ కృష్ణ అనే బాలుడికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ట్రై సైకిల్ ను అందజేశారు. తలమర్లలో నల్లమ్మ అనే దివ్యాంగురాలుకు ,9 సంవత్సరాల దివ్యాంగుడు వెంకటేష్ అనే అబ్బాయికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఇండ్ల వెంకటం పల్లి తలమర్ల మీర్జాపురం బంగారు చిన్న పల్లి గ్రామంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేశారు.ఎమ్మెల్యే వెంట కొత్త చెరువు మండల కూటమి పార్టీల నాయకులు టీడీపీ కన్వీనర్లు రామకృష్ణ వలపు శ్రీనివాసులు టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు మీర్జాపురం గోపాల్ రెడ్డి ,కూటమి పార్టీల కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పెన్షన్ల పంపిణీకి బయలుదేరిన పుట్టపర్తి ఎమ్మెల్యే సిందూరరెడ్డి



మైనారిటీ వృద్ధురాలి ఇంటికి వెళ్లి పెన్షన్ అందజేస్తున్న అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి

# ఆఫ్ఘనిస్తాన్‌ను ఆదుకుంటాం..మోదీ అభయం

◆ భూకంపంలో తీవ్ర ప్రాణనష్టంపై ట్వీట్



న్యూఢిల్లీ: అఫ్ఘనిస్తాన్‌లో సంభవించిన భారీ భూకంపంలో వందలాది మంది ప్రాణాలు కోల్పోవ డంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భూకంపం దాటికి నష్టపోయిన అఫ్ఘాన్‌కు అన్నిరకాల మానవతా సాయాన్ని అందిస్తామని, అందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రకటించారు. చైనా పర్యటనలో ఉన్న మోదీ ఈ మేరకు ఒక ట్వీట్ చేశారు. 'అఫ్ఘాన్ భూకంపంలో జరిగిన ప్రాణనష్టం తీవ్ర విచారం కలిగిస్తోంది. ఈ విపత్తులో కుటుంబసభ్యులు, సన్నిహితులను కోల్పో యిన వారికి తగిన శక్తినివ్వాలని, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. బాధితులను ఆదుకునేందుకు అన్నిరకాల మానవతా సాయాన్ని అందించేందుకు భారత్ సిద్ధంగా ఉంది' అని మోదీ ట్వీట్ చేశారు. అఫ్ఘాన్‌లో ఆదివారం అర్ధరాత్రి రిక్టర్ స్కేలు పై 6.0 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ పెను భూకంపం ధాటికి 800 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 2,500 మందికి పైగా గాయపడ్డారు. అనేక గ్రామాలు దెబ్బతి న్నాయి. ఈ క్లిష్ట సమయంలో అంతర్జాతీయ సమాజం, మానవతా సంస్థలు ఆదుకోవాలని తాలిబన్ ప్రభుత్వం కోరింది.

**ఆహార సామగ్రి సరఫరా**

కాగా అఫ్ఘాన్ భూకంపంలో పెద్దఎత్తున ప్రాణ నష్టం జరగడంపై భారత విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్ ఆదేశ విదేశాంగ మంత్రి అమిర్ ఖాన్ ముత్తాఖికి సంతాపం తెలియజేశారు. భారత్ అన్నివిధాలా ఆదుకుంటుందని చెప్పారు. టెంట్లు, ఆహార సరఫరాలు, ఇతర సహాయక సామాగ్రిని అఫ్ఘాన్‌కు పంపుతున్నట్లు తెలిపారు.

# ఈసీపై త్వరలో పెద్ద బాంబు పేలుస్తా: రాహుల్




బీహార్: లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి భారత ఎన్నికల సంఘంపై విమర్శలు గుప్పించారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా బీహార్‌లో చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే.. ఓటు చోరీకి వ్యతిరేకంగా చేపట్టిన ఓటర్ అధికార్ యాత్ర ఇవాళ(సోమవారం) చివరి రోజుకి చేరింది. ఆగస్టు 17న ప్రారంభమైన ఈ యాత్ర ఇవాల్టి(సెప్టెంబర్ 1న)తో ముగియనుంది. ఓటర్ల జాబితాలో ఈసీ అవకతవకలకు పాల్పడిందని, బీజేపీ అప్రజాస్వామి కంగా ఓటు చోరీ చేసిందని ఆరోపిస్తూ.. రాహుల్ గాంధీ ఈ యాత్రను చేపట్టిన సంగతి తెలిసిందే. యాత్ర చివరి రోజు కావడంతో తేజస్వియాదవ్, కాంగ్రెస్ నేత ప్రియాంకగాంధీ, సమాజ్‌వాది పార్టీ నేత అఖిలేష్ యాదవ్, సీపీఐ నేత దీపాంకర్ భట్టాచార్య, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, కర్ణాటక సీఎం సిద్ధరామయ్యతో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఓట్ల చోరీపై త్వరలో మరో పెద్ద బాంబు పేలుస్తామని సంచలన వ్యాఖ్యలు చేశా రు. బాంబును ఎదుర్కొనేందుకు బీజేపీ సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఆ బాంబుతో ప్రధాని మోదీ ఇక దేశానికి తన ముఖాన్ని చూపించలేరని విమర్శించారు. బీజేపీ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం గా.. ప్రవర్తించిందని ఆరోపించారు. ఎవరు ఏ తప్పు చేసిన ఎప్పుడో ఒక సమయంలో దొరికిపోతారని.. ఇప్పుడు ఆ సమయం బీజేపీకి వచ్చిందని స్పష్టం చేశారు. ఓట్ల చోరీలో వాస్తవాలను ప్రజలు తెలుసు కోబోతున్నారని తెలిపారు. కాగా.. ఈ యాత్ర బీహార్‌లో 25 జిల్లాల వ్యాప్తంగా.. 110 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ.. 1300 కిలోమీటర్ల మేర సాగింది.

అయితే గతంలో కూడా ఈసీపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దేశం మొత్తం దుమారం రేపిన సంగతి తెలిసిందే. బీజేపీకి అనుకూలంగా ఈసీ వ్యవహరిస్తోందని, అనే క రాష్ట్రాల ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని చెప్పారు. ఈ క్రమంలో బీహార్ ఓటర్ల జాబి తా సవరణపై విరుచుకు పడ్డారు. వేలల్లో నకిలీ ఓటర్లు ఉన్నారని, ఒకే ఇంటిలో 80 మంది ఓటర్లు ఉన్నారని ఆరోపించారు. దీనిపై మీడియా సమావే శంలో ప్రజంటేషన్ ఇచ్చిన కాంగ్రెస్ అగ్రనేత.. ఈసీపై పలు ఆరోపణలు గుప్పించారు. ఈసీ అక్ర మాలకు పాల్పడిందన పేర్కొంటూ పలు ఆధారాల ను బయటపెట్టారు. ఇటీవల పలు రాష్ట్రాలు అసెం బ్లీ, గతేడాది లోక్‌సభ ఎన్నికల్లోనూ అనేక అక్రమా లు జరిగాయని ఆరోపించారు. ఎన్నికల ఫలితాలపై తాము పరిశోధన చేశామని చెప్పుకొచ్చారు.



## ఈ20 పెట్రోల్ వాడకంపై పిటిషన్..

# సుప్రీంకోర్టులో చుక్కెదురు

పెట్రోల్‌కు 20 శాతం ఇథనాల్ (ఈ20) కలపాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలను సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తాజాగా కొట్టేసింది. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వినోద్‌చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం.. అటార్నీ జనరల్ ఆర్.వెంకట రమణి వాదనలతో ఏకీభవిస్తూ పిటిషన్‌ను కొట్టేసింది. పిటిషనర్ తరపున సీనియర్ అడ్వకేట్ షాదన్ ఫరాసత్ వాదనలు వినిపించారు. ఆరు శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్‌తో పాత వాహనాల మైలేజీ తగ్గుతుందని వాదిం చే ప్రయత్నం చేశారు. 2023కు ముందు తయారైన వాహనాల్లో ఈ సమస్య ఉందని అన్నారు. నచ్చిన ఇంధనాన్ని ఎంచుకునే స్వేచ్ఛ వినియోగదారులకు ఉండాలన్నదే తమ వాదన అని చెప్పారు. 2023 తరువాత తయారైన వాహనాలు మాత్రమే ఈ20 పెట్రో ల్‌కు అనువైనవని చెప్పుకొచ్చారు. పిటిషనర్ వాదనలను వెంకటరమణి తోసిపుచ్చారు. స్వీయ ప్రయోజనాలున్న లాబీ తరుపున పిటిషనర్ రంగంలోకి దిగారని అన్నారు. భారత్‌లో ఏ పెట్రోల్ వాడాలనేది దేశ వెలుపల ఉన్న వారు నిర్దేశి స్తారా అని ప్రశ్నించారు. ఈ20 పెట్రోల్ వినియోగంతో చెరకు రైతులకు లాభం చేకూరుతుంద ని, విదేశీ మారక ద్రవ్యం పొదుపు అవుతుందని చెప్పా రు. ఈ నేపథ్యంలో ఇరు వర్గాల వాదనలు విన్న కోర్టు పిటిషనర్ వాదనలను తోసి పుచ్చింది.

ఈ20 పెట్రోల్‌పై ప్రస్తుతం దేశవ్యాప్తంగా వివాదం రేగుతున్న విషయం తెలిసిందే. ఈ చర్యను పలువురు వాహనదారులు, ఆటోమొబైల్ రంగం ఔత్సాహికులు వ్యతిరేకిస్తున్నారు. ఇంజెన్ పనితీరు తగ్గుతుందని, మైలే జీ పడిపోతుందని చెబుతున్నారు. మెకానికల్ లోపాల కారణంగా వాహనం జీవిత కాలం, విశ్వసనీయత తగ్గు తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ప్రభు త్వం మాత్రం ఈ20 పెట్రోల్ విధానాన్ని సమర్థించు కుంది. ఈ పెట్రోల్‌తో కాలుష్యం, దిగుమతుల భారం తగ్గుతుందని పేర్కొంది. ఇథనాల్‌తో కర్బన ఉద్గారాల తగ్గుదలపై నీతి అయోగ్ అధ్యయనాన్ని కూడా ప్రస్తా వించింది. సాధారణ పెట్రోల్‌తో పోలిస్తే.. చెరకు, మొక్కజొన్న ఆధారిత ఇథనాల్ ఉన్న పెట్రోల్ వాడకంతో కర్బన ఉద్గారాల విడుదల వరుసగా 65 శాతం, 50 శాతం మేర తగ్గుతుందన్న నీతి అయోగ్ అధ్యయనాన్ని పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ పేర్కొం ది. ఈ విధానం ఇప్పటికే గ్రామీణ ఆర్థికవ్యవస్థను మెరు గుపరిచిందని పేర్కొంది. 2022-23లో భారత్‌లో పెట్రోల్‌లో ఇథనాల్ శాతం సగటున 12.06గా ఉండేది. ఆ మరుసటి ఏడాది ఇథనాల్ వాటా 14.6 శాతానికి పెరిగింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో 19.6 శాతానికి చేరుకుంది.

# ముంబై వీధులను ఖాళీ చేయండి



◆ మరాఠా ఉద్యమంపై నిరసనకారులకు హైకోర్టు హుకుం

ముంబై: మరాఠాలకు ఓబీసీ కేటగిరీలో 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌పై సామా జిక కార్యకర్త మనోజ్ జరాంగే చేస్తున్న ఉద్యమం తీవ్రమవుతోంది. సిటీలోని రోడ్లన్నీ ట్రాఫిక్ జామ్‌ల తో నిండిపోతున్నాయి. దీనిపై ముంబై హైకోర్టు సోమవారంనాడు అసహనం వ్యక్తం చేసింది. నిరసన లు శాంతియుతంగా జరగడం లేదని, నిబంధనల న్నింటిని ఉల్లంఘిస్తున్నారని కోర్టు పేర్కొంది. ఈనెల 2వ తేదీలోగా నిరసనకారులు ముంబై వీధులను వీడాలని కీలక ఆదేశాలు జారీ చేసింది.

**ఒక అవకాశం ఇస్తున్నాం**

'పరిస్థితి తక్షణం సరిదిద్దుకునే ఒక అవకాశాన్ని జరాంగే, ఆయన మద్దతుదారులకు ఇస్తున్నాం. మంగళవారం మధ్యాహ్నానికల్లా వీధులన్నీ ఖాళీ చేయాలి. రోడ్లన్నీ పరిశుభ్రంగా మారాలి' అని న్యాయ మూర్తులు రవీంద్ర ఘుగే, గౌతమ్ అంఖాడ్‌ల తో కూడిన స్పెషల్ బెంచ్ స్పష్టం చేసింది. నిరసన కారులు షరతులన్నింటినీ ఉల్లంఘించారనడానికి ప్రాథమిక ఆధారాలున్నాయని, ఆజాద్ మైదాన్‌లో ఉండటానికి బదులు సౌత్ ముంబైలోని అనేక కీలక ప్రాంతాల్లో గుమిగూడారని ధర్మాసనం పేర్కొంది. 'ఇది ఎలాంటి శాంతియుత ప్రదర్శన అని మేము కోవాలి? హైకోర్టు భవంతిని చుట్టుముట్టారు. న్యాయమూర్తులు, లాయర్ల ఎంట్రీ గేట్లను బ్లాక్ చేశారు. ఇవాళ హైకోర్టు న్యాయమూర్తుల కార్లు కూడా దిగ్బంధంలో ఉన్నాయి. సిటీ మొత్తం బ్లాక్ చేశారు' అంటూ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆందోళన కొనసాగించేందుకు జరాంగే పటేల్, ఆయన మద్దతుదారుల వద్ద అవసరమైన అనుమతులు లేవని, చట్టానికి లోబడి మహారాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తు న్నామని పేర్కొంది.

**అది బెదిరింపే..**

రోడ్లన్నీ ఎక్కడికక్కడే స్తంభించిపోతే ఎందుకు క్లియ ర్ చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. డిమాండ్ల నెరవేరేంత వరకూ ఆమర ణ నిరాహార దీక్ష చేస్తానని జరాంగే పటేల్ చెప్పడం కూడా స్పష్టమైన బెదిరింపేనని పేర్కొంది. నిరసన కారులు ఎందుకు ఆజాద్ మైదాన్‌లో కూర్చోవడం లేదని, ఒక చోట నుంచి మరొక చోటకు ఎందుకు తిరుగుతున్నారని ప్రశ్నించింది. చట్టానికి కట్టుబడి నిరసనలు జరగాలని ఆగస్టు 27న తాము స్పష్టంగా ఆదేశాలిచ్చిన విషయాన్ని గుర్తుచేసింది.

# క్లెయిమ్స్ దాఖలుకు గడువు పొడిగించం

**సుప్రీంకోర్టు నిరాకరణ**

**రెండు పార్టీల పిటిషన్లపై విచారణ**

**పార్టీలు సహకరించాలని ఆదేశం**

న్యూఢిల్లీ: బీహార్‌లో ఎన్నికల జాబితా స్పెష ల్ సమ్మరీ రివిజన్ కింద క్లెయిమ్స్, అభ్యంత రాల సమర్పణకు ఈసీఐ విధించిన సెప్టెంబర్ 1వ తేదీ గడువును పొడిగించేందుకు సుప్రీంకో ర్టు సోమవారం నాడు నిరాకరించింది. ఈ ప్రక్రి యకు రాజకీయ పార్టీలు చురుకుగా సహకరించ చాలని ఆదేశించింది. సెప్టెంబరు 1 తరువాత కూడా అభ్యంతరాలు ఏవైనా ఉంటే సమర్పించ వచ్చని, అర్థమైన దరఖాస్తులు ఉంటే ఎన్నికల జాబితా ఫైనలైజ్ చేసేంతవరకూ పరిశీలించగ లమని విచారణ సందర్భంగా కోర్టుకు ఈసీఐ తెలిపింది. అలాంటి క్లెయిమ్స్‌ను నామినేషన్ల దాఖ లుకు చివరిరోజు వరకూ పరిశీలించగలమని, అర్హమైన వారి పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చ గలమని పేర్కొంది. అయితే కమిషన్ సబ్మిషన్‌పై కోర్టు స్పందిస్తూ, గడువు పొడిగించడం వల్ల ఇది 'ముగింపులేని ప్రక్రియ'గా మారే అవకాశం ఉందని, నిబంధనల ప్రకారం నిర్దేశించిన మొత్తం షెడ్యూల్ పట్టాలు తప్పే ప్రమాదం ఉందని పేర్కొంది. కాగా, డాక్యుమెంట్లు అసంపూర్తిగా ఉన్న వారికి ఏడు రోజుల్లోగా నోటీసులు పంపుతామని కోర్టుకు ఈసీ తెలిపిం ది. ఇంతవరకూ ముసాయిదా ఎన్నికల జాబితా లోని 99.5 శాతం ఓటర్లు ఎలిజిబిలిటీ డాక్యు మెంట్లు సమర్పించినట్టు వివరించింది. ఎస్ఐఆ ర్ ప్రక్రియలో భాగంగా క్లెయిమ్స్, అభ్యంతరా లను తెలియజేసేందుకు గడువును పొడిగించా లని ఆర్జేడీ, ఏఐఎంఐఎం దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు తాజాగా విచారణ జరిపింది.

# ఉగ్రవాదం.. శాంతికి ముప్పు

**టెర్రరిజంపై ద్వంద్వవైఖరి సరికాదు - పరోక్షంగా పాక్‌కు చురకలు అంటించిన మోదీ - ఇటు చైనా బీఆర్ఐనూ ప్రశ్నించిన ప్రధాని**

చైనా పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ తియాన్జిన్ వేదికగా జరుగుతోన్న 25వ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో ప్రసంగించారు. ఈసందర్భంగా ఉగ్రవాద సమస్యను ప్రధానంగా లేవనెత్తారు. ఉగ్రవాదం శాంతికి ముప్పుగా పరిణమించిందని పేర్కొన్నారు. ఈ సమస్యతో భారత్ నాలుగు దశాబ్దాలుగా ఇబ్బంది పడుతోందన్నారు. అలాగే చైనాకు చెందిన బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ ప్రాజెక్టును ప్రశ్నించారు.




***పెహల్గాం దాడిని ఖండించిన ఎస్సీవో..***

“ఎస్సీవో సభ్యులుగా భారత్ కీలక భూమిక పోషిస్తోంది. ఎస్సీవోకు భద్రత, అనుసంధానం, అవకాశాలు మూడు పిల్లర్లుగా నిలుస్తున్నాయి. మనమంతా ఒక్కతాటి పైకి వచ్చి సంస్కరణలు ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. నమ్మకం, అభివృద్ధిని భారత్ నమ్ముతోంది. సభ్యదేశాలన్నీ సంయమనంతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలి” అని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉగ్రవాద సమస్యను ప్రస్తావించారు. దాంతోపాటు వేర్పాటువాదం సవాళ్లుగా మారాయన్నారు. ఇటీవల పహల్గాం దాడి ఉగ్రవాదుల పైశాచికత్వాన్ని చాటిందన్నారు. ఆ దాడివేళ భారత్‌కు మద్దతుగా నిలిచిన దేశాలకు కృతజ్ఞతలు చెప్పారు. ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఎదుటే పాకిస్థాన్ వైఖరిని ఎండగట్టారు, అలాగే కొన్ని దేశాలు ఉగ్రవాదానికి బహిరంగంగా మద్దతు ఇచ్చాయని విమర్శించారు. పహల్గాం ఉగ్రదాడిని ఎస్సీవో ఖండించింది. టెర్రరిజంపై ద్వంద్వవైఖరి సరికాదంటూ మోదీ చేసిన వ్యాఖ్యలను సమర్థించింది.

***బీఆర్వోను ప్రశ్నించిన మోదీ..***

ఎస్సీవో సదస్సులో చైనా నిర్మిస్తోన్న బీఆర్ ఐ ప్రాజెక్టు గురించీ మోదీ ప్రస్తావించారు. అనుసంధానం కోసం నిర్మిస్తోన్న ఈతరహా ప్రాజెక్టులపై నమ్మకం, విశ్వాసం ఆధారంగా ముందుకువెళ్లాలని, ఇతర దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించేలా ఉండాలని సూచించారు. బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్.. చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్ కలల ప్రాజెక్ట్. 2013లో దీనిని ప్రారంభించారు. తొలుత దీన్ని చైనాలోని తీరప్రాంత పట్టణాలను కలుపుతూ నిర్మించాలనుకున్నారు. కానీ చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్ ఈ ప్రాజెక్టును చైనాను దాటి ఆసియా, ఐరోపా, ఆఫ్రికా దేశాలకూ విస్తరింపజేశారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ మీదుగా చైనా రోడ్డు నిర్మాణం చేపట్టడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. అంతేకాకుండా బీఆర్ఐ ప్రాజెక్టును తిరస్కరిస్తూ గతంలో భారత్ తన వైఖరిని వెల్లడించింది.

మొదట కేవలం రోడ్లు, నౌకాశ్రయాల్లాంటి వాటికే పరిమితమవుతుందనుకున్న ప్రాజెక్టు టెలికాం, వాణిజ్యం, కృత్రిమమేధ, నిఘా సాంకేతికత, ఆరోగ్యం, ఫైబర్ ఆప్టిక్ కేబుల్స్, స్మార్ట్ సిటీల నిర్మాణం.... ఇలా అన్నిరంగాల్లోకి విస్తరించింది. చైనా బ్యాంకులు, కంపెనీలు భారీఎత్తున ఆసియాతోపాటు ఐరోపా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాల్లోని అనేక దేశాల్లో పెట్టుబడులు పెడుతూ తమ దేశ ప్రాబల్యాన్ని పెంచుతున్నాయి. అభివృద్ధి అనే గాలానికి చిక్కి అనేక దేశాలు చైనా అప్పుల ఊబిలో ఇరుక్కుపోయాయి. దాంతో అవి డ్రాగన్ చెప్పినట్టుగా వినడం తప్ప వాటికి మరో మార్గం లేని పరిస్థితి తలెత్తుతోంది.

# బెదిరింపులను సహించం

- **ప్రపంచ నేతల ఎదుట అమెరికాకు చైనా పరోక్ష హెచ్చరిక**
- **దేశాల చట్టబద్ధమైన అభివృద్ధి హక్కులు కాపాడాలని స్పష్టం**

చైనాలోని తియాన్జిన్ వేదికగా షాంఘై సహకార సదస్సు (ఎస్సీవో) ప్రారంభమైంది. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడు జిన్పింగ్ కీలకోపన్యాసం చేస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు చురకలంటించారు. అంతర్జాతీయ సమాజంలో బెదిరింపు ప్రవర్తనను తాము అంగీకరించబోమని స్పష్టంచేశారు. నిష్పాక్షికత, న్యాయం, బహుళత్వానికి ప్రాధాన్యం ఉండాలని పేర్కొన్నారు. షాంఘై సదస్సుకు భారత ప్రధాని నరేంద్రమోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ సహా మధ్య, దక్షిణ, తూర్పు ఆసియా దేశాలకు చెందిన పలువురు నేతలు హాజరయ్యారు. ఈసందర్భంగా జిన్పింగ్ ప్రసంగిస్తూ ట్రంప్ తీరును ఆక్షేపించారు. ‘ప్రపంచంలో పరిస్థితులు ఇంకా అస్థిరంగా, అల్లకల్లోలంగానే ఉన్నాయి. ఇలాంటి సమయంలో బెదిరింపు ధోరణిని ఏమాత్రం సహించకూడదు. బయటివారి జోక్యాన్ని నివారించాలి. అన్ని దేశాల చట్టబద్ధమైన అభివృద్ధి హక్కులను కాపాడాలి’ అని పిలుపునిచ్చారు. బహుళత్వానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని ఈసందర్భంగా జిన్పింగ్ నొక్కి చెప్పారు. ప్రపంచ వాణిజ్యవ్యవస్థ, ఐక్యరాజ్యసమితివంటి సంస్థలను రక్షించుకోవాలన్నారు. ‘న్యాయం, నిష్పాక్షికతను మనం అందిపుచ్చుకోవాలి. ఆధిపత్యం, దురహంకార రాజకీయాలను తిప్పికొట్టాలి. అంతర్జాతీయ వ్యవహారాల్లో గౌరవం ఆధారంగానే నిర్మాణాత్మక భాగస్వామ్యం ఉంటుంది. ఆధిపత్యం ప్రదర్శిస్తే అది చెల్లుబాటు కాదు’ అని పరోక్షంగా ట్రంప్‌నకు జిన్పింగ్ చురకలంటించారు. ఎస్సీవోలోని సభ్యులంతా స్నేహితులు, భాగస్వాములుగా ముందుకుసాగాలన్నారు. వైవిధ్యాలను గౌరవించాలని సూచించారు. సహకార భావనతో ముందడుగు వేస్తే అన్ని సంస్కృతుల శ్రేయస్సు, సామరస్యం వర్ధిల్లుతుందని ఆకాంక్షించారు. షాంఘై సహకార సదస్సు సభ్యులకు 2 బిలియన్ యువాన్లు (281 మిలియన్ డాలర్లు) అందజేస్తానని ఈసందర్భంగా



జిన్పింగ్ ప్రకటించారు. ఈ ఏడాదిలోనే ఆ నిధుల కేటాయింపు జరుగుతుందని స్పష్టంచేశారు.

ఇటీవల భారత్ సహా పలు దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ సుంకాలు విధించారు. ఇండియా విషయంలో వెనక్కి తగ్గకుండా 50 శాతం సుంకాలు విధించగా.. చైనాకు మాత్రం 90 రోజుల మినహాయింపు కల్పించారు. సుంకాలపై బీజింగ్, వాషింగ్టన్ల మధ్య చర్చలు జరుగుతున్నాయి. వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే దిశగా ఇరుదేశాలు మంతనాలు సాగిస్తున్నాయి. అయితే, తమ దేశానికి ఎగుమతి అయ్యే అరుదైన అయస్కాంతాల ఎగుమతులను అడ్డుకుంటే 200 శాతం సుంకాలు విధిస్తానని ఈ మధ్యే ట్రంప్ మరోసారి ఘాటుగా హెచ్చరించడం తెలిసిందే.

# యుద్ధానికి మూలం అదే!

**ఉక్రెయిన్‌పై పశ్చిమ దేశాల నాటో వ్యూహం - కుండబద్ధలు కొట్టిన రష్యా అధ్యక్షుడు పుతిన్**




ఉక్రెయిన్‌ను నాటో కూటమిలోకి లాక్కోవాలనే పశ్చిమదేశాల ప్రయత్నమే అసలు సంక్షోభానికి కారణమని రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ తేల్చిచెప్పారు. తిన్జియాన్‌లోని షాంఘై సహకార సదస్సులో పుతిన్ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు.. కచ్చితంగా యుద్ధం మూలాల్లోకి వెళ్లే పరిష్కారాలను కనుగొనాలని ఆయన అభిప్రాయపడ్డారు. భద్రతా సమతుల్యతను కచ్చితంగా ఏర్పాటు చేయాలన్నారు. ఇది ఆక్రమణతో పుట్టుకొచ్చిన సంక్షోభం ఏమాత్రం కాదని.. ఉక్రెయిన్‌కు పశ్చిమదేశాల మిత్రుల మద్దతు ఇచ్చిన ఓ తిరుగుబాటు ఫలితమన్నారు. ఏ దేశం కూడా మరో దేశాన్ని బలిచేసి రక్షణ పొందలేదన్న సూత్రాన్ని తాము నమ్ముతామన్నారు.. ఈ క్రమంలో సంక్షోభాన్ని పరిష్కరించేందుకు చైనా, భారత్ చేసిన ప్రయత్నాలను పుతిన్ అభినందించారు. ఉక్రెయిన్‌లో రష్యా అనుకూల అధ్యక్షుడు విక్టర్ యాంకోవిచ్‌ను మైదాన్ తిరుగుబాటుతో గద్దె దింపడం వెనక పశ్చిమదేశాల హస్తం ఉందని పుతిన్ పరోక్షంగా వెల్లడించినట్టయ్యింది. అదే యుద్ధానికి మూలమని పేర్కొన్నారు.

**అలాస్కా సదస్సుపై ప్రస్తావన..**

ఇటీవల అమెరికా రాష్ట్రమైన అలాస్కాలో ట్రంప్ జరిగిన భేటీపై కూడా పుతిన్ స్పందించారు. ఆ వివరాలను చైనా అధినేత జిన్పింగ్‌తో సహా ఇతర ప్రపంచ నాయకులతో పంచుకొన్నట్టు పేర్కొన్నారు. ఇక ఎస్సీవో సదస్సుకు హాజరైన ఇతర నేతలకు వాటిని వివరిస్తానని చెప్పారు. ట్రంప్‌తో భేటీలో వచ్చిన అవగాహన ఉక్రెయిన్‌లో శాంతికి మార్గం చూపిస్తుందన్నారు. ఇతర దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించాలనే ఐరాస సూత్రాలు ఇప్పటికీ చాలా బలంగా ఉన్నాయన్నారు.

ఈ సందర్భంగా సదస్సు ప్రారంభ సమయంలో పుతిన్‌ను ప్రధాని మోదీ ఆత్మీయంగా పలకించారు. షేక్ హ్యాండ్ ఇచ్చి ఆలింగనం చేసుకున్నారు. ఆ చిత్రాలను మోదీ తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ‘పుతిన్‌ను కలవడం ఎల్లప్పుడూ ఆనందంగా ఉంటుంది’ అని రాసుకొచ్చారు. ఇక, జిన్పింగ్, పుతిన్‌తో సంభాషించిన చిత్రాలను పంచుకున్నారు. ‘తియాన్జిన్‌లో చర్చలు కొనసాగుతున్నాయి’ అని పేర్కొన్నారు. షాంఘై శిఖరాగ్ర సదస్సును చైనా అధ్యక్షుడు ప్రారంభించారు.

## సందర్భమేదైనా.. ఒకరి కోసం ఇంకొకరు!



ఎప్పుడు కష్టకాలం ఎదురైనా న్యూఢిల్లీ-మాస్కో ఒకరి భుజాలకు మరొకరు దన్నుగా కలిసి ఉన్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమబంధం ఇరుదేశాల ప్రజలకే కాకుండా.. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సుసంపన్నతకు చాలా అవసరమన్నారు. భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తిన్జియాన్‌లోని రిట్జ్ కార్లటోన్ హోటల్లో మొదలైంది. ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని మానవాళి కోరుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇరుపక్షాలు ఈ దిశగా అడుగులు వేస్తాయని ఆశిస్తున్నట్టు చెప్పారు. ఇటీవల జరిగిన శాంతి ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో జరగనున్న భారత్-రష్యా సదస్సుకు పుతిన్ రాక కోసం 140 కోట్ల మంది భారతీయులు ఎదురుచూస్తున్నారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. ఇరుదేశాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నతస్థాయి భేటీలు తమ మధ్య ఉన్న ప్రత్యేక బంధాన్ని తెలియజేస్తున్నాయన్నారు. భారత్-రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభివర్ణించారు. బహుముఖ సహకారంతో తాము ముందుకువెళుతున్నట్టు పేర్కొన్నారు. తమ బంధం రాజకీయాలకు అతీతంగా చాలా విశ్వాసపూర్వకమైందని ప్రధాని అభివర్ణించారు.

ఇక ఈ భేటీలో పుతిన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీని ఆప్తమిత్రుడిగా అభివర్ణించారు. భారత పీఎంతో భేటీ కావడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. షాంఘై సహకార సదస్సు గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక అని అభివర్ణించారు. రానున్న కాలంలో జరగనున్న భారత్- రష్యా ద్వైపాక్షిక సదస్సు తమ బహుముఖ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

## ఆఫ్ఘాన్‌లో భూకంప విలయం

- **రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రత నమోదు**
- **800మందికి పైగా దుర్మరణం**
- **మానవతా సాయానికి సిద్ధం: మోదీ ప్రకటన**

అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. పాకిస్థాన్ సరిహద్దులోని కునార్ ప్రావిన్స్‌లో రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రత నమోదైంది. ఈ ఘోర విపత్తు కారణంగా 800 మందికిపైగా మరణించినట్టు ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ అఫ్గానిస్థాన్ వెల్లడించింది. మరో 2500 మంది వరకు గాయపడినట్టు తెలిపింది. యూఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్టు వెల్లడైంది. 8 కిలోమీటర్ల లోతులో అది కేంద్రీకృతమై ఉంది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించినట్టు అధికారులు తెలిపారు. ఘోర విపత్తు కారణంగా కునార్ ప్రావిన్స్ తీవ్రంగా ప్రభావితమైనట్టు సమాచారం. భూకంప తీవ్రతకు సంబంధించిన పలు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. బాధితులకు అత్యవసర సహాయం అవసరమని పలువురు పోస్టులు పెడుతున్నారు.

భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్ధక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్ఫార్ పోస్టు పెట్టారు. ఈ విపత్తు ధాటికి పలు కుటుంబాలు కకావికలమైనట్టు పేర్కొన్నారు. అఫ్గానిస్థాన్లోని కునార్, నోరిస్థాన్, నంగర్హార్ ప్రావిన్స్‌లు భూకంపం కారణంగా తీవ్రంగా నష్టపోయాయి. ఇళ్లు కూలిపోవడంతో పలు కుటుంబాలు వీధినపడ్డాయి. గ్రామాల్లోని మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర గాయాలపాలై ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉంది. అసమర్థ తాలిబన్ ప్రభుత్వం ఈ విపత్తును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా లేదు. ఈ సమయంలో కునార్ ప్రజలకు సాయం అత్యవసరం. అంతర్జాతీయ సమాజం, మానవతా సంస్థలు సత్వరమే స్పందించి బాధితులను ఆదుకోవాలి. అవసరమైన ఆహారం అందించి.. ఆశ్రయం కల్పించాలి. ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలి’ అని పోస్టులో పేర్కొన్నారు. 20 నిమిషాల వ్యవధి తర్వాత 4.5 తీవ్రతతో మరో భూకంపం అక్కడ సంభవించింది.

**అన్ని రకాలుగా ఆదుకుంటాం: మోదీ**

అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించంతో వందలమంది ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విపత్తులో కుటుంబసభ్యులను, సన్నిహితులను కోల్పోయిన వారికి తగిన శక్తినివ్వాలని.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. భూకంపం ధాటికి నష్టపోయిన అఫ్గాన్‌ను అన్నిరకాల మనవతా సాయం అందించి.. ఆ దేశాన్ని ఆదుకునేందుకు భారత్ సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు.

చైతన్యరథం

# మహిళల వన్డే ప్రపంచకప్..ఈసారి భారీ ప్రైజ్‌మనీ

◆ **గతంలో కన్నా మూడురెట్లు అధికం**

మహిళా క్రికెటర్ల బూరెల బుట్టలో పడినట్లే. విజేతగా నిలిచిన జట్టుకు కాసుల వర్షం కురవనుంది. ఈ నెలాఖరు నుంచి మహిళల వన్డే ప్రపంచకప్ ప్రారంభం కానుంది. ఈ టోర్నీ ప్రైజ్‌మనీ వివరాలను ఐసీసీ ప్రకటించింది. పురుష వన్డే ప్రపంచకప్ 2023 కంటే ఈసారి ఎక్కువగా మహిళల వన్డే వరల్డ్ కప్ కోసం కేటాయించడం విశేషం. గతంలో అందుకున్న మొత్తం కంటే మూడు రెట్లు అధికంగా ఆయా జట్లకు ప్రైజ్‌మనీగా దక్కనుంది. మహిళల వన్డే ప్రపంచకప్ ప్రైజ్‌మనీగా 13.88 మిలియన్ డాలర్లను ఐసీసీ ప్రకటించింది. గత వరల్డ్‌కప్ (3.5 మిలియన్ డాలర్లు) కంటే మూడురెట్లు కావడం విశేషం. మన భారత రూపాయల్లో దాదాపు 122 కోట్లు. ఇప్పుడు విజేతగా నిలిచే టీమ్‌కు రూ.39.50 కోట్లు(4.4 మిలియన్ డాలరు&ఉల) దక్కనున్నాయి. అప్పుడు విజేతగా నిలిచిన ఆస్ట్రేలియాకు రూ.35 కోట్లు (4 మిలియన్ డాలర్లు) దక్కాయి. ఇప్పుడు అంతకంటే ఎక్కువ మొత్తమే మహిళా టీమ్ అందుకోనుంది.



**ప్రైజ్‌మనీ వివరాలు:**

- విజేతకు దక్కే మొత్తం: రూ.39.50 కోట్లు
- రన్నరప్‌కు ప్రైజ్‌మనీ: రూ.19.78 కోట్లు
- సెమీఫైనలిస్టులు: రూ.9.75 కోట్లు
- ఐదు, ఆరు స్థానాలు: రూ.4.50 కోట్ణు
- ఏడు, ఎనిమిది స్థానాలు: రూ.2.20 కోట్లు
- వరల్డ్ కప్‌లో ఆడిన ప్రతిజట్టుకూ
- అదనంగా రూ.2 కోట్లు దక్కనున్నాయి.

# యూఎస్ ఓపెన్..జ్వెరెవ్ అవుట్

◆ **ప్రీ క్వార్టర్స్‌కు సినర్, స్వియటెక్**

న్యూయార్క్: యూఎస్ ఓపెన్‌లో మూడో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌కు మూడో రౌండ్‌లో చుక్కెదురైంది. ఆదివారం జరిగిన ఉత్కంఠ పోరులో జ్వెరెవ్ (జర్మనీ) 6-4, 6-7 (7/9), 4-6, 4-6తో 25వ సీడ్ ఫిలిక్స్ అలియసిమ్ (కెనడా) చేతిలో ఓడాడు. 2018 తర్వాత జ్వెరెవ్ నాలుగో రౌండ్‌కు చేరకపోవడం ఇదే తొలిసారి. ఇక ఆదివారం తెల్లవారు జామున ముగిసిన మూడో రౌండ్‌లో వరల్డ్ నెంబర్ వన్ యానిక్ సినర్ 5-7, 6-4, 6-3, 6-3తో షపోవలోవ్‌పై గెలిచి ప్రీక్వార్టర్స్ చేరాడు. మరో మ్యాచ్‌లో రుబ్లెవ్ 2-6, 6-4, 6-3, 4-6, 6-3తో కొలెమాన్ వాంగ్‌పై పోరాడి గెలిచాడు. మహిళల సింగిల్స్ మూడో రౌండ్‌లో రెండో సీడ్ స్వియటెక్ 7-6, 6-4తో అన్నా కలిన్‌స్కయపై, నాలుగో సీడ్ జెస్సికా పెగుల 6-1, 6-1తో ఆన్ లీపై, 8వ సీడ్ ఎనిమిసోవా 6-4, 4-6, 6-2తో క్రిస్టియాన్‌పై గెలిచి ప్రీక్వార్టర్స్‌లో ప్రవేశించారు. రెండో రౌండ్‌లో యుకీ జోడీ: పురుషుల డబుల్స్‌లో భారత ఆటగాళ్లకు మిశ్రమ ఫలితాలు లభించా యి. తొలి రౌండ్‌లో రోహన్ బోపన్న/ అర్నెడో జంట ఓడగా.. యుకీ భాంబ్రీ/ మైకేల్ వీనస్ జంట ప్రత్యర్థిని ఓడించింది.





# సూపర్ 4కు భారత్

◆ **హర్మన్‌ప్రీత్ డబుల్ గోల్స్: 3-2తో జపాన్‌పై గెలుపు**

◆ **ఆసియాకప్ హాకీ టోర్నీలో వరుసగా రెండో విజయం**

రాజ్‌గిర్ (బీహార్): కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ రెండు గోల్స్‌తో అదరగొట్టడంతో ఆసియాకప్ హాకీలో భారత జట్టు వరుసగా రెండో విజయంతో సూపర్-4 బెర్త్‌ను ఖరారు చేసుకుంది. పూల్-ఎలో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 3-2తో జపాన్‌ను ఓడించింది. డ్రాగ్ ఫ్లికర్ హర్మన్‌ప్రీత్ (5వ, 46వ నిమిషం) రెండు పెనాల్టీ కార్నర్‌లను గోల్స్‌గా మలిచాడు. 4వ నిమిషంలో మన్‌దీప ఫీల్డ్ గోల్‌తో భారత్‌కు తొలి గోల్ అందించాడు. జపాన్ తరపున కోసి కవాబే (38వ, 58వ) రెండు గోల్స్ సాధించాడు. తొలి మ్యాచ్‌లో చైనాపై గెలిచిన భారత్ మొత్తం ఆరు పాయింట్లతో పూల్-ఎలో అగ్రస్థానంలో నిలిచింది. సోమవారం లీగ్ ఆఖరి మ్యాచ్‌లో కజకిస్థాన్‌తో భారత్ తలపడనుంది. ఇక సూపర్-4లో స్థానం కోసం జపాన్, చైనా అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఇదే గ్రూప్‌లో జరిగిన మరో మ్యాచ్‌లో చైనా 13-1తో కజకిస్థాన్‌ను చిత్తు చేసింది.

## కోచ్‌పై ఉమ్మేసిన మియామి ఆటగాడు

# లీగ్స్ కప్ ఫైనల్‌లో ఉద్రిక్తతలు

లీగ్స్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో ఊహించని పరిణామం చోటు చేసుకుం ది. ఈ మ్యాచ్‌లో సియాటిల్ సౌండర్స్ జట్టు ఇంటర్ మియామిపై 0-3 విజయ కేతనం ఎగురవేసింది. నిజానికి ఈ మ్యాచ్‌ను మియామి గెలుచుకుంటుందని అందరూ అంచనా వేశారు. అయితే అత్యంత అవమానకర రీతిలో ఫైనల్ మ్యాచ్‌లో ఓటమిని మూటగట్టుకుంది. మ్యాచ్ అనంతరం మియామీ ఆటగాడు లూయిస్ సువారెజ్ వ్యవహరించిన తీరు తీవ్ర ఆగ్రహా నికి కారణమవుతోంది. ఫైనల్‌లో అవమానకరమైన ఓటమితో కలత చెందిన సువారెజ్ స్టేడియంలో దిగ్భ్రాంతికర చర్యకు పాల్పడ్డాడు. మ్యాచ్ పూర్తయిన తర్వాత సియాటిల్ మిడ్ ఫీల్డర్, ఓబెద్ వర్గాస్ వైపు సువారెజ్ పరిగెత్తి అతడిని హెడ్‌లాక్‌లో పడేశాడు. దీంతో సియాటిల్, మయామి ఆటగాళ్ల మధ్య గొడవ మొదలైంది. ఒకరినొకరు తోసుకుంటూ కొట్టుకున్నారు. రెండు జట్ల ఆటగాళ్లను వేరు చేయడానికి కొన్ని నిమిషాలు పట్టింది

# ఇంకెన్ని రోజులు వెయిట్ చేయాలి

◆ **రిషభ్ పంత్ గాయంపై లేటెస్ట్ అప్‌డేట్ ఏంటంటే..**

ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ పాదానికి గాయం అయిన సంగతి తెలిసిందే. గాయంతోనే బ్యాటింగ్‌కు దిగి అర్ధశతకం సాధించాడు. అనంతరం టెస్ట్ సిరీస్ నుంచి వైదొలిగాడు. అప్పట్నుంచి ఇంటికే పరిమతమయ్యాడు. మరికొద్ది రోజుల్లో ప్రారంభం కాబోతున్న ఆసియా కప్‌లో కూడా పంత్ ఆడడం లేదు. విండీస్‌తో టెస్ట్ సిరీస్‌లో కూడా పంత్ ఆడేది అనుమానంగానే మారింది. అక్టోబర్‌లో ప్రారంభమయ్యే ఆస్ట్రేలియా పర్యటన సమయానికి మాత్రం పంత్ రెడీ అయ్యే అవకాశాలు కనబడుతున్నాయి. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే పంత్ తరచుగా పలు ఫొటోలను, వీడియోలను పోస్ట్ చేస్తున్నాడు. అలాగే జిమ్‌లో వర్కౌట్లు కూడా చేస్తున్నాడు. తాజాగా తన కాలికి పట్టీ వేసుకుని జిమ్‌లో ఉన్న ఫొటోను షేర్ చేసిన పంత్.. 'ఇంకా ఎన్ని రోజులు' అని కామెంట్ చేశాడు. ఈ పోస్ట్‌పై అభిమా నులు భారీగా రియాక్ట్ అవుతున్నారు. పంత్ గాయాన్ని అంచనా వేసిన వైద్యులు కనీసం ఆరు వారాల విశ్రాంతి అవసరం అని సూచించారు. ఇప్పటికి నాలుగు వారాలు పూర్తయింది. మరో 20 రోజుల అనంతరం బీసీసీఐ వైద్యులు పంత్ గాయాన్ని పరీక్షిస్తారు. గాయం నయమైందని భావిస్తే పంత్ చేత ప్రాక్టీస్ చేయిస్తారు. లేదంటే పంత్ మరికొన్ని రోజులు వెయిట్ చేయక తప్పదు అంటున్నారు.






చైతన్య రథం
సినిమా
మంగళవారం 2 సెప్టెంబర్ 2025 20

## అల్ట్రా స్టయిలిష్ లుక్‌తో..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సెప్టెంబర్ 2న జరుపుకుంటున్నారు. దీంతో ఆయన అభిమానుల కోసం ఆయన నటిస్తున్న చిత్రాలనుంచి మేకర్స్ అదిరిపోయే ట్రీట్స్ రెడీ చేస్తున్నారు. ఇందులో ముందుగా దర్శకుడు హరీష్ శంకర్ డైరెక్షన్‌లో పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' మూవీనుంచి సాలిడ్ ట్రీట్ అయితే వచ్చింది. సినిమా నుంచి ఓ సరికొత్త పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. పోస్టర్‌లో పవన్ అల్ట్రా స్టైలిష్ లుక్‌తో కనిపిస్తున్నాడు. పోస్టర్‌లో పవన్ తనదైన స్వాగ్‌లో కింగ్‌లా కనిపిస్తున్నాడు. బ్లాక్ అండ్ బ్లాక్ వేర్‌తో పవన్ ఇచ్చిన డ్యాన్స్ ఫోజ్ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇక ఈ సినిమాలో ఆయన చేయబోయే డ్యాన్స్ ఎలా ఉండబోతుందా? అనే ఆసక్తి అభిమానుల్లో మొదలైంది. అందాల భామలు శ్రీలీల, రాశి ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది.




## దీపావళికి 'మిత్రమండలి' పాంచ్‌పటాకా..!




టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న కామెడీ ఎంటర్‌టైనర్ చిత్రం 'మిత్ర మండలి' ఇప్పటికే ప్రేక్షకుల్లో సాలిడ్ అంచనాలు క్రియేట్ చేసింది. ఈ సినిమాను విజయేందర్ సత్తు డైరెక్ట్ చేస్తుండగా ఇందులో ప్రియదర్శి, రాగ్ మయూర్, ప్రసాద్ బెహ్రా, విష్ణు ఓయ్, నిహారిక ఎన్‌ఎం ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేసింది. పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా సినిమా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. అయితే, తాజాగా సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. దీపావళి బరిలో రిలీజ్ చేస్తున్నట్టు చిత్ర యూనిట్ తెలిపింది. అక్టోబర్ 16న సినిమాను గ్రాండ్ రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ తాజాగా వెల్లడించారు. ఇక ఈ సినిమాను బన్నీ వాస్, భాను ప్రతాప, కళ్యాణ్ మంథిన, సోమరాజు ప్రొడ్యూస్ చేస్తుండగా ఆర్ఆర్ ధ్రువన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాతో థియేటర్లలో యూత్ ఫుల్ ఎంజాయ్ చేసేలా మిత్ర మండలి రెడీ అవుతోంది.

## ఆ రాముడు మహేష్ కాదు

'హను-మాన్' చిత్రంతో నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు తేజ సజ్జా. సూపర్‌హీరో మూవీ 'మిరాయ్'తో మరోసారి ప్రేక్షకులకు కొత్త అనుభూతి పంచేందుకు సిద్ధమయ్యాడు. ఈ నెల 12న సినిమా విడుదలవుతోంది. చెన్నైలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో.. 'ట్రైలర్లో రాముడి పాత్రధారి మహేశ్‌బాబులా ఉన్నారు. నిజంగా ఆయనే నటించారా?' అని ప్రశ్నించగా కాదని తేజ స్పష్టత ఇచ్చాడు. ఇటీవల విడుదలైన ట్రైలర్ విజువల్స్ సినీ ప్రియుల్లో అంచనాలు పెంచింది. రాముడి పాత్రలో స్టార్ హీరో నటించారంటూ ప్రచారం జరగ్గా, ఏఐ సాయంతో ఆ క్యారెక్టర్ రూపొందించారని మరోవైపు రూమర్లు వచ్చాయి. ట్రైలర్‌లో రాముడిని పూర్తిగా చూపించని చిత్ర బృందం థియేటర్లలోనే ప్రేక్షకులకు ఆ సర్‌ప్రైజ్ ఇవ్వనుంది. తనకు బాల్యం నుంచీ సోషియో ఫాంటసీ చిత్రాలంటే ఇష్టమని తేజ చెప్పాడు. నిజ జీవితంలో చేయలేని మ్యాజిక్కు తెరపై చూపించడంలో థ్రిల్ ఉంటుందన్నాడు. మిరాయ్ అంటే భవిష్యత్తుపై ఆశ అని తెలిపాడు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో మంచు మనోజ్ విలన్‌గా కొత్త కోణాన్ని ఆవిష్కరించనున్నారు. శ్రియ కీలక పాత్ర పోషించారు. రితికా నాయక్ హీరోయిన్.





## ఓటీటీకి కన్నప్ప!

మంచు విష్ణు ప్రధాన పాత్ర పోషించిన "కన్నప్ప" సినిమా ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో ఈ నెల 4నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ వివరాలను విష్ణు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించిన ఈ భారీ ప్రాజెక్టు థియేటర్లలో జూన్ 27న విడుదలైన సంగతి తెలిసిందే. ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయకుమార్ లాంటి అగ్ర నటులు కీలక పాత్రల్లో ఆకట్టుకున్నారు.



## కల్కి-2.. రెండేళ్ల తరువాతే

ప్రభాస్, నాగ్ అశ్విన్ కాంబోలో తెరకెక్కిన 'కల్కి 2898 ఏడీ'.. సినీ అభిమానులకు మంచి కిక్కిచ్చింది. దీనికి సీక్వెల్ ఉందంటూ చిత్రబృందం ప్రకటించడం.. రెండో పార్టులో కొంతభాగం షూటింగ్ పూర్తైందన్న కథనాల నేపథ్యంలో.. మిగతా షూటింగ్ ఎప్పుడు పూర్తిచేసి ఎప్పుడు రిలీజ్ చేస్తారా? అన్న ఆసక్తి ఇండస్ట్రీకి లేకపోలేదు.తాజాగా దీనిపై నాగ్‌అశ్విన్ ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడారు."కల్కి-2 షూటింగ్ చాలాఅంశాలతో ముడిపడిఉంది. అందులో నటీనటులందరికీ కాంబినేషన్ సన్నివేశాలున్నాయి. అందుకే వారందరికీ కుదిరినప్పుడే చిత్రీకరించాలి. యాక్షన్ సన్నివేశాలు కూడా భారీగా ఉంటాయి. వీటిని చిత్రీకరించడానికి చాలా సమయం పడుతుంది.దీని రిలీజ్‌పై నా దగ్గర కచ్చితమైన సమాధానం లేదు. ప్రస్తుతం కల్కిలో నటించిన స్టార్స్ అందరూ బిజీగా ఉన్నారు. ఈ ఏడాది చివరిలో మేం దీని షూటింగ్ ప్రారంభించాలని అనుకుంటున్నాం. షూటింగుకు తక్కువసమయం పట్టినప్పటికీ.. పోస్ట్ ప్రొడక్షన్ పనులకు ఎక్కువ సమయం పడుతుంది. మరో రెండేళ్లలో దీన్ని మీ ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తా" అన్నారు. ప్రస్తుతం ప్రభాస్ 'రాజాసాబ్', 'ఫౌజీ'లతో బిజీగా ఉన్నారు. దీనితోపాటు సందీప్ వంగా 'స్పిరిట్' కూడా లైన్‌లో ఉంది. అక్టోబర్‌లో దీని షూటింగ్ ప్రారంభించాలని దర్శకుడు భావిస్తున్నారు. వీటి తర్వాత 'కల్కి-2'లో ప్రభాస్ జాయిన్ కావొచ్చు.



## డ్రాగన్‌కు జోడీ ఫిక్స్..?



ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్ కాంబినేషన్‌లో రానున్న 'డ్రాగన్'ప్రాజెక్టులోకి రుక్మిణీ వసంత్ చేరనుందట.నిర్మాత ఎన్వీప్రసాద్ అధికారికంగా ప్రకటించారు. మదరాసి ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఎన్వీ ప్రసాద్ మాట్లాడుతూ.. రుక్మిణీ వసంత్ అప్కమింగ్ సినిమాల లిస్ట్ చెప్పారు. "మదరాసి'లో రుక్మిణీని ఎంపిక చేసినప్పుడు ఆ అమ్మాయి అప్‌కమింగ్ హీరోయిన్. ఈరోజు 'కాంతార-2'లో ఆ అమ్మాయే, జూనియర్ ఎన్టీఆర్ సినిమాలోనూ తనే. 'టాక్సిక్'లోనూ రుక్మిణీనే హీరోయిన్. ఇప్పటివరకూ ఈ సినిమా కోసం కష్టపడింది. మరో నెల తర్వాత 'కాంతార-2' ప్రచారంలో భాగంకానుంది" అని వ్యాఖ్యానించారు. దీంతో 'డ్రాగన్'లో ఎన్టీఆర్ సరసన రుక్మిణీనే అని అధికారికమైంది. 'కేజీయఫ్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ సినిమాలతో అలరించిన దర్శకుడు ప్రశాంత్ నీల్, మాస్ హీరో ఎన్టీఆర్ కాంబినేషన్‌లో రానున్న చిత్రం కావడంతో 'డ్రాగన్'పై అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే కర్ణాటకలో షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్టు సమాచారం. త్వరలోనే హైదరాబాద్‌లో మరో షెడ్యూల్ ప్రారంభించనున్నారట. ఇక ఇందులో బాలీవుడ్ నటుడు అనిల్ కపూర్ కూడా కీలకపాత్ర లో కనిపించనున్నట్టు కథనాలు వినిపిస్తున్నాయి.

## ఘాటి.. గట్టి సినిమా అట

"కొన్ని కథలు చాలా సహజంగా.. పచ్చిగా.. పేలడానికి సిద్ధంగా ఉన్నట్లుంటాయి. ఈ 'ఘాటి' అలాంటి కథే. ఇందులో అనుష్క నట విశ్వరూపాన్ని చూస్తారు" అన్నది దర్శకుడు క్రిష్ జాగర్లమూడి మాట. అనుష్క ప్రధాన పాత్రధారిగా తెరకెక్కిన సినిమాను రాజీవ్‌రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి సంయుక్తంగా నిర్మించారు. విక్రమ్ ప్రభు, జగపతి బాబు, చైతన్యరావు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ చిత్రం శుక్రవారం థియేటర్లలోకి రానుంది. "తూర్పు కనుమలు.. అందులోని పర్వత శ్రేణులు.. అక్కడున్న తీవ్రమైన భావోద్వేగాలు.. చాలా గట్టి మనుషులు.. గొప్ప మనస్తత్వాలు.. ఇవన్నీ కలగలిపి మంచి కథ చెప్పడానికి ఈ సినిమాతో నాకుఅవకాశం దొరికింది. ఈ ప్రపంచాన్ని నాకు తొలుత పరిచయం చేసింది రచయిత చింతకింది శ్రీనివాసరావు.ఆతర్వాత దీంట్లో శీలావతిలాంటి బలమైన పాత్ర దొరికింది. దాన్ని అనుష్క పోషించింది. ఆమె గతంలో నా 'వేదం' చిత్రంలో సరోజ పాత్రలో నటించారు. స్వీటీ ఈ కథ విన్న వెంటనే 'ఇది గొప్ప అడ్వెంచరస్ సినిమా.. చాలా సవాళ్లతో కూడుకుని ఉంటుంది.. కచ్చితంగా చేద్దాం'ని చెప్పింది. ఇప్పటి దాకా ఆమె చేసిన సినిమాల్లో అత్యుత్తమ నటన కనబర్చిన పాత్రిదే. థియేటర్లలో ఈ చిత్రం చూశాక ప్రేక్షకులూ ఇదే మాట చెప్తారు. గంజాయి నిర్మూలనకు రెండు తెలుగు ప్రభుత్వాలు గట్టిగా కృషి చేస్తున్నాయి. ఉక్కుపాదం మోపుతున్నాయి. ఆ ప్రయత్నాలకు మా ఈ చిత్రం కూడా ఓ ఊతమవుతుందని నమ్ముతున్నాం" అంటున్నాడు దర్శకుడు క్రిష్. "అనుష్క చాలా స్వీట్ అని అందరికీ తెలుసు. కానీ, ఆమె ఈ 'ఘాటి'లో చాలా ఘాటుగా ఉంటుంది. సినిమా కూడా అంతే ఉంటుంది. దీన్ని పూర్తిగా రియల్ లొకేషన్స్‌లో చిత్రీకరించారు. ఈ చిత్ర ప్రయాణాన్ని నేనెంతో ఆస్వాదించా. దీంట్లో నేను పోలీసు పాత్రలో కనిపిస్తా" అన్నారు నటుడు జగపతిబాబు.

